కంచి ధర్మవరం చెన్నారెడ్డి బెంగుళూరు
పట్టుచీరలకు
లక్ష్మీజనరల్ స్టోర్స్ గవర్నరుపేట విజయవాడ-2

VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd. No. H/VJ47

విశాలాంధ్ర

704721

సంపుటి 25 సంచిక 238 | విజయవాడ 15—12—75 సోమవారం | 6 పేజీలు 25 పైసలు

మీకో పుస్తకం ఉచితం!

ముచ్చటైన మూడు రంగుల ముఖచిత్రంతో అందంగా ముద్రించబడిన 'జీవన మార్గం' అనే పుస్తకం మీరు ఉచితంగా కావాలనుకొంటే మీ చిరునామా మాకు తెల్పండి. పోస్టు ఖర్చులు మేమే భరించి మీకు అందమైన పుస్తకాన్ని ఉచితంగా పంపుతాము.

ఫార్ కార్నర్స్, పోస్టు బాక్స్ 315
విజయవాడ 2 —Far Corners

ఇదీలోకం

మనం సిటీబస్‌లను జాతీయం చేసేలోగా కనీసం ఇలా కట్ట కట్టాల నిర్మాణంతో బందోబస్తు చేయిస్తే.

సంక్షిప్తవార్తలు

మక్కాలో పెద్ద అగ్నిప్రమాదం

దార్ ఎస్సలాం: డిసెంబరు 14

ముస్లింల ప్రవక్త మహమ్మద్ జన్మస్థలం మక్కాలో పెద్ద అగ్నిప్రమాదం సంభవించి అనేకమంది యాత్రికులు చనిపోయారని టాంజానియా ప్రభుత్వ సమాచార కార్యాలయం విన్న తెలియజేసింది

నూనె టాంకు పేలిన టాంజానీయ ఉపాధ్యక్షులు, ప్రధాన మంత్రి వెంటనున్న సమాచారశాఖ అధికారి ద్వారా యీ వార్త అందినదని ప్రకటించారు.

* * *

మాడ్రిడ్: స్పెయిన్‌లో నూతన రాజకీయ వ్యవస్థ క్రింద మొదటి ప్రభుత్వం నిన్న అధికారాన్ని స్వీకరించింది.

నూతన ప్రభుత్వంలో ఫ్రాంకో అనుయాయులు చాలమంది వున్నారు.

* * *

వైకోలి: కీన్యాలో మూడు రోజులపాటు అధికార వర్యులన జరిపేందుకు టాంజానియా అధ్యక్షులు నెయ్రేరే కొండా నిన్న ఇక్కడకు వచ్చారు. రోడేషియా, అంగోలాల పరిస్థితులపై కొండా కీన్యా అధ్యక్షులు జోమో కెన్యట్టాతో చర్చిస్తారని భావిస్తున్నారు.

మద్యనిషేధంపై జాతీయ సదస్సు

న్యూఢిల్లీ, డిసెంబరు 13

మద్యాన్ని సేవించే మద్యపాన నిషేధాన్ని వ్యతిరేకించేవారిని ఎన్నికలలో అభ్యర్థులుగా నియమించవద్దని మద్య నిషేధంపై ఇక్కడి జరిగిన జాతీయసదస్సు రాజకీయపార్టీలకు విజ్ఞప్తి చేసింది.

అఖిలభారత మద్యపాన నిషేధం మండలి ఈ సదస్సును ఏర్పాటుచేసింది. స్థానిక సంస్థలలోగాని ప్రభుత్వ నియమించే కమిటీలలోగాని ఇటువంటివారిని నియమించవద్దని ఒక తీర్మానంలో సదస్సు విజ్ఞప్తి చేసింది.

ఈ సదస్సుకు మండలి అధ్యక్షురాలు డాక్టర్ సుశీలా నాయర్ అధ్యక్షత వహించారు.

పైచర్యలవల్ల ప్రజల మనసులలో తీవ్ర మయిన ప్రభావాన్ని కలిగిస్తాయని, దేశంలో పూర్తి మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టడానికి అనుకూల వాతావరణం నెలకొంటుందని సదస్సు పేర్కొంది

మద్యనిషేధానికి సంబంధించిన ప్రభుత్వం ప్రకటించిన 12 అంశాల కార్యక్రమం పట్ల సదస్సు హర్షం వెలిబుచ్చింది ఎటువంటి ఆచరణలేకుండా ఈ కార్యక్రమాన్ని పటిష్టవంతంగా అమలు జరపవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది

పూర్తి మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టేందుకు దశలవారీ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టవలసిందిగా రాష్ట్రప్రభుత్వాలను సదస్సు కోరింది

స్మగ్లర్ల నిర్బంధకాలం పొడిగింపుకు ఆర్డినెన్సు

న్యూఢిల్లీ, డిసెంబరు 14

స్మగ్లర్ల నిర్బంధ కాలాన్ని అత్యవసర పరిస్థితులతో జతపరచేందుకు వీలుగా రాష్ట్రపతి నేడొక ఆర్డినెన్సును జారీ చేశారు

విదేశ మారకద్రవ్యం దుర్వినియోగం, స్మగ్లింగ్ కార్యకలాపాల నిరోధం చేయబట్టాన్ని నవరిస్తూ రాష్ట్రపతి సవరణల చేసిన ఈ ఆర్డినెన్సు ప్రకారం ఈ సంస్థలను అత్యవసర పరిస్థితి ముగిసేవరకు లేక ఒకటి, రెండు సంవత్సరాలు నిర్బంధంలో వుంచేందుకు వీలువస్తుంది

ఈ చట్టం క్రింద ప్రస్తుతం నిర్బంధంలో వున్న అందరి వ్యక్తులకు ఇది వర్తిస్తుంది. ప్రస్తుతం నిర్బంధంలో వున్న వారి నిర్బంధ కాలాన్ని 1977 డిసెంబర్ 31 వరకు పొడిగించే అధికారాలను ప్రభుత్వం చేపట్టింది.

మొరటిదిపా జారీ చేయబడిన ఉత్తర్వుల ప్రకారం ఈ సంవత్సరం డిసెంబర్‌లో నిర్బంధ కాల పరిమితి ముగుస్తుంది.

ఇప్పుడు జారీ చేయబడిన ఆర్డినెన్సు వలన నిర్బంధ కాలపరిమితి 1977 డిసెంబర్ చివరి వరకు పొడిగించడానికి ప్రభుత్వానికి అధికారం లభించింది.

పెరిగిన ఉత్పత్తిపై వచ్చే లాభాల్లో కార్మికులకు వాటా

శ్రీ అంజయ్య సూచన

హైదరాబాద్, డిసెంబరు 14

ఉత్పాదన పెంపు లాభాలను కార్మికులతో పాటు పంచుకునేందుకు మేనేజ్‌మెంటు సంసిద్ధతపై ఉత్పత్తి పెంపులో కార్మికుల కృషి అవసరపడివుందుందని కార్మికమంత్రి శ్రీ టి అంజయ్య తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ఉత్పాదన మండలి ఆధ్వర్యాన "మేనేజ్‌మెంటులో కార్మికుల ప్రాతినిధ్యం" అనే అంశంపై ఒకరోజు సదస్సును ప్రారంభిస్తూ కార్మికుల ఎట్ల మేనేజ్‌మెంటులు తమ వైఖరిని మార్చుకోవాలన్నారు కార్మికుల - మేనేజ్‌మెంట్ల సంబంధాలపై పాతబడ్డ అలోచనలకు స్వస్తి చెప్పాలని కోరారు

పారిశ్రామికవేత్తలు సూచించినట్లుగా బేపరితుగా సమ్మెలు లాకౌట్లపై మారటోరియంను కాను అంగీకరించలేనని శ్రీ అంజయ్య పేర్కొన్నారు. సమ్మెలు, ఘెరావోలు ఉత్పత్తికి హానికరమేనని అంగీకరిస్తానని, అయితే లాభాలకే మేనేజ్‌మెంట్లు కట్టుబడి వుండటం ఖాయా అంతే హానికర పని చెప్పారు యజమానులు, షేరు హోల్డర్లు కార్మికులు, పరిశ్రమ మొత్తం సమాజంయొక్క ప్రయోజనాలనుకూడా దృష్టిలో వుంచుకోవాలని కోరారు.

కార్మికులసమస్యల తరచబడితాత్కాలికమైన వారిగానే వుంచి దోచుకోవటం యిప్పటికీ కొనసాగుతున్నదని చెప్పారు. కార్మికులకు మేనేజ్‌మెంట్లకు పరస్పర విశ్వాసం లోపించి వున్నదన్నారు.

వ్యవసాయ కార్మికుల పరిస్థితులను ప్రస్తావిస్తూ, ఎదురవుతున్న విద్యుత్‌కు. యితర పరికరాలకు అధిక ధరలను వెల్లడిస్తూనే మొండిగా వ్యవసాయ కార్మికుల వేతనాల పెంపుకు బాధ్యతలు అంగీకరించక పోవటం ఆశ్చర్యకరంగా వుందన్నారు

ఉర్దూలో "బీళ్ళు దున్నేరు"

మార్కాపురం, డిసెంబరు 4

విశ్వవిఖ్యాత రచయిత మైఖేల్ షోలోఖోవ్ "బీళ్ళు దున్నేరు" నవలను ప్రగతి ప్రచురణాలయవారు ఉర్దూలో ప్రచురించారు.

గత 20 సంవత్సరాలలో ప్రగతి ప్రచురణాలయం 500 పుస్తకాలను ఉర్దూలో ప్రచురించింది



జి డి ఆర్, విదేశాంగమంత్రి ఆస్కార్ ఫిషర్‌కు భారత విదేశాంగమంత్రి శ్రీ చవాన్ స్వాగతం చెప్పారు.

రాష్ట్రపతితో ఫిషర్ చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 13

జి. డి. ఆర్. విదేశాంగమంత్రి ఆస్కార్ ఫిషర్ నేడు రాష్ట్రపతి వక్రుద్దీన్ అలీ అహ్మద్‌ను కలుసుకొన్నారు

రెండుదేశాలకు ఆసక్తికరమైన విషయాలపై అయన 30 నిమిషాలు చర్చలు జరిపారు

భారతనాయకులతో తాను జరిపిన చర్చలు పూర్తి సంతృప్తిని కల్గించాయని రాష్ట్రపతికి ఆయన తెలిపినట్లు భావింపబడుతుంది.

రుణాలు మంజూరుచేసినా బ్యాంకులు చెల్లించని స్థితి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, డిసెంబరు 14

బలహీన వర్గాల ఆర్థికంగా వెనుకబడిన మహిళల అభివృద్ధికి మహిళా సంవత్సరం ఉత్సవాల సందర్భంగా స్వయం ఉపాధి కల్పన పథకాల క్రింద ముఖ్యమంత్రిచే రుణాల మంజూరీ పత్రాలను పంపిణీ చేయించినప్పటికి నేటికి అనేక మంది బ్యాంకు మేనేజర్లు రిజర్వుబ్యాంకు సంప్రదింపులు తెలియపర్చాయి

దాదాపు నెల రోజుల క్రితం రు. 10 లక్షల పెట్టుబడితో ఏర్పాటుచేసిన రాష్ట్ర మహిళా సహకార ఆర్థిక సంస్థను ముఖ్యమంత్రి జూబ్లీహాలులో ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా వివిధ బ్యాంకులు మహిళా ఆర్థిక అభివృద్ధికి తోడ్పడే కార్యక్రమాలను ఆర్థిక సహాయాన్ని అందించడానికి ముందుకు వచ్చాయి. కొంత మందికి అప్పుడే ముఖ్యమంత్రి చేతుల మీదుగా మంజూరీ పత్రాలనుకూడా అందచేయించాము. కాని ఈనాటి వరకు చెక్కులలోనే అ మంజూరీ కాగితాలు దక్కుకు నోచుకోలేదు. బ్యాంకుల మేనేజర్లు చుట్టూ, మహిళా సహకార ఆర్థిక సంస్థ కార్యాలయముందు మంజూరు కాగితాలను చేతబట్టుకొని మహిళలు పడిగాపులతో ఎదురు

(మిగతా 4 వ పేజీలో)

సోవియట్‌కు పాదరక్షల ఎగుమతి

సోవియట్ బృందం చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబరు 14

భారతదేశం నుండి ప్రభుత్వ వాణిజ్య సంస్థ ద్వారా పాదరక్షలు కొనుగోలుచేసే విషయమై కాంట్రాక్టు కుదుర్చుకోవడానికి ముగ్గురు సభ్యులు గల సోవియట్ బృందం ప్రస్తుతం ఢిల్లీలో వుంది

ఈప్రతినిధివర్గంనిన్న ఢిల్లీ చేరుకున్నది: పాదరక్షలు ప్రధానంగా ఉత్పత్తి జరిగే అగ్రాను సందర్శించవలసున్నది

1976 లో భారత నుండి సోవియట్‌కు 15 లక్షల జతల బూట్లు 3 లక్షల జతల చెప్పులు ఎగుమతికి వాణిజ్య ఒప్పందం వుంది. అయితే పొట్టిందంలో ఎగుమతి మొత్తాన్ని పేర్కొనడం జరగలేదు ఎగుమతి చేసుకొనే పాదరక్షల నాణ్యత మీద ఈ మొత్తం ఆధారపడి వుంటుంది.

1974 లో రు 6 కోట్ల విలువ చేసే 13 లక్షల బూట్లు, రు 22 లక్షల విలువ చేసే చెప్పుల జతలను సోవియట్ కొనుగోలు చేసింది

సోవియట్ ప్రతినిధివర్గం ఎంపిక చేసుకొనడానికి వీలుగా వేయి రకాల బూట్లు-చెప్పులు ప్రభుత్వ వాణిజ్య సంస్థ కార్యాలయంలో ప్రదర్శించబడ్డాయి

భారతదేశంలో వుండే రెండు వారాల్లో ఈ ప్రతినిధివర్గం ఢిల్లీ, కాన్పూర్‌లలో పాదరక్షల ఉత్పత్తి కేంద్రాలను సందర్శిస్తుంది.

ఆంధ్రప్రదేశ్‌లో చేపల రేవుకు ప్రపంచ బ్యాంక్ రుణ సహాయం

న్యూఢిల్లీ, డిసెంబరు 14

ఆంధ్రప్రదేశ్, కేరళ, గుజరాత్‌లలో సూచనంగా చేపలరేవుల ఏర్పాటు ప్రతిపాదనకు తగిన రూపు మిచ్చేందుకుగాను ప్రపంచ బ్యాంక్ విపులబిల్బియం వచ్చే నెలలో రానున్నది.

మొత్తం రు 90 కోట్లు వ్యయంతో మూడు రాష్ట్రాలలో ఒక్కొక్క చొప్పున రేవులు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ప్రపంచ బ్యాంక్ ప్రాతినిధ్యం 50 శాతం వరకు వుంటుంది.

12 లక్షల టన్నుల వరకు వున్నవని అంచనావేసిన సముద్రచేపలపట్టుత్తి పెద్ద ఎత్తున చేపట్టాలని పూర్వరంగంలో కొత్త రేవుల ప్రతిపాదన చేయబడింది సముద్రంలో 200మీటర్ల లోతువరకు వెళ్ళడంద్వారా ప్రస్తుత చేపల ఉత్పత్తిని రెట్టింపు చేసుకోవచ్చునని కేంద్ర సముద్ర చేపల పరిశోధన సంస్థ అంచనా వేసింది.

హిందూ మహాసముద్రం ఏటా 143 లక్షల టన్నుల చేపలను యివ్వగలదని కొత్త పేత్తలు జరిపిన పరిశోధనలో తెలిందని వరకోడనా సంస్థ డైరెక్టర్ తెలిపారు.

చేపలు పట్టటానికి అనువైన మొత్తం సముద్ర ప్రాంతంలో కేవలం నాలుగవ వంతు భూభాగంలో మాత్రమే పెద్దయెత్తున చేపలు పట్టడం జరుగుతున్నది. చేపలు పట్టేందుకు ఉపయోగించేబోట్లు చిన్నవి కావటం, ఉపయోగపోయి పాయంత్రానికి తిరిగి రావటం యిందుకు కారణం. చేపలు పట్టేసి స్టీమర్లను మరింతగా పెంచుకోవాలంటే రేవు, నిల్వసౌకర్యాలేగాక పెద్దపోకలుకూడా అవసరమవుతాయి

ప్రస్తుతం అభ్యమవుతున్న అయిల్ సార్డిన్ మాన్ రెల్స్ ఆంచోవీస్, సీల్వర్ బెల్లీస్, రొయ్యలుమొదలైనవాటికి అమెరికా, జపాన్ తదితర దేశాలకు మంచి గిరాకీ వున్నది

రొయ్యలకు అవకాశాలు

తూర్పుతీరం, గుజరాత్‌తీరంలో పెద్ద ఎత్తున రొయ్యలు పట్టుకునేందుకు మంచి అవకాశం వున్నదని కేంద్రసంస్థ అధ్యయనంలో తేలింది

ఎగుమతికి వీలైన రొయ్యల పెంపకానికి సూచన ఎద్దతులను కూడా రూపొందించటం జరిగింది

సనత్‌నగర్‌లో కార్మికులకు రు. 39 లక్షల ఖర్చుతో ఇళ్ళు

హైదరాబాద్, డిసెంబరు 14

కార్మికుల ప్రయోజనార్థం రు. 39 లక్షల ఖర్చుతో సనత్‌నగర్‌లో 304 పైగా ఇళ్ళను నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది

ప్రతిమ దశలో 40 ఇళ్ళతో 5 బ్లాకుల నిర్మాణం యీ సంవత్సరం చేపట్టబడిందని అధికార ప్రకటనలో ఎ యస్. పి. పిలేకరికి తెలిపారు.

మొదట పందవర్ష ప్రణాళికలో, పారిశ్రామిక కార్మికుల గృహ వసతి పథకాలను అమలు చేయడానికిగాను ప్రభుత్వం రు. 100 లక్షలను కేటాయించిందని అయన చెప్పారు.

ఈ సందర్భంగానే, 1200 ఇళ్ళను నిర్మించేందుకుగాను పథకాలను రూపొందించడం జరిగిందని అన్నారు.

1974.75 వార్షిక ప్రణాళికలో 164 క్వార్టర్లు పూర్తి చేయడం జరిగిందని మరో 126 ఇళ్ళ నిర్మాణం 19.5.76 చివరి నాటికి పూర్తి కావచ్చునని అయన స్పష్టం చేశారు

పారిశ్రామికకార్మికులకు తాము పనిచేసే సమీపంలోనే తక్కువ అద్దె సౌకర్యం పొందడానికి వీలుగా గృహనిర్మాణ కల్పించాలన్న అభిప్రాయంతో కేంద్ర ప్రభుత్వం పని చేస్తోందని పారిశ్రామిక గృహనిర్మాణ పథకాన్ని రూపొందించిందని అయన చెప్పారు

ఈ పథకం క్రింద ఇళ్ళ నిర్మాణానికి ఆర్థిక సహాయాన్ని రుణాలు, సబ్సిడీ రూపంలో కేంద్రం యిచ్చిందని అన్నారు.

రాష్ట్రప్రభుత్వం ఈ అవకాశాన్ని తీసుకుని 4 వ ప్రణాళికాంతానికి రు 183.37 లక్షల ఖర్చుతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో 5,.21 ఇళ్ళను నిర్మించిందని అయన చెప్పారు

3 వ ప్రణాళికాంతానికి రు. 84.60 లక్షల ఖర్చుతో నగరంలోని వివిధ ప్రాంతాలలో 2,692 యిళ్ళను ప్రభుత్వం నిర్మించిందని తెలిపారు.

జిల్లాలలో 1564 ఇళ్ళను కూడా ప్రభుత్వం నిర్మించిందని అ ప్రతినిధి చెప్పారు.

ఇళ్ళను నిర్మించడానికి రుణాలు, సబ్సిడీ రూపంలో యజమానులకు, సహకార గృహ వసతి భవనాలకు కూడా ప్రభుత్వం ఆర్థిక సహాయం యిచ్చిందని తెలిపారు.

నగరంలోని సనత్ నగర్, జమిస్తాన్ పూర్, పారిశ్రామిక కార్మికులకు, ఉద్యోగ ఎట్టం లోని పారిశ్రామిక కార్మికులకుకూడా ఇళ్ళ నిర్మాణం ప్రారంభించామని ప్రతినిధి తెలిపారు

కార్మిక మంత్రి శ్రీ అంజయ్య నవంబరు 1 న సనత్ నగరి క్వార్టర్లు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు

ప్రస్తుతం ప్రారంభించిన నిర్మాణాలు కాక, విజయవాడ, గుంటూరు పట్టణాల్లోని ప్రభుత్వ రంగ కార్మికులకు 976 - 77 లో రు 10 లక్షలతో గృహ నిర్మాణం ప్రారంభించటానికి ప్రతిపాదించటం జరిగిందని ప్రతినిధి తెలిపారు.

వ్యవసాయరంగంనుండి హెచ్చుగా వనరుల సమీకరణ: రాష్ట్రప్రభుత్వాలకు రిజర్వుబ్యాంకు సలహా

బొంబాయి, డిసెంబరు 14

రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయరంగం నుండి పెద్దఎత్తున వనరులను సమీకరించవలసిన అవసరం ఎక్కువగా వున్నదని రిజర్వుబ్యాంకు తెలిపింది.

రిజర్వు బ్యాంకు బులెటిన్ సెప్టెంబరు సంచికలో రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక పరిస్థితిపై సమీక్షలో పై విషయం పేర్కొనబడింది.

నేడు విడుదల చేయబడిన బులెటిన్‌లోని సమీక్ష ఇంకా ఈ క్రింది విధంగా పేర్కొంది:

జాతీయ ఆదాయం పెరుగుదలకు, పన్నుల రూపంలో వచ్చే ఆదాయానికి బొంతనలేని విధంగా రాష్ట్రాల పన్నుల వ్యవస్థ వున్నది ధరల పెరుగుదలతోపాటు పన్నులకూడా పెంపు చేయబడినప్పటికి, జాతీయ ఆదాయంతో పోల్చితూస్తే పన్నులపై రాష్ట్రాల ఆదాయాలు పడిపోయాయి. 1971-73లో 4.9 శాతం వున్న రాష్ట్రాల ఆదాయం 1973-74 లో 4.7 శాతానికి, 1974-75లో 4.3 శాతానికి పడిపోయాయి.

ప్రతిశీల ప్రత్యక్ష పన్ను పరిధి నుండి వ్యవసాయ ఆదాయాన్ని మినహాయించి కొద్ది పన్నులపై ఆధారపడి వుండటమే పై విధంగా రాష్ట్రాల ఆదాయం పడిపోవటానికి ప్రధాన కారణం.

1975-76 సంవత్సరంలో రు 10 కోట్ల బడ్జెట్ మిగులు. అనేక రాష్ట్రాలలో వచ్చిన వరదలు, తుపానులవల్ల లోటుగా మారిపోయాయి. పెరిగిన ఎరువుల కొనుగోలు పెట్టుబడులలో కొన్ని రాష్ట్రాలు తమ వాటాను పూర్తిగా సమకూర్చలేక పోయాయి అందువల్ల ప్రణాళికేతర వ్యయం పెరుగుదల అనివార్యమైంది

బడ్జెట్‌లో పేర్కొన్న విధంగా కాక రాష్ట్రాలకు మరిన్ని వనరులను సమకూర్చే విధంగా కేంద్ర ప్రభుత్వ ఆర్థికపరిస్థితిలేదు. బడ్జెట్‌లో లోటులను నివారించేందుకు రాష్ట్రాలు తమ అప్పులలో పొదుపును పాటించవలసి వస్తున్నది.

సాధారణంగా అదనపు అభివృద్ధి వ్యయం, రాష్ట్రాల ఆర్థికాభివృద్ధికి విఘాతం కలిగిస్తున్నదని మన అనుభవం చెప్తున్నది ఈ అభివృద్ధి వ్యయంలో గణనీయమైన భాగం వైద్య ఆరోగ్య, విద్య, గృహ నిర్మాణం వంటి వాటిపై ఖర్చు పెట్టడం జరుగుతున్నది. దీనిని నివారించటానికి ఇప్పటి వరకు పెద్దగా తాకకుండవున్న

(మిగతా 4 వ పేజీలో)

కాంగ్రెస్ నాయకుని హత్య సందర్భంగా అరుగురు అరెస్టు

అహమ్మదాబాద్, డిసెంబరు 14

జామ్‌నగర్ జిల్లా సలహా కాంగ్రెస్ నాయకులు, నగర పంచాయతీ అధ్యక్షులు అయిన శ్రీ ఇబ్రహీం జూరేషికి కత్తిపోట్లు మరణ సందర్భంగా పోలీసులు అరుగురిని అరెస్టు చేసినట్లు నేడిక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికందిన సమాచారం తెలుపుతున్నది.

గుండె ఎడమ వైపు అయనకు కత్తిపోట్లు తగిలాయని గాయాలతో అయన కంబాలియా ఆస్పత్రిలో మరణించారని అ సమాచారం తెలిపింది

మైనారిటీ తెగకుచెందిన రెండు గ్రూపుల మధ్య శత్రుత్వమే యీఘటనకు కారణమని పోలీసులు పేర్కొనబడిన అరుగురు వ్యక్తులు యీ తెగకు చెందిన వారేనని అ సమాచారం పేర్కొంది

జిల్లాపోలీసు సూపరింటెండెంటు పలవాలో నివసిస్తున్నారు పట్టణంలో ఎస్పీకి ప్రశాంతంగా వుంది

నాటకరంగం అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వ ప్రోత్సాహం

గుడివాడలో ఆర్థికమంత్రి శ్రీ రంగారెడ్డివెల్లడి

గుడివాడ డిసెంబరు 14

రాష్ట్రంలో నాటక రంగాన్ని, యితర లలిత కళలను పెద్దయెత్తున ప్రోత్సహించాలని, పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఆర్థికమంత్రి శ్రీ పి రంగారెడ్డి నేడిక్కడి తెలియచేశారు

ప్రముఖ సినీ నటులు సత్యనారాయణ సన్మానం, అహిరంగ రంగస్థల ప్రారంభోత్సవం సందర్భంగా మాట్లాడుతూ రు 4 కోట్లు వ్యయమయ్యే ఒక పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిందన్నారు. ఈ పథకం క్రింద అన్ని జిల్లా కేంద్రాలలోను, ముఖ్యమైన యితర కేంద్రాలలోను 25 థియేటర్లను నిర్మించటం జరుగుతుంది.

రాష్ట్ర ప్రభుత్వం యీ పథకానికి 1.5 కోట్లు కేటాయించగా తిరుపతి దేవస్థానం రు 50 లక్షలు కేటాయించింది. పథకాన్ని పూర్తి చేసి దుకు సినీ కళాకారులు, నాటక సంస్థలవారు. యితరులు బహుళ సిద్ధమవ్వాలని శ్రీ రంగారెడ్డి విజ్ఞప్తి చేశారు

లలిత కళాశాలను అభివృద్ధిపరిచేందుకు పరిశోధన యింతకన్న ఖర్చుచేస్తున్నది ఒక్క ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంమాత్రమేనని అయన తెలిపారు

శ్రీ సత్యనారాయణ పేరిట ఏర్పాటుచేసిన అహిరంగ రంగస్థలికి మంత్రి ప్రారంభోత్సవం చేశారు.

సత్కారశేఖర బిరుదు

సన్మానసభలో శ్రీ సత్యనారాయణకు సత్కారశేఖర బిరుదునిచ్చి సత్కరించారు

సభలో శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ థియేటర్ల నిర్మాణానికి సినీ కళాకారుల అసోసియేషన్ ముందుకు వస్తుందని హామీనిచ్చారు

స్థానిక కళాసంస్థలు శ్రీ కళారు సత్యనారాయణ సభకు అధ్యక్షతవహించారు

కంట్రోలు వస్త్రాల ధరల పెంపు

సురాటే కమిటి నివేదిక అందాకనే పరిశీలన

కలకత్తా, డిసెంబరు 14

సురాటే కమిటి నివేదిక అందినతరువాత హ్యాండ్లూమ్ కంట్రోలు వస్త్రం ధరను పెంపుచేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ డి పి దబోపాధ్యాయ నిన్న చెప్పారు.

ముడిపదార్థాల ధరల పెరుగుదల కనుగుణంగా కంట్రోలు వస్త్రం ధరను 30 శాతం పెంపు చేయవలసిందిగా పరిశ్రమ యజమానులు చేసిన డిమాండ్‌ను దృష్టిలో వుంచుకొని ధరల విధానాన్ని ఈ కమిటి పరిశీలిస్తుందని, 2 మాసాలలోపు యీ కమిటి తన నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తుందని చెప్పారు.

అఖిలభారత ఉత్పత్తిదారుల అసోసియేషన్ కేంద్ర కమిటీ సమావేశాన్ని ప్రారంభిస్తూ అయన పై విషయం తెలియజేశారు. కంట్రోలు వస్త్రం పంపిణీ యంత్రాంగాన్ని పటిష్టవంతం చేయనున్నట్లు తెలిపారు.

ప్రధానమంత్రి 20 అంశాల ఆర్థిక కార్యక్రమానికి అనుగుణ్యంగా

పంజాబ్ నేషనల్ బ్యాంక్
గుంటూరు బ్రాంచి

చర్మకారులకు, రిక్షా కార్మికులకు, మహిళలకు

నేటి సా॥ గం 4-00లకు శ్రీ బ్రహ్మానందపుల్లింగ్. గుంటూరు లోని వారి బ్యాంకు ఆవరణలో రుణాలను అందజేస్తారు.

ముఖ్య అతిథి
శ్రీ ఆర్. కుప్పురావు, I. A. S.
[జిల్లా కలెక్టరు గుంటూరు]

అధ్యక్షులు
శ్రీ డి. ఎ. నయ్యర్,
(రీజనల్ మేనేజరు పంజాబ్ నేషనల్ బ్యాంకు)

★

పై సమావేశం జయప్రదం కావాలని ఆకాంక్షిస్తూ

స్పాన్సర్స్: శ్రీ లక్ష్మీకాటన్ ట్రేడర్ లిమిటెడ్
5 - 86/34 లక్ష్మీపురం
పైన్ - గుంటూరు-2

హెడ్ ఆఫీసు. బ్రూస్ స్ట్రీట్. బొంబాయి-1

బాలలకు వారం వారం

వచ్చే ఆదివారం నుండి 'చిన్నారిలోకం' శీర్షిక ప్రారంభిస్తున్నామని తెలియజేయడానికి సంతోషిస్తున్నాం.

ఇందులో బాలబాలికలకు ఆసక్తికరమూ, ప్రయోజనాత్మకమూ అయిన కథలు, గేయాలూ, కార్టూన్‌ల సమేతంగా పొందుపరచబడతాయి.

—సంపాదకులు

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
సంచార పుస్తక ప్రదర్శన
ఖమ్మం జిల్లా

డిశంబరు:		జనవరి:	
21. 22. 23 తేదీలు	మధిర ప్రాంతం	1 ,,	భద్రాచలం
24, 25 తేదీలు	సత్తుపల్లి అశ్వారావుపేట	2 ,,	కూనవరం
		3 ,,	దర్శి
26 ,,	ఖమ్మం-వైరారోడ్	4 ,,	బూర్గుంపాడు
27 ,,	ఎల్లెందురోడ్	5 ,,	మనుగూరు
28	తిరుమలాయిపాలెంరోడ్	6 ,,	పాల్వంచ ప్రాంతం
29 ,,	కొండపల్లిరోడ్	7. 8 ,,	కొత్తగూడెం
30. 31 ,,	ఖమ్మం పట్టణం	9. 10 ,,	ఎల్లెందు

పై ప్రాంతాలలోని పార్టీ కార్యకర్తలు, యితర ముఖ్య కార్యకర్తలు అందరు మీ ప్రాంతంలో వుండి హెచ్చు స్థాయిలో సాహిత్యం కొనుడానికి వాన్ సిద్ధపడితో సహకరించవలసిందిగా కోరుతున్నాం. —మేనేజరు

విశాలాంధ్ర

1975 డిసెంబరు 15 సోమవారం

భారత - జి.డి.ఆర్. సంబంధాల్లో మరో ముఖ్యమైన ఘట్టం

జిర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్ విదేశాంగ మంత్రి ఓస్కార్ ఫిషర్ పర్యటన సందర్భంగా మొన్న న్యూఢిల్లీలో సంతకాలు జరిగిన దౌత్య ఒప్పందం దినదినాభివృద్ధి చెందుతున్న రెండు దేశాల స్నేహ సంబంధాలలో ప్రముఖమైన ఘట్టం. ఉభయ దేశాల మధ్య అనేక రంగాలలో సహకారం విస్తరించుకోవడానికి యీ ఒప్పందం అవకాశం కల్పిస్తుంది.

1972 అక్టోబరు 8 న భారతదేశం జి.డి.ఆర్ తో రాయబార స్థాయి సంబంధాలు నెలకొల్పుకోవాలని నిర్ణయించిన అనంతరం అంతవరకు వ్యాపార కార్యాలయాల ద్వారా, దౌత్యేతర సంస్థల ద్వారా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక, సాంస్కృతిక, స్నేహ సంబంధాలలో గణనీయమైన మార్పు వచ్చింది. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, జి. డి. ఆర్. ప్రధాని హోర్స్ట్ సిండర్‌మన్‌లు భారత-జి డి. ఆర్. ఆర్థిక కమిషన్ ఏర్పాటు చేయడంతో ఉభయ దేశాల సంబంధాలు యింకా సుదృఢమైనాయి. గత సంవత్సరం సిండర్‌మన్ భారత పర్యటన సందర్భంగా సంతకాలు జరిగిన యీ ఆర్థిక కమిషన్, వ్యాపార పారిశ్రామికాభివృద్ధి, సాంకేతిక సహకారంలో దీర్ఘకాల కార్యక్రమాన్ని రూపొందించింది. అప్పటినుండి ఉభయదేశాల వాణిజ్య సంబంధాలలో గుణాత్మకమైన మార్పులు సంభవించాయి. 1954 లో 13 లక్షల రూపాయలుగా, 1974 లో 50 కోట్ల రూపాయలుగా వున్న విదేశీ వ్యాపారం 1975 ఆఖరుకు 100 కోట్ల రూపాయలకు పెరుగుతుంది. అలాగే 1976 లో యిది 110 కోట్లకు. రెండు మూడు సంవత్సరాల్లో 200 కోట్ల రూపాయల మేరకు పెరుగుతుంది.

నౌకా నిర్మాణం, ప్రింటింగ్, రసాయనాలు, పొటాష్ ఎరువులు ఫిల్మ్ వస్తువులు, కాయితం మొదలగు 67 పరిశ్రమల్లో భారతదేశం, జి డి. ఆర్. లు సహకార భాగస్వామ్యాన్ని కలిగి వున్నాయి. భారతదేశం ఇంజనీరింగ్ వస్తువులు, ఇనుప ఖనిజం, వ్యవసాయ ముడిపదార్థాలు, జౌళివస్తువులను జి డి ఆర్‌కు ఎగుమతి చేస్తున్నది. భారత దేశంతో రూపాయ మారక ప్రాతిపదికపై వాణిజ్యం కొనసాగించేందుకు జి డి ఆర్ ప్రథమంగా అంగీకరించిన దేశం.

వాణిజ్య పరిమాణం విషయంలోచూస్తే భారతదేశంతో వ్యాపారం కొనసాగించే సోషలిస్టుదేశాలలో జి డి. ఆర్ మూడవ స్థానం ఆక్రమించుకొంటుంది.

ఆర్థిక కమిషన్ గతసారి బెర్లిన్‌లో జరిగిన సమావేశంలో 1974 సంవత్సరకాలంలో ద్విపక్ష వాణిజ్యం 40 శాతం పెరిగడం పట్ల సంతృప్తిని ప్రకటించింది. వచ్చే సంవత్సరం ప్రారంభంలో భారతదేశంలోనే తిరిగి కమిషన్ సమావేశం ఏర్పాటు చేయాలని, రెండుదేశాలు అంగీకరించాయి. నూతనరంగాలలో ఆర్థిక వాణిజ్య సహకారాన్ని విస్తరించడానికి నిర్మాణాత్మకమైన, నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆర్థిక కమిషన్ సహ అధ్యక్షులు, పరిశ్రమల, పౌరసరఫరాలమంత్రి శ్రీ టి.ఎ. పాయ్ ప్రభృతులతో జరిపిన చర్చల్లో ఫిషర్ చెప్పారు.

భారత-జి.డి.ఆర్‌ల మధ్య అనేక అంతర్జాతీయ, జాతీయ సమస్యలపట్ల ఏకీభావం, సారూప్యతలున్నాయి. గోవా, కాశ్మీర్ సమస్యల దగ్గరనుండి బంగ్లాదేశ్ సమస్యలవరకు అనేకసార్లు ప్రపంచ సంస్థలలో జి.డి.ఆర్. భారతదేశాన్ని బలపరిచింది. శాంతియుత సహజీవనం, జాతీయ విముక్తి ఉద్యమాలపట్ల సారూప్యతాభావాలున్నాయి.

అలాగే ఘానిజం ఘాతుకాలకు గురై, ఆ మహమ్మారిని ఎదిరించి దానికి గోరీ కట్టడంలో ప్రత్యక్షపాత్రవుతున్న జి.డి.ఆర్ భారతదేశంలోని పరిస్థితులను తర్వాత ప్రభుత్వం తీసుకొన్న చర్యలను సక్రమంగా అంచనా వేసి, వాటిపట్ల హర్షం ప్రకటించింది.

యూరోప్‌లో ఉద్రిక్తతల సడలించటానికి సోవియట్ యూనియన్ చొరవతో ప్రారంభమైన కృషి సత్ఫలితాలు యివ్వడానికి జి. డి. ఆర్ ప్రముఖపాత్ర వహించింది.

భారత జి డి ఆర్. మైత్రీ సంబంధాలు యింకా సుదృఢమై ఉభయదేశాల పరస్పర ప్రయోజనాలకు దోహదంగా పురోభివృద్ధి చెందడానికి ఫిషర్ పర్యటన రెండుదేశాల మధ్య నూతనంగా కుదిరిన దౌత్య ఒప్పందం జయప్రదం కావాలని మనం ఆకాంక్షిద్దాం.

1925 భారతకమ్యూనిస్టుపార్టీస్వర్ణోత్సవాలు 1975

నర్సాపురంతాలూకా పార్టీ నిర్ణయాలు

నర్సాపురం, డిసెంబరు 14

పశ్చిమగోదావరిజిల్లా, నర్సాపురం తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం శీతవలిరెడ్డి సత్యం అధ్యక్షతన డిసెంబరు 5 వ తేదీన పాలకొలులో జరిగింది

జిల్లా నాయకులు శ్రీవి సుబ్బరాజు, మన్యం రాజులు హాజరై జిల్లా సమితి నిర్ణయాలు తెలియజేశారు.

స్వర్ణోత్సవాల సందర్భంగా పార్టీ శాఖలున్న అన్ని గ్రామాలలోను జండా ప్రతిష్ఠాపన, పార్టీ పతాకం పెంపులు, ప్రజా సంఘాల సభ్యత్వం చేర్పింపు మొదలైన కార్యక్రమాల అమలుకు సన్నాహాలు బాధ్యతలు తీసుకొన్నారు.

800 పార్టీ సభ్యత్వం, 250 విశాలాంధ్ర పత్రికలు 16 కొత్త పార్టీ శాఖల్ని ఏర్పాటు చేయుటకు డిసెంబరు 28వ తేదీన ప్రదర్శన, బహిరంగసభ జరుపుటకు, రైతు సభ్యత్వం 1000 వ్యవసాయ కార్మిక సభ్యత్వం 5000, మహిళాసంఘ సభ్యత్వం 500 చేర్చుటకు వ్యవసాయకార్మికుల కూలిమీద 2000, అమ్మ ఉత్సవ కార్యక్రమం తీసుకోబడింది. తాలూకా పార్టీలోనివృద్ధ నాయకుల్ని సన్మానించుటకు నిర్ణయించబడింది.

తాడేపల్లిగూడెంతాలూకాలో

తాడేపల్లిగూడెం తాలూకా కమ్యూనిస్టు సమితి, గ్రామశాఖ కార్యదర్శుల సంయుక్త సమావేశం శ్రీ యం. వి. గోపాలరావు అధ్యక్షతన జరిగింది.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఇందుకూరి సుబ్బరాజు పల్లా సమితి నిర్ణయాలు, రాజకీయ రిపోర్టు యిచ్చారు.

శ్రీ భూపతిరాజా మన్యం పార్టీ సభ్యుల, కార్యకర్తల వివిధాన్నా వివరించారు.

గ్రామాలన్నిటిలోను స్వర్ణోత్సవాలు జరపడానికి, పార్టీ సభ్యత్వం 500 నుండి 800కు పెంచడానికి నిర్ణయంతీసుకొన్నారు.

అంతేగాకుండా రైతుసంఘ సభ్యత్వం 1000, మహిళాసంఘం 500, విశాలాంధ్ర చందాలు 200, న్యూఏజ్ 60 కొత్తచందాలు100, కమ్యూనిజం 150, కూలిదండు 50 రైతులోకం 25 చందాలు చేర్పించడానికి నిర్ణయాలు తీసుకొన్నారు.

డిసెంబర్ 23 న ప్రదర్శన, బహిరంగ సభ జరపడానికి నిర్ణయం తీసుకొన్నారు.

బూర్గంపాడు తా॥

బూర్గంపాడు తాలూకా కౌన్సిల్ సమావేశం యీనెల 5 వ తేదీన జరిగింది.

సమావేశంలో తాలూకాలో 2 వేలు పార్టీ సభ్యత్వం, 2 వేలు రైతుసంఘసభ్యత్వం, వ్యవసాయకార్మికసంఘం కూలిమీద 600 అమ్మాలని, యువజనసంఘం సభ్యత్వం 1100లు, మహిళాసంఘం 500 లు చేర్పించాలని నిర్ణయించారు.

ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయుటకు తాలూకాను 5 నెలలుగా విభజించారు.

పార్టీ పత్రికలు యీ క్రింది విధంగా తెప్పించాలని నిర్ణయించారు.

	మణుగూరు	అశ్వాపురం	మల్లెల మడుగు	బూర్గంపాడు
విశాలాంధ్ర	50	40	30	50
కమ్యూనిజం	20	10	15	30
కొత్తబాట	30	10	15	20
రైతులోకం	10	5	15	30
కూలిదండు	5	5	15	10
యువజన	15	5	5	5
న్యూఏజ్	5	0	0	5

చింతలపూడి తాలూకా

చింతలపూడి తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం ఇటీవల శ్రీ గుడే అధ్యక్షతన జరిగింది

సమావేశానికి జిల్లా సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ కాటమూరి సత్యనారాయణ రెడ్డి హాజరై జిల్లా సమితి నిర్ణయాలను వివరించారు.

పార్టీ స్వర్ణోత్సవాల సందర్భంగా పార్టీ ఉన్న ప్రతి గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని స్వర్ణోత్సవాల చివరిరోజున బహిరంగసభ జరపాలని. 30 సంవత్సరాలు నుంచి పార్టీ సభ్యులైన శ్రీయుతులు సత్యనారాయణరెడ్డి, కాశీ నాగమునీంద్రయ్య, శేషగిరిరావులను సన్మానించాలని సమావేశంలో నిర్ణయించారు

ప్రజా సంఘాల సభ్యత్వం ఎక్కువ సంఖ్యలో చేర్పించాలని, 40 శాఖలు నిర్మించి పార్టీ సభ్యత్వం పెంచాలని, విశాలాంధ్ర కొత్తచందాలు, కమ్యూనిజం. కూలిదండు పత్రికలను ఈ గ్రామాలన్నింటిలో తెప్పించాలని నిర్ణయించారు.

తాలూకాలో వ్యవసాయ కార్మిక సంఘ నిధికి వరికోతలద్వారా రు. 2 000 లను సేకరించాలని నిర్ణయించారు.

ఇప్పటికే తాలూకాలో, చింతలపూడిలో శ్రీయుతులు సరిపల్లి మహాలక్ష్మయ్య, కొండా భూషణం, భూరపాటి సుదర్శనం. ఆర్జీల నాయకత్వాన 6½ ఎకరాల వరికోసివచ్చిన 2.0 రూపాయలు, మక్కినవారిగూడెంలో పార్టీ, వ్యవసాయ కార్మిక నాయకులు శ్రీయుతులు ఆకుల సత్యం. నాగమునీంద్రయ్యల నాయకత్వాన రూ. 100 లు, అవ్వలరాజుగూడెంలో శ్రీ సుంకర సుభాష్ నాయకత్వాన రూ. 90 లు విధిని సేకరించడ జరిగింది. (వి. వి.)

భద్రాచలంలో యువజనోత్సవాలు

భద్రాచలం డిసెంబరు 14

భారత కమ్యూనిస్టుపార్టీ 50 వ వార్షికోత్సవం సందర్భంగా యీ నెల 7 నుండి 9 వరకు భద్రాచలంలో యువజనోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన వాలీ మింటన్, వాలీబాల్, కబడ్డీ, రింగ్ వగైరా క్రీడలలో ప్రతి రోజూ దాదాపు 1 0 మంది పాల్గొన్నారు

శ్రీయుతులు ఎం. బాలకృష్ణ, పి సత్యనారాయణ యం. అయుబ్ ఖాన్, కొత్తపల్లి రావుల అధ్వర్యాన యివి జరిగాయి. ఉత్సవాల ముగింపు సందర్భంగా పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వై శ్రీనివాసరావు ప్రసంగిస్తూ పార్టీ వార్షికోత్సవాల ప్రాముఖ్యతను వివరించి యీ నెల 20 నుండి26 వరకు జరిగే జిల్లా యువజనోత్సవాలను జయప్రదం చేయవలసిందిగా కోరారు

కొత్తగూడెంతాలూకా యువజనోత్సవాలు

భారత కమ్యూనిస్టుపార్టీ 50 వ వార్షికోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని కొత్తగూడెంతాలూకా యువజనోత్సవాలు, రుద్రంపూడిలో యీ నెల 18 వ తేదీనుండి 20 వ తేది వరకు జరుగుతాయి.

ఈ ఉత్సవాల సందర్భంగా అటల పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగును కిజేలయిన వారికి బహుమతులు. చివరిరోజు బహిరంగసభలో ఇవ్వబడును.

పూళ్ళలో 35 చందాలతో కొత్త ఏజెన్సీ

ఏలూరుతాలూకా పూళ్ళలో విశాలాంధ్రకు 35 చందాలను చేర్పించి కొత్త ఏజెన్సీని ప్రారంభించారు.

చందాలను పెంపుచేసే కార్యక్రమంలో శీయుతులు పి వి సూరారి, టి వెంకటేశ్వరరావు ఎ ఎ సైమన్. డి కృష్ణ పాల్గొన్నారు

కొత్తబాట వారపత్రికకుకూడా 5 చందాలను చేర్పించారు.

పార్టీ నిర్మాతలు

కామ్రేడ్ భరద్వాజ్

1929 వ సంవత్సరంలో మీరట్‌కుట్రకేసు సందర్భంగా జరిగిన అరెస్టుల తర్వాత కమ్యూనిస్టుపార్టీ, రెడీయూనియన్ ఉద్యమాలలో చేరిన వారిలో కామ్రేడ్ భరద్వాజ్ ఒకరు. 1930-33 సంవత్సరాల మధ్య కాలంలో బొంబాయిలో జరిగిన సమ్మె పోరాటాలలో ప్రత్యేకించి బి బి అండ్ సి ఐ. రైల్వే కార్మికుల్లో పనిచేస్తూ, గ్రేట్ యూనియన్ ఉద్యమంపై తొలిపాఠాలు ఆయన నేర్చుకున్నారు.

బి. బి అండ్ సి ఐ. రైల్వే వర్కర్స్ యూనియన్ తొలి నిర్మాతల్లో ఆయన ఒకరు. రైల్వే కార్మికులను సంఘటిత పరుస్తూన్న సందర్భంగా, ఆయన ఒక సమావేశంలో ప్రసంగించారనే కారణంపై ఆయనను అరెస్టుచేసి, రెండు సంవత్సరాలు జైలు శిక్ష విధించారు.

జైలు నుండివి డుదలై వచ్చిన తర్వాత, ఆయన అప్పటి ఉత్తరప్రదేశ్‌లో, ప్రత్యేకించి కాన్పూరు టెక్స్‌టైల్ కార్మికులలో పనిచేసేవారు. కామ్రేడ్ యస్. యస్. యూసఫ్‌తో కలిసి, కాన్పూరు పట్టణాన సభను నిర్మించారు ఉత్తర ప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ వ్యవస్థాపకులు ఆయన.

ఐక్యజాతీయ సంఘటనను నిర్మించాలని నిర్ణయించడంద్వారా పార్టీ విధానం మారినప్పటికి. యితర కమ్యూనిస్టులతో కలిసి కాంగ్రెసులోపల పనిచేశారు. వెర్య వసానంగా 1938 లో ఎ ఐ సి సి కి ఎన్నికయారు.

అదే కాలంలో, ఆయన పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడుగాను, పొలిట్‌బ్యూరో సభ్యుడుగాను ఎన్నికయారు. ఉత్తర భారత దేశంలో యితరులతో కలిసి పార్టీని నిర్మించారు.

1940 చివరలో భరద్వాజ్ తిరిగి అరెస్టు చెయ్యబడ్డారు. పందలాది యితర కమ్యూనిస్టు నాయకులతోపాటు దియోలీ కాన్సెంట్రేషన్ క్యాంపులో ఆయన్ను డిటైన్ చేశారు. భరద్వాజ్ జైలుశిక్షకారణంగాను, అనిరామంగాపార్టీలో పనిచేస్తూండడంవల్ల అప్పటికే ప్రేగుం క్షయవ్యాధితో బాధపడుతున్నారు. దియోలీ క్యాంపు జైల్లో ఆయన వ్యాధి మరింత తీవ్రతరం అయింది.

ఆయన అంత తీవ్రంగా బాధపడుతున్నా. 1941 లో దియోలీ క్యాంపు జైల్లో సామ్రాజ్యవాద జైలుదుర్మార్గపు చూపునఅమానుష వైఖరికి నిరసనగా రాజకీయ ఖైదీలు ప్రారంభించిన ప్రహ్మాండమైన నిరశనదీక్షలో ఆయన కూడా పాల్గొన్నారు

దానితో ఆయన ఆరోగ్య పరిస్థితి మరింతగా క్షీణించి పోయింది ఆయన క్షయ వ్యాధితో మంచం మీదనుండి కదలలేకుండావున్న సమయంలో. 1942 లో ఆయనను జైలునుండి విడుదలచేశారు. 1942 నుండి ఆయనడెహ్రాడూన్‌లో చికిత్సపొందుతూ ఉండడంవల్ల కార్యకలాపాలలో పాల్గొనలేదు

ఆయన వ్యాధిగ్రస్తుడై రోజూ 104 డిగ్రీల టెంపరేచర్‌తో; మంచం దిగి బయటికి రాలేకుండావున్న పరిస్థితులో. యు పి. కాంగ్రెసు ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా 1948 ఏప్రిల్ 4 వ తేదీన ఆయనను అరెస్టుచేసింది. నాలుగు రోజుల తర్వాత ఆయన జైలులోనే చనిపోయారు.

హిందీ మాట్లాడే ప్రాంతాల్లోకామ్రేడ్ భరద్వాజ్ కమ్యూనిస్టుఉద్యమానికి పీఠాలు నాటారు. దాని పటిష్ఠంగానే యివ్వడు ఉత్తర ప్రదేశ్, బీహార్ వగైరాలలో కమ్యూనిస్టుపార్టీ బలీయమైన శక్తిగా అభివృద్ధి చెందింది. ఆయన తన జీవిత కాలంలో కొనసాగించిన కార్యకలాపాల ఫలితాలు మనకళ్లయెదుట కనబడుతున్నాయి.

పంటలుపోయి బ్రతుకే భయంగావుంటే శిస్తు వసూళ్ళ జబర్దస్తీ కూడానా?

కృష్ణాజిల్లా రైతు సంఘం కార్యదర్శి ఆందోళన

విజయవాడ, డిసెంబరు 14

కృష్ణాజిల్లాలో వరిదాన్యం మామూలు ప్రారంభమయ్యాయి అధికవర్షాలు. తెగుళ్ళ వల్ల దిగుబడి బాగా పడిపోయింది.

ఎకరాకు మామూలుగా 20 బస్తాలయ్యే భూముల్లో యీ ఏడు వర్షం 12 లేదా 15 బస్తాలు, 15 బస్తాలయ్యే భూముల్లో 6 లేదా, 7 బస్తాలు, 5 ఎకరాలలో వారికి కుటుంబ అవసరాలకే చాలనంతగా దిగుబడి పడిపోయి రైతాంగం దిగులుపడిపోయారు.

ఎడుపుల రసాలు పెరిగి, శిస్తు రేటు రెట్టింపై, జీవితావసరవస్తువులు పుంజరిలు ఏ స్థాయిలో తగ్గనందున పంటల పరిస్థితి యిలా దిగజారిపోయి బ్రతుకే భయంగావున్న రైతులను లేవీ చెల్లింపు శిస్తువసూళ్ళు మరింతక్రుంగదీస్తున్నాయి

లేవీ చెల్లించడానికి సరిపడా ధాన్యం పండక పండిన ధాన్యాన్నియినా అమ్మి లేవీ చెల్లించాలన్న ప్రభుత్వం ప్రకటించిన రేటుకూడా, పెంటనే డబ్బిచ్చేవారులేరు శిస్తు వెంటనే చెల్లించాలని డిమాండ్ నోటీసులు. జబ్బర్దస్తీ ప్రారంభమైంది. అందులోనూ యీ సంవత్సరం డిసెంబరునుండే శిస్తు వసూళ్ళు ప్రారంభించి డిమాండ్లు, జప్తులతో రైతాంగాన్ని మరింత ఆందోళన పరుస్తున్నారు.

ఈ పద్ధతికి స్వస్తిపెప్పి, ధాన్యం పండుదలకు అవకాశం వచ్చినప్పుడు శిస్తు వసూళ్ళు జరుగునట్లు చూడాల్సిందిగా నూ, 5 ఎకరాల లోపు రైతులనుండి పన్ను తగ్గిన యీ సంవత్సరమైనా లేవీ వసూళ్ళు ఆపాలని కృష్ణాజిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ కె అచ్యుతరామయ్య ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

బెల్లం అమ్మకంపై వర్తకులచే పన్ను చెల్లింపు

విజయవాడ డిసెంబరు 14

విజయవాడ మార్కెట్‌లో రైతులనుండి కొనుగోలు చేసిన బెల్లం మొదట అమ్మకంపై అమ్మకం ఎన్ను చెల్లించడానికి విజయవాడ బెల్లం వర్తకులు అంగీకరించారు

ఎక్సైజు కృష్ణ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ శ్రీ ఎ ఎం స్వామి వర్తకులు. రైతులు సమావేశాన్ని ఏర్పాటుచేసి చర్చించారని తాము యీ నిర్ణయానికి వచ్చామని బెల్లం వర్తకుల అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ జి. కొండలరావు ఒక ప్రకటనలో తెలిపారు

బెల్లం అమ్మకానికి తాము రెండవదశా పంటలో క్రిప్రవేశించేవారము కాబట్టి ఎన్ను చెల్లింపనవసరంలేదని డీలర్లు యింతవరకు భావించారు. ఇక నుండి రైతులను కమిషన్ ఏజెంట్లుగా వ్యవహరించాలని డీలర్లు నిర్ణయించారు.

హోమియోపతి వైద్యంపట్ల రాష్ట్రప్రభుత్వ నిర్లక్ష్యం

హోమియోపతిక్ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ విమర్శ

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, డిసెంబర్ 14

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హోమియోపతి వైద్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యంచేస్తున్నదని ఆంధ్రప్రదేశ్ హోమియోపతిక్ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ డాక్టర్. యస్. కృష్ణారావు నిన్న యిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో తెలియజేశారు.

విస్తృత పేదప్రజానీకానికి సులభంగా లభించే భారతీయ వైద్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం ప్రోత్సహించటం లేదన్నారు. అలోపతి వైద్య శిక్షణపై సంవత్సరానికి రు 90 లక్షలు ఖర్చు పెడుతున్న ప్రభుత్వం హోమియోపతి కళాశాల హాస్పిటల్స్‌పై కేవలం రు. 4 లక్షలు మాత్రమే ఖర్చు పెడుతున్నదన్నారు.

హోమియోపతి డిప్లమోల రిజిస్ట్రేషన్ 1974 నుండి నిలిపివేసిందని, దీనిని వెంటనే పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు.

గ్రామీణ ఆరోగ్య పథకాన్ని ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ పథకంలో భారతీయ వైద్యానికి తగు ప్రాధాన్యత యివ్వాలని కోరారు.

హోమియోపతి కళాశాలలో ఉపాధ్యాయులకు ఇంక్రిమెంట్లు మంజూరు చేయటం లేదని ఆయన వెల్లడించారు హోమియోపతి ప్రభుత్వ హాస్పిటల్స్‌లో మూడు సంవత్సరాలుగా పడకల సంఖ్యను పెంచటంలేదని తెలిపారు.

వచ్చేమే బెంగళూర్‌లో భారతీయ వైద్యం ప్రజలకు అందుబాటులోవుండే విధంగా ఆ రాష్ట్ర ప్రభుత్వం విరిష్టమైన చర్యలు తీసుకున్నదని ఆయన వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ దీనిని పరిశీలించాలని విజ్ఞప్తిచేశారు.

ఆర్థిక కార్యక్రమం ప్రాధాన్యత

గిద్దలూరులో ఆర్. టి. సి. ఛైర్మన్ ప్రసంగం

ఒంగోలు, డిసెంబరు 14

దేశంలో అరాజకశక్తులు తమకిగాంధీని అధికారంనుండి తొలగించుటకు వచ్చిన సమస్యలను భగ్నం చేయుటానికి అత్యవసర పరిస్థితి, ఆ తర్వాత 20 అంశాల ఆర్థిక కార్యక్రమం ప్రవేశపెట్టబడిందని కొండ్రవాణాసంస్థ అధ్యక్షులు శ్రీ పి నరసింగరావు గిద్దలూరు కాలేజీలో జరిగిన సభలో ప్రసంగిస్తూ అన్నారు.

కాలేజీకి కరస్పాండెంట్ శ్రీభాస్కరరెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ నరసింగరావు శ్రీమతి ఇందిరాగాంధీ చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

సభలో ఆర్థికమంత్రి శ్రీ పి రంగారెడ్డి ప్రసంగిస్తూ 20 అంశాల ఆర్థిక కార్యక్రమం ప్రకటన అనంతరం విద్యార్థుల్లో క్రమశిక్షణ పెరిగిందని, విద్యార్థులు, అధ్యాపకులు కొన్ని గ్రామాలను దత్తత తీసుకొని అక్కడి సమస్యలు పరిష్కారానికి తోడ్పడాలని అన్నారు.

20 అంశాల ఆర్థిక కార్యక్రమం క్రింద ప్రభుత్వం యిచ్చిన అప్పులు, బంజరు భూములు, ఇళ్ళస్థలాలు పద్ధతిగా యోగం అయ్యేటట్లు చూడాలని విజ్ఞప్తి చేశారు.

కాలేజీకు మంజూరుచేయు గ్రాంట్ల విషయాన్ని ప్రస్తావించి ఇకమీదట మంచి పరిశీలన వచ్చిన కాలేజీలకు మాత్రమే గ్రాంట్లు మంజూరు చేయడం జరుగుతుందని శ్రీరంగారెడ్డి తెలిపారు. (వి. వి)

సర్కారు సంక్షేమ కమిటీ సమావేశం

జనగామ డిసెంబర్ 13

జనగామ తాలూకా స్వర్ణకార సంక్షేమ కమిటి సమావేశం ఇటీవల సాయిక మున్సిఎర్ ఆవరణలో శ్రీ కె పోలు సమారస్వామి అధ్యక్షతన జరిగింది.

సమావేశానికి హనుమకొండ మోత్కూరు, పెద్దపల్లి, కొడకండ, జనగామ తమతుల పండి తలేరు, కాటేపల్లి ఇతర ప్రాంతాలనుండి దాదాపు వెయ్యి మంది హాజరయ్యారు

సమావేశంలో సంక్షేమ కమిటీ సభ్యులు శ్రీ కాసాని నారాయణ (యం యల్ ఏ) శ్రీయుతులు నిలిం బాబు, రాష్ట్ర పనులు అధికారి శ్రీ జి వెంకటేశ్వరరావు రాష్ట్ర స్వర్ణకార సంఘ ప్రధాన కార్యదర్శి వేలూరు వెంకటేశ్వర్లు, జనగామ తాలూకా పర్యటనాధికారి శ్రీనాగభూషణ, తెలంగాణా ప్రాంత స్వర్ణకార్లు సంఘ కార్యదర్శి శ్రీనివాస్ వెంకటేశం మాట్లాడారు.

సర్వోత్సవాల సందర్భంగా సాంస్కృతిక ప్రదర్శనలు

ప్రదేశ్ ప్రజా నాట్య మండలి కార్యవర్గ నిర్ణయం

విజయవాడ, డిసెంబరు 14

భారత కమ్యూనిస్టుపార్టీ స్వర్ణోత్సవాల సందర్భంగా రాష్ట్రమంతటా ప్రజా నాట్య మండలి శాఖలు అభ్యుదయ భావాలను పెంపొందించే సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి కార్యవర్గం నిర్ణయించింది.

కార్యవర్గ సమావేశం అధ్యక్షులు శ్రీ పి. నాగభూషణం అధ్యక్షతన 12 వ తేదీన విజయవాడలో జరిగింది.

కొండల ప్రధాన కార్యదర్శి శ్రీ నల్లూరి వెంకటేశ్వర్లు, కార్యదర్శి శ్రీ మోహన్‌దాస్ గత వాలుగుమాసాల్లో రాష్ట్రంలో జరిగిన కార్యక్రమాలను రాష్ట్రానికి నిర్మాణానికి తీసుకున్న చర్యలను వివరించారు.

ఫిబ్రవరి నుండి రాష్ట్రదినం ప్రదర్శించనున్న "అందరూ బ్రతకాలి" నాటకం ప్రదర్శనలను శ్రీ నాగభూషణం వివరించారు.

వివిధ జిల్లాలనుండి వచ్చిన సభ్యులు తమజిల్లాల్లో నిర్వహించిన, తలపెట్టిన కార్యక్రమాలను తెలియజేశారు.

శ్రీ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి శ్రీ కోంటి గోపాలకృష్ణయ్య ఉపన్యసించారు

సర్పంచ్ హత్య

అనంతపురం, డిసెంబరు 12

అనంతపురం పట్టణానికి ఐదుమైళ్ళ దూరంలో తాటిపర్తి గ్రామ సర్పంచ్ శ్రీకొ రాడ్డెన్నబ్బలనుంచి పొట్టి శ్రీరాములు స్కూల్‌వద్ద భార్యాముల గుండాలచే హత్య చేయబడినారు.

ఈ హత్యకు మూలకారణం తాటిపర్తి గ్రామంలోని దళితులు హరిజనులను పనిచేయరాదని వ్యతిరేకంగా అయిన హరిజనులకు నుద్దేశించి నివ్వడమేనని స్థానికప్రజలు భావిస్తున్నారు.

సౌరశక్తితో విద్యుత్ ఉత్పత్తికి భారతీయ శాస్త్రవేత్తల పథకం

న్యూఢిల్లీ, డిసెంబరు 14

సౌర శక్తినుండి విద్యుత్‌ను ఉత్పత్తి చేయడానికి సంబంధించిన పథకాన్ని ముగ్గురు భారతీయ శాస్త్రవేత్తలు నేడు ప్రతిపాదించారు.

డాలహౌస్ యూనివర్శిటీ "హెలియోహైడ్రో" ప్రాజెక్టు"కు చెందిన డాక్టరు డి. యస్. బందోపాధ్యాయ డాక్టరు కె మాథుర్, డాక్టరు బి. బోస్ సౌర శక్తిని నీటిని ఉపయోగించి విద్యుత్తును ఉత్పత్తిచేసే పథకాన్ని రూపొందించారు.

ఇక్కడ జరుగుతున్న జలవనరులపై ద్వితీయ ప్రపంచ మహాసభలో వారు పై విషయం తెలియచేశారు.

వచ్చేమే డార్జిలింగ్ కొండ్ల సమీపంలోగల కర్ ప్రాంతంలో 25 మెగావాట్ల హెలియో - హైడ్రో ప్రాజెక్టు నెలకొల్పడం సాంకేతికంగాను, ఆర్థికంగానూ అవరణ సాధ్యమని వారు తెలిపారు.

సముద్రంలాంటి ఒక పూహోత్పత్తి రిజర్వాయర్‌నుండి పరో చిన్న రిజర్వాయర్‌లోని నీటిని ప్రవహింపజేయవచ్చు. సూర్యుని వేడిమివల్ల చిన్న రిజర్వాయర్‌లోని నీరు ఆవిరిగామారి నీటిమట్టం పడిపోయేటపుడు ఇలా చేయవచ్చు కొన్ని ప్రాంతాలలో ఈ విధంగా జరిగే నీటి ప్రవాహం గణనీయంగావుంటుంది ఇది విద్యుత్ ఉత్పాదనకు ఉపయోగపడే టర్బైన్‌ను నిర్వహించేందుకు సరిపడుతుంది అని వారు పేర్కొన్నారు.

ఈ పథకం అమలుకు సంబంధించిన పరిశోధనలను కూడా ఈ శాస్త్రవేత్తలు నిర్వహించారు. 12 వేల చదరపు కిలోమీటర్లు గల కర్ ప్రాంతంలో ఈ పథకం అమలుకు అవసరమైన అనేక అంశాలు వున్నవని, సౌరశక్తిని వినియోగించుకునే భారీ పద్ధతికి ఇది ఉపయోగపడుతుందని వారు తెలిపారు

ఈ పథకం క్రింద ఈ ప్రాంతంలో గల 900 చదరపు కిలోమీటర్ల రిజర్వాయరీను 2.200 చదరపు కిలోమీటర్ల రిజర్వాయర్‌గా విస్తృత పరచాలి. కర్ లోయ నుండి ఈ రిజర్వాయర్‌ను పేట చేసేందుకు ఒక ఆనకట్టను నిర్మించాలి తరిజర్వాయరునీటిమట్టం సముద్ర నీటి మట్టంకంటేకొన్ని అడుగుల ఎత్తులోవుండి. పెద్దబలలు వచ్చునపుడు విద్యుత్ ఉత్పాదన బాగా పెరుగుతుంది. సూర్యుని వేడిమివల్ల కూడా పద్ధతి పని చేయగలదు. ఆంధ్రప్రదేశ్ ఎడు ప్రాజెక్టులనూదిరిగానే సుస్థిర విద్యుత్‌సరఫరా ప్రాజెక్టుగా వినియోగించవచ్చు అని వారు తెలిపారు.

ఈ పద్ధతిలో కనీసం 25 మెగావాట్ల మేరకు విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చు అయితే, 50 నుండి 6 మెగావాట్ల వరకు కూడా విద్యుత్ ఉత్పాదనకు అవకాశాలున్నాయి.

25 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన ప్రాజెక్టు నిర్మాణానికి, దాని పంపిణీ ట్రాన్స్‌మిషన్ పద్ధతులకు రు 9 14 కోట్లు ఖర్చవుతుంది సంవత్సరానికి 7 కోట్ల యూనిట్ల విద్యుత్‌ను దీని ద్వారా ఉత్పత్తిచేయవచ్చు.

ఉగాదికి ఫిలిం స్టుడియో

విజయవాడవద్ద ప్రారంభించనున్నట్లు నటుడు శ్రీ కృష్ణ వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, నవంబరు 13

విజయవాడ - గుంటూరులమధ్య ఉగాది నాటికి స్టుడియో నిర్మాణాన్ని ప్రారంభించ నున్నట్లు ప్రముఖ సినీ నటుడు శ్రీ జి. కృష్ణ నేడిక్కడ ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ ఫిలింఫాన్స్ అసోసియేషన్ రజతోత్సవాల రెండవ రోజున శ్రీ కృష్ణ ప్రసంగిస్తూ తాడేపల్లి ఫిలింసిటీ సహకారంతో నిర్మించిన "అల్లూరి సీతారామరాజు" విజయవంతమయింది. అదే దృష్టితో తాను నటించిన "దేవదాసు" ఏదో కారణం వలన విఫలమయింది. తాడేపల్లి సహకారంతో వాటి పంటలను పూర్తి చేశాను. అది విజయాన్ని సాధించనీయకుండా ఉగాది నాటికి ఫిలింసిటీలో మొదలుపెడుతుంది" అని అయన ప్రకటించారు.

రాష్ట్ర హౌసింగ్ సబ్సిడీ మంత్రి శ్రీ బత్తిన శ్రీరామమూర్తి సభకు అధ్యక్షత వహించారు.

తక్కువ బడ్జెట్‌తో విజయవాడ తమిళులు ఉత్తమ సందేశంగల చిత్రాలను నిర్మించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రముఖులు, వలనచిత్ర బొమ్మలు సంయుక్తంగా ఇందుకు కృషి చేయాలన్నారు.

రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి శ్రీ ఎమ్మెలా వెంకట్రావు ప్రసంగిస్తూ మారుతున్న సమాజాన కనుగుణంగా చిత్రాలు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. నటరంగాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. విజయవాడ - గుంటూరు మధ్య స్టూడియో నిర్మించదలచిన కృష్ణకు అభినందించారు.

ప్రముఖ హాస్యనటుడు శ్రీ అల్లు రామలింగయ్య ప్రసంగిస్తూ ప్రేక్షకులకు తాకిడులను ఫిలింఫాన్స్ అసోసియేషన్ వారి లాంటివన్నారు. చిత్రాలకు అవార్డులు యివ్వటాన్ని ప్రస్తావిస్తూ అభ్యుదయ భావాలతో చిత్రాలకు, అందుకు పరిస్థితులు సహకరించిన తేనాను గుర్తించాలన్నారు. అభ్యుదయాన్ని ప్రేరేపించే చిత్రాలకు యివ్వాలన్నారు.

దేశభక్తిని ప్రబోధించే అల్లూరి సీతారామరాజు చిత్రాన్ని నిర్మించిన కృషికు విజయనిర్మలను సభలో వాల్గొన్న వక్తలు అభినందించారు. తారిపురుగు పాలనస్థానం జరిగింది. కృష్ణకు శ్రీ దండ్రులను యీ సందర్భంగా సన్మానించారు.

నేటి ప్రధాన అతిథిగా శ్రీ బెజవాడ గోపాలరెడ్డి వచ్చారు. శ్రీ తుర్లపాటి కుటుంబరావు కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ బయన విరాట్రావు స్వాగతం చెప్పారు.

దీని నిర్మాత శ్రీ జి. హనుమంతరావు, శ్రీ రాఘవ తాంత్రికామా అధినేతలు శ్రీయం శీతారామారావు, శ్రీ జి. రామచంద్రరావు ప్రభృతులు పెద్దకనలంకరించారు.

సభానంతరం శ్రీమతి తుర్లపాటి కృష్ణ కుమారి నృత్య ప్రదర్శన జరిగింది.

ప్రభుత్వ అవార్డులపై మంత్రి విమర్శ

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, డిసెంబరు 13

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అవార్డుల కమిటి ఉత్తమ చిత్రాలను ఎంపిక చేస్తున్న తీరును రాష్ట్ర నాగిరెడ్డి సంక్షేమ మంత్రి శ్రీ బాటం శ్రీరామమూర్తి నేడిక్కడ విమర్శించారు.

ఒక సభలో ఆయన ప్రసంగిస్తూ "మా సంస్కృతి, కుటుంబ నియమం తదితరాలను నిర్మించిన చిత్రాలకు బహుమతులు యివ్వడంలో పొరపాటు ఏమి వున్నదో?" అని ఆయన ప్రశ్నించారు.

ఫిలిం అవార్డు కమిటి చైర్మన్, కమిటి సభ్యులలో ఒకరు అదే పేరు పై వున్నారు.

వరంగల్ జిల్లా స్వాతంత్ర్యయోధుల మహాసభ

వరంగల్ పట్టణంలో

వరంగల్, డిసెంబరు 13

వరంగల్ జిల్లా స్వాతంత్ర్యయోధుల మహాసభ ఇటీవల వరంగల్ పట్టణంలో జరిగిన మహాసభకు ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ టి. హయగ్రీవాచారి అధ్యక్షత వహించారు.

శ్రీ బి. రంగనాయకులు ప్రతినిధులకు స్వాగతం పలికారు. మహాసభకు జిల్లా నలుమూలల నుండి 2 వేలమంది ప్రతినిధులు హాజరయ్యారు.

ఆహ్వానసంఘ కార్యదర్శిగా శ్రీ గోవిందరావు రిపోర్టును ప్రవేశపెట్టారు.

ఈ సభకు వివిధ రాజకీయ పార్టీలవారు హాజరయ్యారు.

సభలో కిమాసాలకు తక్కువ జైలు జీవితం ఉన్నా పెన్షన్ సౌకర్యం కల్గించాలని తీర్మానించారు. (వి. వి.)

మామిళ్ళగూడెం హైస్కూలులో 7 వ క్లాస్ ప్రారంభం

సత్తుపల్లి, డిసెంబరు 13

మమ్మంతల్లా అర్జారావుపేట సమితిలోని మామిళ్ళగూడెం ప్రాథమిక పాఠశాలలో ఇటీవల శ్రీ జలగం ప్రసాదరావు 7 వ తరగతికి వారు బోధనోత్సవం చేయడమైంది. ఈ సందర్భంగా జరిగిన సభకు సర్పంచ్ శ్రీ ఒగ్గు వెంకటేశం అధ్యక్షత వహించగా, సమితి అధ్యక్షులు శ్రీ కె. వెంకట్రావు సభను ప్రారంభించుతూ గ్రామస్థులు బక్కగ్రామాలకు ఇల్లిఘోషిరి ముఖ్య అతిథిగా వాల్గొన్న శ్రీ జలగం ప్రసాదు మాట్లాడుచూ 20 సూత్రములు ఆర్థిక కార్యక్రమమును యువకులు అర్థం చేసుకొని బలపర్చాలనియు ముఖ్యంగా కూడా బక్కగ్రామాభివృద్ధికి కృషి చేయవలసిందిగా కోరిరి. సమితి విద్యా స్థాయిరాధికారి శ్రీ డి. వెంకటేశ్వరరావు వందన సమర్పణతో సభ ముగిసింది (వి. వి)

రైతులకు పాస్ బుక్కులకై తక్షణ చర్యలు: పార్లమెంటు సభ్యులు శ్రీ ఈశ్వరరెడ్డి డిమాండ్

కడప, డిసెంబరు 13

20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలు సమీక్ష సమావేశంలో పార్లమెంట్ సభ్యులు శ్రీ పై. ఈశ్వరరెడ్డి ప్రసంగిస్తూ రైతులకు పాస్ బుక్కులు యివ్వడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

శ్రీ ఈశ్వరరెడ్డి ప్రసంగిస్తూ యిలా అన్నారు.

"తాతీయాదాయంలో దాదాపు సగం వరకు సమకూర్చుతున్న రైతాంగానికి తమకున్న భూమి విస్తీర్ణమెంత, వాటి కున్న సర్వే నెంబర్లు యేమిటో, వాటిలోని నెమ్ములు యెంతో ప్రభుత్వం యింతవరకు అధికారయుతమైన వివరాలు వారి కందజేయకుండా పోవడం చాల విచారకరం. ఆంధ్రప్రదేశ్‌లో ప్రదేశ్ రైతుసంఘం, ప్రజాస్వామికశక్తులు అసెంబ్లీలోనూ వెలుపలా బాధపడాలంగా అందోళనచేసిన ఎలితంగా, ప్రదేశ్ ప్రభుత్వం పై వివరాలతో కూడిన పట్టాదారు పుస్తకాలు ఎతి ఒక్క రైతుకు తప్పనిసరిగా యిస్తామని వాగ్దానం చేసింది. అందు కనుగుణంగా పట్టాదారుపుస్తకాలు అచ్చువేయడం మొదలయింది. ఇది జరగ సుమారు 7 లేక 8 సంవత్సరాలైంది. దాదాపు మూడు వంతుల గ్రామాలకు సందర్శించిన పాసుబుక్కులలో పైవివరాలు పొందుపరచనూ లేదు. రైతులకు పాసు బుక్కులు అందచేయనూ లేదు. ఈ పరిస్థితికి కారణం గ్రామ కరణాల వ్యతిరేకత. జిల్లా అధికారుల అలసత్వం, ఈగానుబుక్కులు రైతుల కిప్పకుండిపోవడం, క్రయవిక్రయాలు సర్వర్యాలను అప్పులకు దరఖాస్తులు పెట్టుకొను సందర్భంలోగాని, సర్వే నెంబర్లు అవసరమైనప్పుడు కాయితాలు ఎట్టాలో తనవంతు భూమెంత అంగుళమయ్య ఎన్నయింత కిట్టాలనే సందర్భంలో కాని, విద్యలు కావలెనంటే రైతులు కరణాలతో సరకయాతనలు ప్రత్యక్షంగా చూడాల్సిందేకాక వర్ణించ నాధ్యంకాదు. కనీసం యీ అత్యవసర పరిస్థితి కాలంనైనా రైతాంగాన్ని కరణాల కబంధ హస్తాలనుండి విముక్తి జేసేందుకై పాసుబుక్కులు వెంటనే పంపకంచేసే చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టరు శ్రీ పి. యల్. సంజీవరెడ్డి వారి బుక్కుల పంపకంయొక్క అవసరాన్ని అంగీకరిస్తూ, ఒక కాలపరిమితిని నిర్ణయించి అప్రమత్తులవుతామని హామీ యిచ్చారు. జిల్లా రెవిన్యూ ఆఫీసరికి చెప్పారు.

వారు బుక్కులు లేకపోవడంవల్ల రైతాంగం అనుభవిస్తున్న ఈ దుస్థితికి తమ వారు చెప్పించే మాట శిస్తులు వరి మైన రసీదులకూడా నోచుకోని దుర్గతికి గురించి కూడా శ్రీ ఈశ్వరరెడ్డి పై సమావేశాల్లోనే అతికాలం దృష్టిక తీసుకొని వచ్చారు.

ఈ విషయంలోకూడా సకల వివరాలతో కూడిన 13 వ నెంబరు అడ్డు పారంపైన పన్ను రశీదు గ్రామాధికారి సంతకంచేసి యిచ్చేలాగు ఉత్తర్వులిస్తామని కలెక్టరు, అర్. డి. ఓ. హామీ యిచ్చారు.

2,829 ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ

కడప, డిసెంబరు 13

ఆంధ్రప్రదేశ్ అవతరణ, అంతర్జాతీయ మహిళా సంవత్సరం పంచాయతీరాజ్ రజతోత్సవాలను నవంబరు నెలలో పిల్లర్ జాలూకాలో అన్ని గ్రామాలలో జరిగాయి.

పంచాయతీరాజ్ వారోత్సవాల సందర్భంగా నవంబరు 14 వ తేదీ నుండి 19 వ తేదీవరకు 20 అంశాల కార్యక్రమాన్ని పురస్కరించుతూ ప్రదర్శనలు, బహిరంగసభలు జరిపారు.

ఈ సందర్భంలో హరిజన గిరిజనులకు 2,829 ఇండ్ల స్థలాలకు 137 ఎకరాల భూమికి పట్టాలు పంచారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఓబుల్‌రెడ్డి పొంటిమిట్ట గ్రామంలోని శ్రీ కోదండరామస్వామి దేవాలయాన్ని సందర్శించిన అనంతరం పాలాగాడ్ హరిజనవాడకు వచ్చి వీధి దీపాలకు ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా జాలూకాలోని పదుగ్రామ పంచాయతీలలో నూటికి నూరుశాతం పన్నులను వసూలు చేశారు.

సమితి స్థాయిలో ఉపాధ్యాయుల అధ్యక్షత విద్యా సమస్యలపై సెమినార్‌ను నిర్వహించారు.

కడపజిల్లా వార్తలు

ఎర్రగుంట్ల సిమెంట్ ఫ్యాక్టరీకి స్థలసేకరణ

కడప, డిసెంబరు 13

కడపజిల్లా ఎర్రగుంట్లలో సిమెంట ఫ్యాక్టరీ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని రెండు వారాలలోగా సిమెంటు కార్పొరేషన్‌కు అందచేయడం జరుగుతుందని యిటీవల జిల్లా కలెక్టర్ శ్రీ పి. ఎల్. సంజీవరెడ్డి తెలిపారు.

కలెక్టరు శ్రీ సంజీవరెడ్డి ఇటీవల యీ సమస్యపై సిమెంటు కార్పొరేషన్ అధికారులతో చర్చలు జరిపిన అనంతరం పై విషయం తెలిపారు.

స్థలం స్వాధీనం చేసుకోగానే సిమెంటు కార్పొరేషన్ తన పనిని ప్రారంభించడానికి అంగీకరించింది.

త్వరలో మైదుకూరు పాలప్రాజెక్టు విస్తరణ

కడపజిల్లా మైదుకూరు పాలప్రాజెక్టు దైనిక ఉత్పాదకశక్తిని 7 వేల లీటర్ల నుంచి 30 వేల లీటర్లకు త్వరలో పెంచడం జరుగుతుంది.

పాల ప్రాజెక్టుకు వస్తున్న పాల పరిమాణం పెరిగిపోతున్న దృష్ట్యా పైగా దగా నిర్ణయించారు.

ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీ వి. వి. రత్నం యిటీవల మైదుకూరు పాల ప్రాజెక్టును సందర్శించారు.

సర్పంచ్ వితరణ

గర్భనిరోధక శస్త్ర చికిత్స చేసుకున్న షెడ్యూల్ కులాల, జాతులకు చెందిన ప్రతి స్త్రీకి పురుషునికి తలకొక రు. 25 రూపాయలు ఇవ్వడానికి తాళ్ళపొనాయునివారి పల్లెలో శ్రీ పుల్లారెడ్డి నిర్ణయించారు.

అందరేవన్ చేసుకునే స్త్రీ పురుషులకు ప్రత్యేకం యిచ్చే మొత్తానికి ఇది అదనం.

విద్యార్థినుల ప్రతిభ

ఇక్కడి శ్రీ ఎఱ్ఱప్ప కళాశాలకు చెందిన 313 మంది విద్యార్థినులు 1976లో పెళ్ళి చేసుకోబోమని ప్రతిజ్ఞ పూనారు.

నిర్ణయించబడిన కొందరి వివాహాలను వాయిదా వేశారు. జిల్లా కలెక్టర్ హాజరైన బహిరంగ సభలో ప్రసంగిస్తూ విద్యార్థినులు పై విధంగా ప్రతిజ్ఞ చేశారు.

రాజంపేట జాలూకాలోని పూతలవారి పల్లెలో 1975 లో జననాలే సంభవించ లేదన్నారు.

మిగులుభూమి నష్టపరిహారం విరాళంగా ప్రకటన

భూసంస్కరణల చట్టంక్రింద తమ మిగులుభూములకు అర్హంచే మొత్తం నష్టపరిహారాన్ని రాజంపేటలో కొత్తగా ప్రారంభించబోయే డిగ్రీ కాలేజీకి విరాళంగా ఇస్తామని రాజంపేట సమితి అధ్యక్షులు శ్రీ కె. మదారెడ్డి, అయన సతీమణి ప్రభావతమ్మ ఇటీవల ప్రకటించారు.

జాళ్ళవారిపల్లెలో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ వారు పై విధంగా ప్రకటించారు.

అదే సందర్భంలో రాష్ట్ర గవర్నర్ శ్రీ ఓబుల్‌రెడ్డి చేసిన విజ్ఞప్తి మేరకు వారు అవగాహన ప్రకటించారు.

శ్రీ మదారెడ్డి, శ్రీమతి ప్రభావతమ్మలకు చెందిన సుమారు 80 ఎకరాల భూమిని మిగులుభూముగా ప్రకటించడం జరగవచ్చునని కడపజిల్లా పబ్లిక్ రిలేషన్స్ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

కడపజిల్లాలో నీటి సరఫరా

ఆర్.డి.ఓ ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 13

కడపజిల్లాలో కర్నూలు - కడప కాల్వల క్రింద వచ్చే మూడాంతం మంది మూడుమడి నీరుసరఫరా చేయబడుతాయని జిల్లా రెవిన్యూ అధికారి నెడిక్కడ ఒక ప్రకటనలో తెలిపారు.

ఆయన జిల్లాలో చేర్చబడిపోయిన మెట్ట భూములు, రెండుపంటలు ఎండే మగాణి భూములకు మూడుమడి నీరు సరఫరా చేయబడుతుందని ఆ ప్రకటన తెలిపింది.

మెట్ట పంటలకు భారీ నష్టం

నెల్లూరు, కడప జిల్లాలలో వేరుశనగ వంటి మెట్టపైర్లు ఇటీవల భారీ వర్షాలవల్ల పూర్తిగా నష్టపోవడంతో కేవలం 10 శాతం పరిహారం మాత్రం రావటంలేదని తెలుస్తున్నది.

ఇప్పుడు మళ్ళీ పంటలు వేయటానికి విత్తనాలు లేని పరిస్థితి ఏర్పడింది. చిత్తూరు జిల్లాలో కొన్నిగ్రామాలలో విత్తనాలు పుట్టాయని తెలిసి రైతులు ఎన్నో రెట్లు డబ్బు పెట్టి ఆ విత్తనాలు తెప్పించుకున్నారు. కడప జిల్లాలో పరిస్థితి మరి దారుణంగా వున్నదని తెలుస్తున్నది. నెల్లూరు జిల్లాలో పొగాకు పంట పూర్తిగా దెబ్బతిని పోయింది. ఒక పైపుతెగుళ్ళు, రెండో పైపు వర్షాలతో ముఖ్యంగా మెట్ట ప్రాంతాలలో చాలా నష్టం ఏర్పడింది.

అయితే నెల్లూరు జిల్లాలో వరిపంటకు మాత్రం ఎలాటి నష్టం జరగలేదు. కాని ప్రభుత్వం నిర్ణయించిన ధరలు మాత్రం రైతులు అంగీకరించలేదని తెలుస్తున్నది. (వి.వి)

తాడిపత్రిలో సంతాప సభ

అనంతపురం, డిసెంబరు 13

అనంతపురంజిల్లా తాడిపత్రి తాలూకా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత వి. అదినారాయణ రెడ్డి మృతి సందర్భంగా సంతాపసభ చుక్కలూరు గ్రామంలో జరిగింది.

శ్రీ రెడ్డి సమాధిపై తాలూకా నాయకులు పార్టీ పతాకం పుష్పగుచ్ఛాలు పుంచి శ్రద్ధాంజలి ఘటించారు.

మధ్యాహ్నం తాడిపత్రి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వి. నాగన్న అధ్యక్షతన సమావేశం జరిగింది.

సమావేశంలో రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ వి. కె. అదినారాయణరెడ్డి కీర్తిశేషులు రెడ్డి కమ్యూనిస్టుపార్టీ నిర్మాణం కొరకు చేసిన త్యాగాలను, వి. డి. వి. పోరాటాలను గురించి వివరించారు.

అనంతరం జిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ వి. వెంగమనాయుడు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టుపార్టీ 10 వ మహాసభ ఇటీవల పిలుపు 50 వ వార్షికోత్సవం సందర్భంగా తీసుకోవలసిన కార్యక్రమం గురించి ఈ తాలూకాలో వున్న పార్టీ సభ్యులు, సానుభూతిపరులు కలసి నెరవేర్చవలసిన విషయాల గురించి వివరించారు.

చుక్కలూరులో పార్టీ ఆఫీసుకు ప్రారంభోత్సవం

చుక్కలూరు గ్రామంలో పార్టీ ఆఫీసును ప్రారంభించారు.

తొలత శ్రీ వి. కె. అదినారాయణరెడ్డి (రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు) పార్టీ జెండాను ఆవిష్కరించారు. తదనంతరం గ్రామంలో ఊరేగింపు జరిగింది.

రాత్రి జరిగిన బహిరంగసభకు తాలూకా సమితి నాయకులు వి. పుల్లారెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ వి. కె. అదినారాయణరెడ్డి ప్రసంగిస్తూ, నేటి అంతర్జాతీయ జాతీయ, రాజకీయ పరిస్థితులను, ఫాసిస్టుశక్తుల ప్రమాదం గురించి దానిని ఎదుర్కొనవలసిన మార్గాలను వివరించారు.

సభలో శ్రీయుతులు వి. కె. ఎఱ్ఱప్ప, చేముళపాడు గ్రామ సర్పంచ్ శ్రీ వి. కె. వెంకటరామిరెడ్డి, పి. వెంగమ నాయుడు ఉపన్యసించారు.

వ్యవసాయ కార్మిక సంఘం తరపున యువకుడు, విద్యార్థి సంఘాల తరపున నాయకులకు పూలమాలలు వేశారు.

ఐదేళ్ళనాడు పునాదిరాయిపడ్డా అసంపూర్తిగావున్న హౌసింగ్‌కాలనీ

సర్వాపురం డిసెంబర్ 13

పశ్చిమ గోదావరిజిల్లా సర్వాపురం తాలూకా చేముల దీవి శివారు చినమైల వానిలంకలో 50 ఇళ్ళు, 100 కుటుంబాల వారికి కాలనీ కట్టడానికి 1970 లో శంకుస్థాపన జరిగింది. కోస్తాతీరాలలోని అన్నివర్గాల క్షేత్రియులకు ఇది ఏర్పాటు చేయబడింది.

100 కుటుంబాలవారికి రు. 30 వేల రూపాయలు అన్నవారికు సొమ్ము దానికి ఖర్చు చేయబడింది. జిల్లా కలెక్టరు, తహసీల్దారు పరంగా ఇచ్చిన డబ్బు ఖర్చు జరుగబడింది. 2 సం॥ అ పాటు ఈ కుటీరాలు నిర్మించారు.

అయితే ఇంతవరకు ఈ కాలనీ పూర్తికాక పోవడంవలన అందోళన చెందుతున్నారు.

ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ నాయకుడు కార్యదర్శి, శాసనమండలి సభ్యులు అయిన శ్రీ కోండ్రు సుబ్బారావు డిసెంబరు 11 వ తేదీన ఈ ప్రాంతాన్ని సందర్శించారు.

ఈ కాలనీ ఫర్ అర్ పైక్లాస్ స్కీము క్రింద మంజూరు కాబడింది. గ్రామ సర్పంచ్ శ్రీ కోండేటి కృష్ణ నిర్మాణ బాధ్యత వహించారు.

గిరిజనులపై భూస్వాముల దౌర్జన్యాలు

అనంతగిరి, డిసెంబరు 13

అనంతగిరి గ్రామంలోని వ్యవసాయ గిరిజనులు కూలిరేట్లు పెంచాలని అడిగిన నేరానికిగాను ఆ గ్రామ భూస్వాములైన కుడితిపూడి సాంబశివరావు పూర్ణచంద్రరావు బండి కన్నయ్యలు వారిపై అమానుష చర్యలకు ఒడిగట్టారు.

ఇది అన్యాయమని నిరాకరించడానికి వెళ్ళిన కమ్యూనిస్టుపార్టీ కార్యకర్త శ్రీ అనంతరాములును ఆ భూస్వామి నాలుగు బండబూతులు తిడుతూ హింసా చర్యలకు పూనుకున్నారు.

వీరి యీ దురాగత చర్యలను అరికట్టాలని యువజన సమాఖ్య తరపున శ్రీయుతులు యస్. శేషయ్య, ఆర్. సూర్యనారాయణ, జి. వెంకటేశ్వరరావులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ముదివర్తి భూస్వామి కుట్ర

హరిజనుల భూముల కైంకర్యానికై

కోవూరు, డిసెంబరు 13

నెల్లూరుజిల్లా, కోవూరు తాలూకాలోని ముదివర్తి గ్రామ హరిజనులకు దక్కవలసి వున్న భూములను దక్కకుండా కైంకర్యం చేయాలని గ్రామభూస్వామి శ్రీరేవాలనుండిరామిరెడ్డి కుట్రలు పన్నుతున్నాడని కోవూరు తాలూకా రైతుసంఘ సహాయ కార్యదర్శి శ్రీ తిక్కవరపు గోపాలరెడ్డి, జిల్లా రైతు సంఘ సహాయ కార్యదర్శి శ్రీ గునుపాటి రామచంద్రయ్యలు యిటీవల ఇక్కడి జాహాళీదారుకు వివరించారు.

ఈ గ్రామ హరిజనులు మూడుమాసాల క్రితం ఐదారు భూములకు ఎట్టాలివ్వాలని కోరుతూ జాహాళీదారుకు దరఖాస్తులు పెట్టుకున్నారు.

తత్ఫలితంగా ఆ భూస్వామి వారు అనుభవించాలనుకుంటున్న భూములను కైంకర్యం చేయడానికి తన పేద్దగాండ్ల పేరిన పట్టాలు తెప్పించాలని కుట్రలు పన్నుతున్నాడు.

అందువల్ల, ఈ విషయంపై సత్వర చర్యలు తీసుకుంటూ భూస్వాము కుట్రలు నరికట్టాలని, వెంటనే హరిజనులకు న్యాయం కలుగచేయాలని తహశీల్దారుకు వారు విజ్ఞప్తి చేశారు.

పరిశీలించి న్యాయం కలుగచేస్తానని తహశీల్దార్ హామీ యిచ్చారు. (వి.వి.)

యువజనులచే హరిజనవాడకు రహదారి నిర్మాణం

సూర్యాపేట డిసెంబరు 13

ఇటీవల సూర్యాపేట తాలూకా పాతర్లపహాడ్ గ్రామంలో సూర్యాపేటపంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ యం. శీతారామయ్య యువజన శిబిరాన్ని ప్రారంభించారు.

ఈ శిబిరాన్ని ప్రారంభిస్తూ యువజనులు గ్రామ సమస్యలను పరిష్కరించుటకు అవిరామంగా కృషి చేయాలన్నారు. రు. 2000లు విలువచేసే అప్రోచ్‌రోడ్డును హరిజనవాడకు యువజనులు నిర్మించారు. (వి. వి.)

అనకాపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఎన్నికలు

అనకాపల్లి డిసెంబరు 7

ఇటీవల అనకాపల్లి మునిసిపల్ వర్కర్స్ యూనియన్ జనరల్‌బాడి సమావేశం శ్రీ సి. ఆర్. వల్లభన్ అధ్యక్షతన జరిగింది

సమావేశంలో సంఘానికి నూతన కార్యవర్గంగా శ్రీయుతులు సి. ఆర్. వల్లభన్ అధ్యక్షులుగా, పొట్లూరు చినసత్యం ఉపాధ్యక్షులుగా సింగంపల్లి సత్యారావు కార్యదర్శిగా, నిమ్మకాయల పెద్ద అప్పారావు సహాయకార్యదర్శిగా, జరగడుగుల బాబూరావు కోశాధికారిగా మరో 16 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు.

తాడేపల్లి సమితి సర్వసభ్య సమావేశం

తాడేపల్లి, డిసెంబరు 13

తాడేపల్లి సమితి సర్వసభ్య సమావేశం ఈనెల 7వ తేదీన శ్రీ దామోదరి ప్రసాద్ అధ్యక్షతన జరిగింది.

సమావేశంలో శ్రీ దత్తగిరి, గోర్కీ రచనా రీతులపై ప్రసంగించారు.

అరసం కార్యక్రమంతో సంబంధించిన తర్కాలు శ్రీయుతులు వి. ప్రకాశ్, మోహన్, రంగప్ప భాషా ప్రభృతులు వాల్గొన్నారు.

చెన్నూరులో టెలిఫోన్ ఎక్స్ఛేంజి ఆఫీసు ప్రారంభం

చెన్నూరు, డిసెంబర్ 13

నెల్లూరు జిల్లా గూడూరు సమీపంలోని చెన్నూరు గ్రామంలో ఇటీవల శ్రీ ఎడురు మల్లి కార్జున రెడ్డి(యం పి.)చే నూతనంగా ఏర్పాటు చేసిన టెలిఫోన్ ఎక్స్ఛేంజి ప్రారంభోత్సవం జరిగింది (వి. వి)

యస్.సి.సి. 27వ వార్షికోత్సవాలు

కడప డిసెంబర్ 12

"యువతరమే జాతీయ సంపద" అని జిల్లాకలెక్టర్ శ్రీ పి. యల్. సంజీవరెడ్డి యస్. సి. సి. 29 వ బెటాలియన్ 27 వ వార్షికోత్సవాలను ప్రారంభిస్తూ అన్నారు.

క్రమబద్ధమైన సైనిక శిక్షణలో పాల్గొంటూ యస్. సి. సి. క్యాడెట్స్ క్రమశిక్షణా యుతంగా మూ విధులను అనుగుణంగా నూ ఉండాలని తెలిపారు. అంతర్జాతీయ మహిళా సంవత్సరం సందర్భంగా మహిళా యస్. సి. సి బెటాలియన్ త్వరలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. పట్టణములోనూ, చుట్టుపట్ల ప్రాంతాలలోనూ యస్. సి. సి. క్యాడెట్‌లు మురికివాడల పారిశుద్ధ్య కార్యక్రమాన్ని చేపట్టాల్సిందిగా అయన ఉద్బోధించారు.

ఈ సందర్భంగా భారత ప్రధాని, రాష్ట్ర పతి పంపిన సందేశాల్ని లెఫ్టినెంట్ కర్నల్ మూర్తి చదివారు.

తదనంతరం జిల్లా కలెక్టరు యస్. సి. సి. కాడెట్‌లు గౌరవవందనం స్వీకరించారు.

అనంతరం శ్రీ సబ్‌జాన్ (రెండవ లిప్టినెంట్ యస్. సి. సి ప్రదుల్ల కళాశాల వందన సమర్పణ చేశారు.

అనంతపురం అరసం సమావేశం

అనంతపురం, డిసెంబరు 13

పట్టణ అభ్యుదయ రచయితల సంఘ సమావేశం ఈనెల 7వ తేదీన శ్రీ దామోదరి ప్రసాద్ అధ్యక్షతన జరిగింది.

సమావేశంలో శ్రీ దత్తగిరి, గోర్కీ రచనా రీతులపై ప్రసంగించారు.

అరసం కార్యక్రమంతో సంబంధించిన తర్కాలు శ్రీయుతులు వి. ప్రకాశ్, మోహన్, రంగప్ప భాషా ప్రభృతులు వాల్గొన్నారు.

సభలు-సమావేశాలు

శ్రీకాకుళంజిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం శ్రీకాకుళంలో ఈనెల 15, 16 తేదీలలో జరుగుతుంది

సమావేశం 15 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతుంది.

సమావేశానికి రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ పై. విజయకుమార్ హాజరవుతారు

కంకిపాడు బ్రాంచ్ కమ్యూనిస్టు సమితి సమావేశం ఈ నెల 15 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు కంకిపాడు పార్టీ ఆఫీసులో ప్రారంభమవుతుంది

భారత కమ్యూనిస్టుపార్టి వ్యవస్థాపక సందర్భంగా యీ నెల 18 న ఒంగోలు తాలూకా అమ్మనబ్రోలులో జరిగే బహిరంగసభలో శ్రీయుతులు ఈడుగంటి నాగేశ్వరరావు, నల్లూరి వెంకటేశ్వర్లు ప్రసంగిస్తారు.

గుజరాత్ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకుడి హత్య

కొన్నిచోట్ల పోలింగ్ కురాకుండా హరిజనులకు ఆటంకాలు

అహ్మదాబాద్ డిసెంబర్ 1

గుజరాత్ పంచాయతీ ఎన్నికలకు పోలింగ్ సందర్భంగా నేడు నాలయిసగర్ పంచాయతీ అధ్యక్షులు, ప్రముఖ కాంగ్రెసువాది అయిన ఇంద్రాభాయ్ పటేల్ యిద్దరు గుర్తు తెలియని వ్యక్తులు కాల్చి చంపారు.

అయనను ఖాళీయా ఆస్పత్రిలో చేర్చగా అక్కడి గాయాలతో ప్రాణాలు వదిలారు. ఆ వార్తలతో కాల్పులు జరిపి దుండగు లిద్దరూ గుంపులో కలిసిపోయి తప్పించుకున్నారు. ఖురేషీ పోటీచేయడం లేదనీ ఖాళీయా తాలూకాలో కాంగ్రెసు అభ్యర్థులందరి ప్రచారం నిర్బంధిస్తున్నారు.

దాడి వార్త తెలిసిన వెంటనే జామ్‌నగర్ డి. ఎస్. పి. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ షా హుటాహుటిగా సంఘటన వెళ్ళారు

పోలింగ్ సందర్భంగా మరికొన్ని ప్రాంతాల్లో కన్నుదుప్పుకోవడం జరిగింది. మిగతా ప్రాంతాల్లో పోలింగ్ శాంతియుతంగా సాగినట్లు ఇక్కడి పోలీసు కేంద్ర కార్యాలయం తెలిపింది.

రాజకీయ హత్య

"ఇది రాజకీయ హత్య" అని ఆరోపిస్తూ రీతి చెందిన కాంగ్రెసు నాయకులన్నారు. తానెవరో చెప్పేందుకు అయిన నిరాకరించారు.

మిసా చట్టం కింద కలకత్తాలో వినక్కు వెళ్ళి ఈ మధ్యనే బెయిల్‌పై విడుదల అయిన కొన్ని సంఘ వ్యతిరేకశక్తులు ఈ హత్య వెనుక ఉండి ఉంటారని కంకెనీ కాయితీగల ప్రజాసేవముడైన మరేడితో వారిన్నారూ ఎదేమి కాదు అన్నారు.

కాంగ్రెసు అభ్యర్థులపై కొన్ని ప్రాంతాల్లో దాడులు జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయని పి. సి. సి. అధ్యక్షులు శ్రీ హితేంద్ర దేశాయ్ పేర్కొన్నారు.

రైతాజిల్లా నడియాడ్ గ్రామంలో హరిజనులు యితర మైనారిటీలను పోలింగ్‌కు వెళ్ళనీయకుండా అడ్డుకొన్నారని వారు వార్తలు అందినట్లు దేశాయ్ తెలిపారు.

సూరత్‌జిల్లా ఉధాన పంచాయతీలో కాంగ్రెసు అభ్యర్థి శాంతిలాల్ గోవిందజీని సబ్ ఇన్‌స్పెక్టరు రిచర్డ్‌వర్మా పోలీసు పరిధిని ఉపసంహరించుకోవడం ఎత్తంపై సంతకం చేయించుకున్నారని చెప్పారు. అయితే బుధవారం జరిగే పోటీలో అయిన కొనసాగుతారన్నారు.

కారు దగ్ధం

కాంగ్రెసు నాయకుడి కారును నిన్న దుండగులు దగ్ధం చేశారని అయిన తెలిపారు.

మొద

అంగోలాలో జోక్యాన్ని మరుగుపరిచే అమెరికా అధికారుల యత్నాలు

—టాస్ వార్తా సంస్థ విమర్శ

మాస్కో, డిసెంబరు 14

నూతనంగా స్వాతంత్ర్యం పొందిన అంగోలా వ్యవహారాల్లో సోవియట్ యూనియన్ జోక్యం చేసుకుంటున్నదంటూ అరోపణలు చేస్తూ అమెరికా పాత్రను మరుగుపరిచేందుకు ఉన్నతాధికారులు ప్రయత్నిస్తున్నారని సోవియట్ యూనియన్ విమర్శించింది.

వాషింగ్టన్ నుండి వాస్తవ వార్తాసంస్థ పంపిన వార్తను ప్రావ్దా పత్రిక ప్రచురించింది.

పీకింగ్‌లోని సోవియట్ యూనియన్ ఎంబసీ, ఎ యూనిటీకు తోడ్పాటు నివ్వటం ద్వారా అంగోలా వ్యవహారాల్లో అమెరికా జోక్యం చేసుకుంటున్నదని తెలియచేసే వాస్తవాలను అమెరికా పత్రికలు ప్రకటిస్తున్నాయి.

ఈ వాస్తవాలన్నిట్నీ సోవియట్ యూనియన్ జోక్యం చేసుకుంటున్నదని ఏదో ఏదో అరోపణలు చేసే ప్రకటనలు అమెరికా జోక్యాన్ని మరుగుపరిచేందుకు ఉద్దేశింపబడ్డాయని ఎవరైనా నిర్ధారణకు రావచ్చును.

అమెరికన్లు అంగోలాలో పోరాడుతున్నారని, సోవియట్ రహస్య కార్యకలాపాల విషయాలను చదువుతున్నారని అమెరికా పత్రికా వార్తలను బట్టి ఉటంకించింది.

ప్రభుత్వ ఆధ్వర్యంలో యూనియన్ ఫర్ పోరాడేందుకు ఎ యూనిటా, యుఎ యఫ్ యుఎ అనే అమెరికా యిప్పటికి 600 లక్షల డాలర్లను సమకూర్చింది. అంగోలాకు అమెరికా నుండి అయిదారు సరఫరా యిటీవల కాలంలో బాగా పెరిగింది" అని టాస్ తెలిపింది.

కీసింగర్ బెదిరింపులు

అంగోలాలో యుఎ పి యుఎ ఎ పూర్తి అధికారాన్ని సాధించకుండా నిరోధించేందుకు అమెరికా ప్రయత్నిస్తున్నదని అమెరికా విదేశాంగమంత్రి హెన్రీ కీసింగర్ బహిర్గతంగా హెచ్చరించారు.

అంగోలా పోరాటానికి "తక్షణ పరిష్కారం" సాధించబడకపోతే అమెరికా జోక్యం కొనసాగుతుందన్నారు.

నాటో కూటమి సమావేశంలో మాట్లాడుతూ ఈ విధంగా అయనన్నారు.

పలువురు ప్రముఖులకు గౌరవ పట్టాలు

ఆంధ్రా యూనివర్శిటీ స్నాతకోత్సవంలో

వాల్తేరు, డిసెంబరు 13

ఆంధ్రా యూనివర్శిటీ స్నాతకోత్సవం సందర్భంగా నేడు పలువురు ప్రముఖులను సన్మానించడం జరిగింది.

సన్మానింపబడిన వారిలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రొ. నూరుల్ హసన్, నోబెల్ బహుమతి గ్రహీత డా॥ గోవింద్ ఖురానా, ఉస్మానియా యూనివర్శిటీ వైస్‌చాన్సలర్ శ్రీ వి. జగన్మోహన్ రెడ్డి ప్రముఖ రచయిత, సినీతారా శ్రీమతి వి. కనకమహాలక్ష్మి, ప్రముఖ వైద్య నిపుణులు డా॥ వి. వి. రావు మొదలైన వారున్నారు.

శ్రీ హసన్‌కు, శ్రీ జగన్మోహన్‌రెడ్డికి పట్టాలు అందాయి.

డా॥ హెర్డేకర్, డా॥ బొలుకు పట్టాన శాస్త్రంలో గౌరవపట్టాలు అందాయి. డా॥ హెర్డేకర్‌కు పరిశోధన అభివృద్ధి పురస్కారం అందజేయడం జరిగింది.

శ్రీమతి కనకమహాలక్ష్మి, ప్రఖ్యాత ఇతిహాస పరిశోధకుడు డా॥ నేలటూరి వెంకటరమణయ్యకు, శ్రీ పాతూరి నాగభూషణంకు కళా ప్రపూర్ణ బిరుదులను అందజేశారు.

ప్రముఖ నవలా రచయిత శ్రీ గుడిపాటి వెంకటచలంకు, శ్రీ టి. శివశంకరస్వామికి పరోక్షంలో కళా ప్రపూర్ణ బిరుదులను ప్రదానం చేశారు.

యూనివర్శిటీ వైస్ చాన్సలర్ శ్రీ ఎం. ఆర్. అప్పారావు ఈ సందర్భంలో వివిధ రంగాలలో సమస్యలను ఎదుర్కొంటూ ఆంధ్ర యూనివర్శిటీ జాతీయోద్యమంలో అధ్యాపక ఇంజనీరింగ్ రంగంలో ఒక పథకాన్ని రూపొందించినట్లు తెలిపారు.

యు. జి. సి. ప్రోత్సాహంతో రివర్ వ్యాలీ యూనివర్శిటీ ప్రముఖ ప్రొఫెసర్ పి. హోమ్సు ఇక్కడ యూనివర్శిటీ సివిల్ ఇంజనీరింగ్ బ్రాంచి కెమిస్ట్రీ విభాగాలకు చెందిన నిర్మాణంతో ఉన్నవారిని అయన తెలియచేశారు.

ఇ. జనీరింగ్ కాలేజీలో ఇదు ఎలక్ట్రానిక్ ఇన్‌స్ట్రుమెంటేషన్ కోర్సు త్వరలో ప్రారంభం జరుగుతుందని మరియు అయన తెల్పారు.

పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులకు ప్రొఫెసర్ కొన్నులు మతిమీరిన రద్దీని నివారించుటకు వీలుగా విద్యా కమిషన్ సిఫారసుల మేరకు గ్రాడ్యుయేట్ స్థాయి క్రింది కోర్సులకు ప్రవేశాలను నిరోధించడం జరిగిందని తెల్పారు.

యూనివర్శిటీ అర్థిక పరిస్థితి పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వం నుండి రు. 1.3 కోట్లు విడుదల కావాల్సి వుందని, అదే ముప్పు పెండనే కేడర్ల కారణాలతో యూనివర్శిటీ ఆర్థికమైన భారాన్ని మోయాల్సివస్తుందని అయన తెలిపారు.

బ్యాంకులు: రుణాలు

(1వ పేజీ తరువాయి)

చేయాల్సివస్తున్నది

దిబ్బుకలను బ్యాంకులవద్దకు వెళ్ళిన మహిళలను "మీకు మార్కెటు అనుభవం లేదు" మా దిబ్బుకు గ్యారంటీ చేయం అనివచ్చంగా ఎందుకు ఇబ్బంది పడుతున్నారని బ్యాంకు మేనేజరు సలహాలు ఇస్తున్నారని తెలిపారు.

మహిళా సహకార అర్థిక సంస్థ అధికారులవద్దకు వెళ్ళితే, దిబ్బు మంజూరు చేసినాం, ముఖ్యమంత్రితో కార్యాలయ అందచేశాం. ఇక మీరేం సంబంధం లేదన్నట్టుగా ప్రవర్తిస్తున్నారని ఒక మహిళ తెలియచేసింది.

ఎంతో ఉత్సాహంతో ముందుకు వచ్చిన మహిళలందరు బ్యాంకు మేనేజర్లు, మహిళా అర్థికసంస్థ అధికారుల వర్తనపట్ల నిరుత్సాహంగా వున్నారని మహిళలు విన్నవించారు.

పెరుగు సంచుల తయారీని ప్రోత్సాహపరచాలని స్టేట్ బ్యాంకు అఫ్ హైదరాబాద్ శ్రీమతి పద్మకుమారి. 1800లు మంజూరు చేసినట్లు ముఖ్యమంత్రిచే ఇవ్వబడిన కాగితంలో తెలియచేసి దిబ్బు చెల్లించాల్సిన మెయిన్‌గార్డ్ బ్యాంకు మేనేజరు ఇప్పటివరకు చెల్లించలేదు.

అలాగే పద్మావతులైన నిలినిరాజీ కిండర్‌గార్డు స్కూలు నిర్వాహకురాలు దిబ్బు కింద రు. 3,700 రుణం కిందమంజూరు చేసినట్లు ముఖ్యమంత్రిచే ఇవ్వబడిన కాగితంలో తెల్పారు. అలాంటప్పటికి మేనేజరు దిబ్బు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు

అప్పులకు తనఖాలు చేయడం యూనిట్ నిర్మాణానికి శ్రీమతి రాజేశ్వరికి ముఖ్యమంత్రి రు. 14,200 మంజూరు చేసినట్లు కాగితాలను అందచేశారు కానీ అనంతరం బజారు స్టేట్ బ్యాంకు అఫ్ హైదరాబాద్ మేనేజరు రు. 3,000 మించి ఇవ్వనంటున్నారు

ముఖ్యమంత్రిచే యిప్పించిన మంజూరీ కాగితాలను లెక్కపెట్టని విరంగా అధికారులు, బ్యాంకు మేనేజర్లు ప్రవర్తిస్తుంటే ఇక బ్యాంకుల వద్దకే నేరుగా అప్పులకు వెళ్ళే మహిళా సంగతేమిటని మరికొందరు మహిళలు ప్రశ్నిస్తున్నారు.

స్వయం ఉపాధికల్పన కింద చిన్న మధ్యతరహా ఉపాధికల్పన కార్యక్రమాలకు బ్యాంకులు ప్రయత్నం. ఇచ్చే రుణాలను సక్రమంగా తిరిగి చెల్లిస్తున్నారని బ్యాంకు అధికారులు ప్రభుత్వ అధికారులు ఒకవైపున చెబుతున్నప్పటికి, మరోవైపు చిన్న మొత్తంలో రుణ సహాయం చేస్తున్న మహిళలను గ్యారంటీ అడగడంలో అర్థంలేదని ఒక యువతి ప్రశ్నించింది.

ఇలాంటి పథకాలే రాష్ట్ర సహకార శాఖలో కూడా కొనసాగుతున్నాయి. వలుగు మార్కెట్ క్రింద రెండు వందల మంది రిక్షా డ్రైవర్లకు రు. 750 చొప్పున వివిధ వాణిజ్య బ్యాంకులు రిక్షాలు కొనుగోలుకు రుణంగా మంజూరు చేసాయి.

అయితే ఈనాటి వరకు రెడ్ లేబిలింగ్‌తో ఉండుపోయిన సహకారశాఖ యంత్రాంగం రిక్షా కార్మికులకు దిబ్బు ఎంపికీ చేయలేదని ఆరోపణలు వచ్చాయి.

ఇప్పుడు రిక్షా ఖరీదు నేయి రూపాయలకు పెరిగిపోయిందని రిక్షాడ్రైవరు అందోళన పెరుగుతున్నాడు.

గవర్నర్‌కు మెమోరాండం

ఇండ్లస్థలాలకై కరీంనగర్‌లో

కరీంనగర్, డిసెంబర్ 13

ఇటీవల రాష్ట్రగవర్నరు శ్రీ చెంచయ్యరెడ్డి కరీంనగర్ పర్యటనలోనప్పుడు స్థానిక ముస్లిమ్ కార్మికులు, చేత కార్మికులు గ్రామీణ కార్మికులు, నల్లవ తరగతి ఉద్యోగులు, దీపపనివారలు కలసి తమకు ఇండ్లస్థలాలు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందచేశారు.

పట్టణంలోని గా. దీర్ఘదువద్ద 1486 నంబరు సర్వే నంబరు కింద 14 ఎకరాల ప్రభుత్వ స్థలమున్నదని దానికి పట్టాలు ఇప్పించాలని పేద ప్రజలు కోరారు.

గత సెప్టెంబరు 17వ తేదీన ఈ విషయంపైనే జిల్లాకలెక్టరుకు కూడా ఒకదరఖాస్తు సమర్పించారు.

ప్రదేశ కాంగ్రెస్ కార్యదర్శి కొండా రాజమల్లయ్య ఉన్న మితవాద లిబరల్ నేషనల్ కంట్రీ పార్టీ విజయాలు ఆ పార్టీ అనుయాయులు అగ్రవహంగా వేసుకున్న అంచనాలను కూడా మించిపోయాయని రాయిటర్ కథనం.

జననాంతికగల తూర్పు రాష్ట్రాలు, దక్షిణ ఆస్ట్రేలియాలో ఓట్ల లెక్కింపు రాత్రికి ముగిసేసరికి ప్రతినిధుల సభ (127 మందిసభ్యుల (డిగుసభ)లో ఫ్రేజర్ పార్టికి 45స్థానాలు అధిక్యతవచ్చే సూచనలు కనిపించాయి నెనటే (ఎగువసభ)లో కూడా కొద్దిరోజుల్లో నిర్ణయించబడుతుంది.

కొత్త పార్లమెంటులో ఫ్రేజర్ ఎత్తుల్వికి 84 స్థానాలుండగలవని కంప్యూటర్ అంచనాలు తెలిపాయి.

23 ఏళ్ళవాటు సాగిన కన్సర్వేటివ్ పాలనను మూడేళ్ళ క్రితమే అంతం చేసి అధికారంలోకొచ్చిన లేబర్ పార్టీ తీవ్ర సామాజిక మార్పులను విదేశాంగ విధానంలో సంస్కరణలను తలపెట్టింది.

కేరళ మంత్రివర్గ విస్తరణపై వెనుకాడబోము

—అంథోనీ

కొట్టాయం, డిసెంబరు 13

కేరళ కాంగ్రెస్ రాష్ట్రంలో మంత్రివర్గాన్ని విస్తరించాలన్నది తుది నిర్ణయం: ఈ విషయంలో మళ్ళీ వెనక్కి తగ్గేదిలేదని పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ ఎ. అంథోనీ విలేకరులకు చెప్పారు.

కేరళ కాంగ్రెస్‌లో చర్చలు రెండుమూడు రోజుల్లోనే కొనసాగుతాయని అయన చెప్పడం: తో చర్చలలో ఏకీభావం వచ్చిందన్న పుకార్లు నిరాధారమని తేలింది. ఎదురైన సమస్యలన్నీ ఒక కొలిక్కి వచ్చాయనీ, కేవలం చిన్న అంశాలే మిగిలాయనీ చెప్పారు.

చర్చలు కేవలం మంత్రివర్గ విస్తరణకు పరిమితంకాలేదు కేరళలో రాష్ట్రీయ రాజకీయ వ్యవస్థకు సంబంధించినంతవరకూ యీ చర్చలు నాగుతున్నాయి. కనుక జాప్యం సహజమంటున్నారు.

ఏలూరులో ఆత్మహత్యలు

ఏలూరు, డిసెంబరు 12

ఈనెల 7వ తేదిన శ్రీ ఎలగాని రామారావు (డ్రైవర్) తన ఉంపుడుగత్తె శ్రీమతి అంకాలమ్మ తన మాట వినలేదని తనతో తీసుకుని నిర్వహించేందుకు వారిగ్రామానికి తీసుకొని వెళ్ళిపోయిందనే కారణంతో కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకొని నజీవదహనమైనాడు.

భగ్న ప్రేమికుల ఆత్మహత్య

స్థానిక ఆర్.టి.సి. డిపోకు ఎదురుగా రైలుకట్టవద్ద భగ్నప్రేమికులైన జూనియర్ కళాశాల విద్యార్థులు శ్రీ ఎ. హెచ్. సత్యనారాయణ, కె. లారెన్సుకుమారి మృతి దేహాలను ఈనెల 8వ తేదిన పోలీసులు కనుగొన్నారు. దీనికి కారణం వారిరువురి వారి వివాహానికి అంగీకరించక పోవడమేనని అనుకొంటున్నారు.

నేడు గుడివాడలో ప్రారంభించబడిన కళామందిర్

కార్మికుల నిర్వహణకు మూతపడిన పరిశ్రమల అప్పగింత

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించినట్లు

కార్మిక మంత్రి ప్రకటన

హైదరాబాదు డిసెంబరు 13

మేనేజిమెంటు మూసివేసిన వాటిని తెరవడానికి అంగీకరించనివిధి పరిశ్రమలను ఉద్యోగులు తీసుకుని నిర్వహించేందుకు వారిగ్రామిక కార్మిక సంబంధాల మంత్రివర్గ ఉపసంఘం సూత్రప్రాయంగా అంగీకరించింది.

మేనేజిమెంటు మూసివేసిన స్థానిక బిస్కట్ ఫ్యాక్టరీ, తూర్పుగోదావరిల్లో బిస్కట్‌లు తయారు చేసే పొగాకు కంపెనీలు, కార్మికులకు బోనస్ యిచ్చేందుకు గాను, కార్మికుల నిర్వహణకు మంత్రివర్గ ఉపసంఘం అంగీకరిస్తూ నిర్ణయం చేసినట్లు కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య నేడిక్కడి పత్రికలవారికి తెలియజేశారు.

ఇటువంటి పరిశ్రమల నిర్వహణకు ఉద్యోగులు ఒక సొసైటీగా ఏర్పడితే, అప్పుడే వారికి అనుమతి యివ్వడంజరుగుతుందని తెలిపారు

ఉపసంఘం యిందవ సమావేశం యీ నెల 6వ తేదీన పరిశ్రమలమంత్రి శ్రీ జి. రెడ్డి అధ్యక్షతన జరిగింది. కార్మికమంత్రి శ్రీ టి. అంజయ్య, చేనేత, జౌళి పరిశ్రమల మంత్రి శ్రీ కె. వి. కేశవులు పద్యుత్పత్తి శాఖ మంత్రి శ్రీ రాజారాం, ఎత్తైజాతకమంత్రి శ్రీ పుచ్చా పోతురెడ్డి సమావేశానికి హాజరయ్యారు

పరిశ్రమలశాఖ సెక్రటరీ ఉపాధి కల్పన, రాంపిక సంక్షేమ శాఖ సెక్రటరీ కూడా సమావేశానికి హాజరయారు.

పరిశ్రమలు మూసివేయబడి, వాటి నిర్వహణకు కార్మిక సంస్థలు వెంటనే ముందుకు రానప్పుడు, ప్రభుత్వం ఏ మి చర్యలు తీసుకోవాలని కూడా ఉపసంఘం చర్చించింది

పట్టణంగాను, ఆర్థిక నిర్వహణ పరంగాను, తదితర సమస్యలధృష్ట్యా తీసుకోవలసిన చర్యలపైన కూడా ఎక్కిన జరపాలని కమిటి నిర్ణయించింది. వచ్చేసమావేశం అటువంటి పరిశ్రమలను అవసరమైతే నిబంధనలను సవరించి ప్రస్తుతమున్న కార్పొరేషన్లు తీసుకోవాలా లేక ప్రభుత్వం వేరే కార్పొరేషన్‌ను నెలకొల్పాలా అనే ప్రతిపాదనలను చర్చిస్తుందనీ తెలిపారు.

అటువంటి పరిశ్రమలను లాభాలవల మూసివేశారా, లేక విద్యుచ్ఛక్తి దొంగతనం చేసినందుకు విద్యుచ్ఛక్తి డిసెకనెక్టు చేసినందువల్ల ప్యాక్టరీ మూసివేశారా అనే సమస్యలను పరిశీలించి, ఉత్పత్తికి దెబ్బ తగలకుండా, విద్యుచ్ఛక్తి దొంగతనం విషయమై తగిన చర్యలుతీసుకోడానికి వీలుగా ఒక పథకాన్ని రూపొందించవలసిందిగా విద్యుచ్ఛక్తి బోర్డును కోరడం జరుగుతుందని తెలిపారు.

కార్మిక చట్టాల అమలుకు "పారిశ్రామిక సలహాబోర్డు"

పారిశ్రామిక సంస్థల్లో కార్మిక సంక్షేమానికి, కార్మిక చట్టాల సక్రమ అమలుకు "పారిశ్రామిక సలహాబోర్డు" ప్రాక్టరీ అడ్వయిజరీ బోర్డును ఏర్పరచినట్లు నేడిక్కడ కార్మిక మంత్రి శ్రీ అంజయ్య ప్రకటించారు.

కార్మిక శాఖమంత్రి చైర్మన్‌గా వ్యవహరించే ఈ కమిటీలో వివిధ శాఖలకు చెందిన ఎడుగురు ప్రభుత్వ ప్రతినిధులు, ఐదుగురు యాజమాన్య ప్రతినిధులు, ఐ యన్. టి. యు సి. ఎ. ఐ. టి. యు. సి., హెచ్. యం యస్. కార్మిక సంస్థల తరుపున ఐదుగురు ప్రతినిధులు ఈ కమిటీలో వున్నారు

కార్మిక సంక్షేమానికి సంబంధించిన చట్టాలను అమలు పరచడానికి ఈ కమిటీ రాష్ట్రంలోని అన్ని పారిశ్రామిక సంస్థలను సందర్శిస్తుంది.

ఈ బోర్డుకు ఫ్యాక్టరీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

కార్మిక ప్రతినిధులుగా శ్రీ బాలరాజు (ఆల్విన్ హైదరాబాద్), శ్రీ కె. యస్. శాస్త్రి (పశ్చిమబ్బుల), శ్రీ యస్. వి. గిరి, వార్డ్ మెంబరు సత్యనారాయణ (హెచ్.యం.యస్.) శ్రీ ఎం.వి.భద్రం (విశాఖ) శ్రీ వి. నాగేశ్వరరావు అడ్వొకేట్ హైదరాబాదీ) శ్రీ మాదెల్ల రామారావు (పారిశ్రామికవేత్త, ఇండిపెండెంట్ సభ్యులు) వుంటారు.

యాజమాన్య ప్రతినిధులుగా శ్రీ గురుస్వామి (కె సి పి, పుయ్యూరు), శ్రీ చెన్నవీరప్ప (నాణ్యం, సిమెంటు), శ్రీ లక్ష్మీనారాయణ అగర్వాల్ (సూర్యాలక్ష్మి కాటన్ మిల్స్), శ్రీ కె. వి. రాజు (నాగార్జున సీమెంట్), శ్రీనివాస మందిరి సభ్యులు శ్రీ కె. రోశయ్య (రైస్ మిల్లర్స్ అసోసియేషన్)లు వుంటారు.

ప్రభుత్వ ప్రతినిధులుగా వివిధ శాఖలకు చెందిన 7 గురు అధికారులున్నారు.

రిజర్వు బ్యాంకు

(1వ పేజీ తరువాయి)

వ్యవసాయరంగం నుండి అదనపు వసూలను సమీకరించటం మినహా మరో ప్రత్యామ్నాయం లేదు.

1975-76 సంవత్సరం రాష్ట్రాల బడ్జెట్‌లో అర్థిక వ్యవస్థను మిస్టర్ పరిపుటం అభివృద్ధి కార్యక్రమాలవాలను విస్తృతం చేయటం అనే రెండు లక్ష్యాలు సాధించాలని అత్యధికంగా పెట్టుకోవటం జరిగింది. గిరి ఎంపే ఎన్నిక చేయబడిన రంగాలలోనే పెట్టుబడులను పెంపుచేసి ఇరిగేషన్ విద్యుత్ వంటి ప్రాధాన్యతగల రంగాలలో ప్రత్యేకంగా కేంద్రీకరించబడినవి

ఇందుకనుగుణంగా 1975-76 లో ప్రణాళిక పెట్టుబడులు రు. 594 కోట్ల మేరకు పెంపుచేయబడ్డాయి. 1974-75 లో రు. 548 కోట్ల మేరకు అదనపు వసూలు సేకరించబడితే 1975-76 లో రాష్ట్రాలు యింతవరకు రు. 83 కోటు మేరకు అదనపు అదాయాన్ని సేకరించే చర్యలనే తీసుకున్నాయి.

1974-75 వస్తు రేట్ల ప్రకారం 16 రాష్ట్రాలలో బడ్జెట్ లోటు వుంది బడ్జెట్ లోటు వుంది రాష్ట్రాలలో ఎనిమిది రికార్డుగా వుంది మధ్య ప్రదేశ్‌లో బడ్జెట్ లోటు రు. 33.3 కోట్లు కాగా మహారాష్ట్రలో రు. 30 లక్షలు వుంది.

ఈ 16 రాష్ట్రాలలో 8 రాష్ట్రాలు బడ్జెట్ లోటును ఏమీలేకుండా పూడ్చలేకపోయాయి లోటును భర్తీ చేసేందుకు 7 రాష్ట్రాలు కొన్ని చర్యలు తీసుకున్నాయి 1975-76 లో 9 రాష్ట్రాలు తీసుకున్న నూతన చర్యలవల్ల రు. 83 కోట్ల అదనపు అదాయం రాగలదని భావించబడుతున్నది.

వస్తు రేట్లను పెంపు చేయటంద్వారా అదనపు వసూలును సమీకరించాలని అనేక రాష్ట్రాలు తలపెట్టాయి వ్యవసాయ రంగం నుండి కూడా వసూలును సమీకరించేందుకు బీహార్, కర్నాటక, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాలు కొన్నిచర్యలు తీసుకున్నాయి.

1975-76 సంవత్సరానికి మొత్తం రాష్ట్రాల అదాయాలు రు. 9068 కోట్లు (74-75 వస్తు రేట్ల ప్రకారం) కాగా వ్యయం రు. 9237 కోట్లు రు 169 కోట్ల లోటు వుంటుంది. నూతన చర్యల వల్ల వచ్చే అదాయం రు. 83 కోటు, కేంద్ర అమ్మకం పన్ను రేట్లు సవరణల వల్ల కేంద్రానికి వచ్చేది రు 55 కోట్లు, రాష్ట్రాలకు వచ్చేది రు. 41 కోట్లు వల్ల రు. 10 కోట్లు మిగులు వుంటుంది

1975 సంవత్సరాంతానికి రాష్ట్ర ప్రభుత్వాలకు రు. 12718 కోట్లు రుణాలుండగా, 1976 సంవత్సరాంతానికి అవి రు. 13740 కోట్లకు పెరుగుతాయి.

ఈ రుణాలకు వడ్డీరూపంలో రాష్ట్రాలు సంవత్సరానికి రు. 652 కోట్లు చెల్లించాల్సి వుంటుంది, ఇది రాష్ట్రాల మొత్తంవ్యయంలో 3.8 శాతం.

దిగుమతి లైసెన్సుల కుంభకోణంపై విచారణ ప్రారంభం

న్యూఢిల్లీ, డిసెంబర్ 13

పుదుచ్చేరి దిగుమతి లైసెన్సుల కుంభకోణం కేసుపై నేడిక్కడ విచారణ ప్రారంభమైంది. సి. బి. ఐ కేసులను విచారించే ప్రత్యేక న్యాయమూర్తి శ్రీ ఓ. పి. సంగ్లా కోర్టులో ఈ విచారణ జరుగుతున్నది.

ప్రాసిక్యూషన్ సాక్షి శ్రీ. యస్. యం. సత్యనారాయణమూర్తి, యానాం, మాహేలలో కొందరు వ్యాపారులకు లైసెన్సులను మంజూరు చేయాలంటే విదేశీ వాణిజ్య మంత్రిత్వ శాఖలో స్పెషల్ అధికారి శ్రీ యన్. కె సింగ్‌కు రు. 20 వేలు చెల్లించాలని, అప్పటి విదేశీ వాణిజ్య మంత్రి శ్రీ యర్. యన్. మిశ్రా తండ్రి పేరుతో రు. 50 వేలతో ఒక పాఠశాలను నిర్మించిపెట్టాలని ఢిల్లీకి చెందిన కాంగ్రెస్ వార్డు మెంబరుసహా శ్రీ తులీమోహన్ రామ్ తనతో అన్నారని చెప్పారు.

యానాం, మాహేలలోని వ్యాపారులను దిగుమతి లైసెన్సులు పట్టేలు చూపేందుకు తాను శ్రీ తులీమోహన్ రామ్‌కు రు. 70 వేలు చెల్లించానని అయన చెప్పారు.

మోత్కూరులో గ్రామసభ

మోత్కూరు, డిసెంబరు 13

ఇటీవల నల్గొండ జిల్లా రామన్నపేట తాలూకా మోత్కూరు గ్రామ సభ స్థానిక పంచాయితీ కార్యాలయంలో ఇటీవలజరిగింది.

సమావేశంలో సర్పంచ్ శ్రీ దిబ్బెట సోమయ్య ఆదాయాలు, వ్యయాల నివేదికను సమర్పించారు

శ్రీయుతులు కె. సదానందంరావు, ఐ సత్యనారాయణ, బి. డి. వో, డి. యాదగిరి 20 అంశాల కార్యక్రమ ప్రాముఖ్యాన్ని వివరించారు.

అనంతరం 16 మందితో గ్రామాభివృద్ధి కమిటీని ఎన్నుకున్నారు. (ఎ. వి.)

రెండుతలల అవుదూడ

నాలకొండ డిసెంబరు 13

పశ్చిమగోదావరిజిల్లా నాగోల్లంకలో ఈనెల 6వ తేదీ ఒక అవుకు రెండు తలల దూడ పుట్టింది

ఈదూడకు రెండుచెవులు నాలుగు కళ్ళు, రెండు నోళ్లు వున్నాయి. మిగతా అవయవాలన్ని సరిగా వున్నాయి. అయితే రెండురోజులు మాత్రమే బ్రతికింది. (ఎ. వి.)

రాజ్యాంగానికి తీవ్ర ప్రమాదం

పాకిస్తాన్‌లో పెరుగుతున్న అశాంతి పల్లె

న్యూఢిల్లీ, డిసెంబరు 14

పాకిస్తాన్‌లో పెరుగుతున్న అశాంతివల్ల దేశంలో 28 మాసాల క్రితం ఏర్పాటయిన రాజ్యాంగానికి తీవ్ర ప్రమాదం ఏర్పడింది

రోజురోజుకు పెరుగుతున్న రాష్ట్రాలను స్వయం ప్రతిపత్తి అన్న డిమాండ్‌వల్ల రాజ్యాంగానికి ప్రమాదం పెరుగుతున్నది. ప్రతిపక్ష నాయకులు ప్రత్యేకంగా పీపుల్స్ పార్టీ మాజీసభ్యులు ఈ సమస్యపై ఉద్రేకాలను రెచ్చగొడుతున్నారు.

దేశాన్ని ఐక్యంగా వుంచేందుకు రాష్ట్రాలకు ఎక్కువ స్వయం ప్రతిపత్తిని కల్పిస్తున్నామని గుర్తించాలని బారీ అనాసియేషన్ ఇటీవల జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ ముస్లిం లీగ్ నాయకులు హనీఫ్ రామ్ ఎత్తిచూపారు. స్వయం ప్రతిపత్తి సమస్యను రాజ్యాంగం పరిష్కరించేదన్న ప్రభుత్వ వాదనను అయన అంగీకరించారు

రాష్ట్రాల ముఖ్యమంత్రులు దక్షిణ పొమ్మంటగా వుంటున్నారని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు వాస్తవాలను పాలిస్తున్నారని అయన చెప్పారు.

ప్రతిపక్షాల పరోక్షంలో చేసిన 4వ రాజ్యాంగ సవరణవల్ల రాజ్యాంగానికి తీవ్ర నష్టాలు ఎదురవుతున్నదని ప్రముఖ న్యాయవాది జెడీ. ఎం. ఖుపేరీ పేర్కొన్నారు.

ఎన్నికల్లో ప్రధాని ఫ్రేజర్ పార్టికి అనూహ్యమైన విజయం

కాన్‌బెర్రా, డిసెంబరు 13

అస్ట్రేలియా ఎన్నికల్లో ప్రధాని ఫ్రేజర్ అనూహ్యమైన విజయం సాధించడం పట్ల లేబర్ పార్టీ పరాజయం పొందడంతో దేశరాజకీయాలు మితవాదంవైపు మొగ్గాయి.

ఫ్రేజర్ నాయకత్వాన ఉన్న మితవాద లిబరల్ నేషనల్ కంట్రీ పార్టీ విజయాలు ఆ పార్టీ అనుయాయులు అగ్రవహంగా వేసుకున్న అంచనాలను కూడా మించిపోయాయని రాయిటర్ కథనం.

జననాంతికగల తూర్పు రాష్ట్రాలు, దక్షిణ అస్ట్రేలియాలో ఓట్ల లెక్కింపు రాత్రికి ముగిసేసరికి ప్రతినిధుల సభ (127 మందిసభ్యుల (డిగుసభ)లో ఫ్రేజర్ పార్టికి 45స్థానాలు అధిక్యతవచ్చే సూచనలు కనిపించాయి నెనటే (ఎగువసభ)లో కూడా కొద్దిరోజుల్లో నిర్ణయించబడుతుంది.

కొత్త పార్లమెంటులో ఫ్రేజర్ ఎత్తుల్వికి 84 స్థానాలుండగలవని కంప్యూటర్ అంచనాలు తెలిపాయి

23 ఏళ్ళవాటు సాగిన కన్సర్వేటివ్ పాలనను మూడేళ్ళ క్రితమే అంతం చేసి అధికారంలోకొచ్చిన లేబర్ పార్టీ తీవ్ర సామాజిక మార్పులను విదేశాంగ విధానంలో సంస్కరణలను తలపెట్టింది.

13 కేజీల బంగారం పట్టివేత

చిలకలూరిపేటలో

విజయవాడ డిసెంబరు 13

గుంటూరు జిల్లా, చిలకలూరిపేటలో నివసిస్తున్న ఇద్దరు వడ్డీ వ్యాపారులు ఇళ్ళపై కస్టమ్స్ అధికారులు దాడి చేసి రు. 6 లక్షల విలువ చేసే 13 కిలోలదాకా బంగారం, బంగారపు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

ఈ దాడులను ఇన్‌స్పెక్టరు శ్రీయుతులు గోవర్ధనరావు, దేవదాసు, నరసింహారావులు నిర్వహించినట్లు గుంటూరు కస్టమ్స్ కలెక్టరేట్ నేడు విడుదల చేసిన సమాచారంబట్టి తెలుస్తున్నది.

మంగళగిరివద్ద యువకునిచే బాలుని హత్య

మంగళగిరి డిసెంబరు 13

కర్చుపెట్టిన డబ్బు తిరిగి యివ్వాలని అడిగినందుకు గత రాత్రి యిక్కడి ఒక బాలజ్ఞి యువకుడు గొంతు నొక్కి చంపి కత్తిపోటులు కట్టి కాల్వలో వారేశాడు.

గుంటూరు జిల్లాకు కుంచెనపల్లి గ్రామానికి చెందిన అబ్బకూరు అంజనేయులు (11 సం.), గుంటుమల్లిక శివశంకరరావు (23 సం.) 12వ తేదీ మధ్యాహ్నం విజయవాడకు వెళ్ళారు. చల్లగా నడుచుకు కొనెందుకు టీ టీ తో సహా అల్లిదండ్రులిచ్చిన రు. 104 అంజనేయులు వద్ద ఉన్నాయి. వాళ్ళు రెండు సినిమాలు చూసిన తర్వాత నడుకు కొనుక్కుంటనే డబ్బు తాళిగార్చుకుంది.

రాత్రి తిరిగివస్తూండగా ఇంట్లో పెద్దవాళ్ళు డబ్బు అడుగుతారనీ, కనక అ మొత్తం ఉనికవ్వాలని అంజనేయులు అడిగాడు అప్పటికి వారు ఆదేపల్లి రుంచెనపల్లి మధ్య ఇకింగ్‌హోమ్ కెనాల్ కట్టమీద ఉన్నారు. శివశంకరరావు బాలుడి గొంతుపిసికి కత్తి చేతులూ కట్టి కాలువలో పడేశాడు. కాసేపటికి ఒడ్డున పడింది

మామాడు ఉదయం తమ ఇంట్లోవాడి కోసం శంకరరావును పెద్దలు నిగ్గదీస్తే పోలీసు రిపోర్టు ఇచ్చారు పోలీసుల సమక్షంలో శంకరరావు జరాన్ని ఒప్పుకున్నాడు. తన్ని అరెస్టుచేశారు. శవాన్నిపోస్టుమార్టంకు పంపారు కేసు దర్యాప్తు సాగుతోంది

రాష్ట్రంలో తీవ్ర ప్రమాదం

పాకిస్తాన్‌లో పెరుగుతున్న అశాంతి పల్లె

న్యూఢిల్లీ, డిసెంబరు 14

పాకిస్తాన్‌లో పెరుగుతున్న అశాంతివల్ల దేశంలో 28 మాసాల క్రితం ఏర్పాటయిన రాజ్యాంగానికి తీవ్ర ప్రమాదం ఏర్పడింది

రోజురోజుకు పెరుగుతున్న రాష్ట్రాలను స్వయం ప్రతిపత్తి అన్న డిమాండ్‌వల్ల రాజ్యాంగానికి ప్రమాదం పెరుగుతున్నది. ప్రతిపక్ష నాయకులు ప్రత్యేకంగా పీపుల్స్ పార్టీ మాజీసభ్యులు ఈ సమస్యపై ఉద్రేకాలను రెచ్చగొడుతున్నారు.

దేశాన్ని ఐక్యంగా వుం

శ్రీ త్యాగరాజ సంగీత కళాసమితి అష్టమ వార్షికోత్సవం

ఒక గానసభ, ఒక నాటకం ఒక కవి సమ్మేళనం యక్షగాన కార్యక్రమాలతో ముప్పుదిగా మూడు రోజులు విజయవాడలో శ్రీ త్యాగరాజ సంగీత కళాసమితి తన అష్టమ వార్షికోత్సవాన్ని జరుపుకొంది.

శ్రీ అయ్యలూరి కృష్ణన్ గానసభ సంగీతసరంగా ప్రారంభమయింది. "వేగడి"లో—హిందోళంలో ప్రారంభమయి, "కరవధిక"—లోపాగి, "హిందోళ"—లో ఓ రాగమాలా వినిపించి, "కాముర క్రియ"ను ఆలాపించి మరి కొన్ని గీతాల్ని వినిపించారు. "కాముర్యక్రియ"—అలాపనలో చుట్టిన మెలికలు, "ఓ రామచంద్ర"—లోని స్వర విన్యాసం అపురూపంగా వున్నాయి.

సాహిత్యపరంగాచూస్తే - తెలుగు పదికారణాలే, గీంలో సాహిత్యంగాని—వెలుగొందలేదనే చెప్పాలి. శ్రీ అన్నమయ్య వారి తాయిలేరం మృదుమధురంగా సాగి, రాగంలోని ప్రతి మెలికనూ, స్వర విన్యాసాన్ని సమర్థవంతంగా వివరించింది.

శ్రీ దండిమూడి మృదంగం మార్దవంగాను, స్వర - లయ విన్యాసాలు సమంగా సాగింది. వీరివ్యాంగ కచ్చపాటవం వీరు తాయుంచిన "తమ"లో కనిపించింది.

రెండవరోజున ప్రదర్శించిన "మనం మారెదెప్పుడు" నాటకంలో మతతత్వాలను విరసిస్తూ "కులంకాదు గుణం ప్రధాన" మంటూ సాగింది. అదర్శవంతుడైన జైలు సూపర్వైజరుగా శ్రీ వి. యస్ చలం వర్ణాంతర వివాహం చేసుకొని ఆదర్శంలో పంపకాలకు గురిచిన నాయకపాత్రలో శ్రీ వి. రమణ్, సనాతన గృహిణిగా శ్రీమతి అనూరాధ మేరి పాత్రలో శ్రీమతి సీతాలత ఇంకా మోహనరావు మస్తాన్‌రావు అప్పారావు, రమ, విజయప్రభ సుజాతలు. పాత్రోచితంగా నటించి రక్తి కట్టించారు. రచన, దర్శకత్వాలను శ్రీ కోదూరుపాటి, సంగీతం విజయభాస్కర్. వేషకూర్పు శ్రీ అప్పారావు, ప్లేబాక్ - శ్రీమతి లీల నిర్వహించారు.

మూడవనాడు "ఎర్రనారాయణ" కూచిపూడి యక్షగానాన్ని ప్రదర్శించారు. ప్రతిపాత్రా "కూచిపూడి నాట్యరీతి"లో ప్రదర్శించిన నృత్యాభినయాలు హృద్యంగా వున్నాయి "సత్యభామను", "ఉషాకన్యను" రంగస్థలిపై సృజించిన శ్రీ వేదాంతం - దేవదేవి రూపంలో ఒకటికంటిన హొయలు శ్రీ సహజమైన లాలిత్యం, ఎలుకబడి - కంటి కింపు గను, పిన నొంపుగాను వున్నాయి గీతాను గుణమైన అభినయం, భావాను గుణమైన లయ భావాను గుణమైన ముద్రలు - అపామాన్యంగా ప్రదర్శించి మెప్పించారు శ్రీ వేదాంతం. విశ్వనారాయణుడుగా శ్రీ మహంకాళి శ్రీరాములు, వధువాణిగా శ్రీ రత్నయ్య, రంగసానిగా, శ్రీవెంకటేశ్వర్లు శ్రీనివాసుడు, పోతరాజుగా శ్రీ దుర్గా చక్కగా నటించారు.

"తాంగుతోం" - అంటూ సూత్రధారుని వేషంలో శ్రీ వేదాంతం రాఘవయ్య ప్రవేశం మొదలు మంగళం పలుకు వరకు నిండు దనువులు, ఎలికిన భావకం బాగున్నాయి

ఈ సంగీత సభలు కాని నృత్య నాటికలు కాని సామాన్యుని కక్షను బాలలో కూడిన ఇతి వృత్తాలను ప్రదర్శించినవుంటే-వాటికి ప్రాముఖ్యం సామాన్యునికి వాటి పట్ల అభిలాష లభ్యమవుతాయి ఉదా॥ భారతదేశానికి స్వాతంత్ర్య మిచ్చే కీలకయ లో - ఒక రాయబారవర్గాన్ని ప్రదర్శించి దాన్ని అధారంగా "నిజాం భారతం" - కూచిపూడి నృత్యనాటికను ప్రదర్శించిన పాత్రధారులు అశేష జన సామాన్యాన్ని ఆకర్షించినిదిఅంతేగాక అనూహ్యకాన్ని ఎదికాలలవాటు జీవించేట్లు చేసింది అలాకాకుండా నటిలాగ వుంటే-ఇవి కొంత దాకే ఎగిమితమవుతాయి

నవంబరు 21 22 23 తేదీలలో రోటరీ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనం ప్రారంభ దినాన, సంస్థ నిర్వాహకులు శ్రీ హరినారాయణ అభ్యాతులకు, కళాకారులకు స్వాగతం చెప్పారు.

"సుడిగుండాలు"

నాటక ప్రదర్శన

శ్రీ నటరాజకళామండలివారు తమ నవరాత్రి కార్యక్రమంగా "సుడి గుండాలు" నాటక ప్రదర్శన ఏర్పాటు చేశారు.

శ్రీ రాంజి రచించిన ఈ నాటకంలో, ధర్మారావు శ్రీ రంగారావు సత్యంగా శ్రీ అప్పారావు, భారతిగా శ్రీమతి సుహాసిని, శాంతిగా కుమారి మణికుమారి, ఇంకా శ్రీయుతులు కృష్ణమూర్తి రమణ, నీలకంఠరావు నాగభూషణం, భాస్కరరావు, గరికిపాటి పాత్రోచితంగా నటించారు

శ్రీ రంగరాజు దర్శకత్వం, శ్రీ అప్పారావు అహార్యం. శ్రీ వెంకటేశ్వరరావు సంగీతం నిర్వహించారు. "నటీనటుల బృందం" కాకినాడ వారు నెలిందల్ల హాస్యమంతరాయ ప్రాంతాలయంలో ఈ నాటకాన్ని నవంబరు 30 న ప్రదర్శించారు.

— వి. యస్.

గిద్దలూరులో ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. జనరేషన్ కాంపెన్సేషన్ అధికారి శ్రీ పిడాల రంగారెడ్డి శంకుస్థాపన చేశారు చిత్రంలో ఆర్. టి. సి. చైర్మన్ శ్రీ వి. నరసింగరావు డివిజనల్ మేనేజరు శ్రీ వి. జనార్దనను చూడవచ్చు.
చిత్రం : నలూరి అంజయ్య (స్టాఫ్ ఫోటో గ్రాఫర్)

మధ్యప్రదేశ్ ఉద్యోగుల పించన్ల పునర్వ్యవస్థీకరణ

భోపాల్ డిసెంబరు 13

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల వారికుటుంబాల పింఛన్లు కేంద్ర ప్రభుత్వోద్యోగుల పింఛనులతో సమానంగా పెంచుతూ మధ్యప్రదేశ్ ప్రభుత్వం పింఛన్ నిబంధనలను పునర్వ్యవస్థీకరించింది.

పింఛను పెంచిన పునర్వ్యవస్థీకరణ వల్ల రాష్ట్రానికి సంవత్సరానికి సుమారు 50 లక్షల అదనంగా వ్యయం అవుతుందని రాష్ట్ర సమితం చీఫ్ సెక్రటరీ శ్రీయస్ పి వర్మ ఎగ్రెసర్ వారికి చెప్పారు.

1975 జూలై నుండి కొత్త పింఛను నిబంధనలు అమలులో కి వస్తాయని అయన చెప్పారు.

భద్రాచలంలో ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫీసు

పట్టణ యువజన, విద్యార్థి సమితి తీర్మానం

భద్రాచలం, డిసెంబరు 13

భద్రాచలంలోఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫీసు నెలకొల్పాలని ఇటీవల జరిగిన పట్టణ యువజన విద్యార్థి సమితి తీర్మానించారు సమితికు 200 మంది ప్రతినిధులు హాజరయ్యారు శ్రీయుతులు ఆర్. సాంబశివరావు వి. సత్యనారాయణ అధ్యక్షవర్గంగా వ్యవహరించారు.

కె. వి. ఎస్ శర్మ ప్రారంభోపన్యాసం చేస్తూ యువజనోద్యమాలను ఎట్టిష్టంగా నిర్మించాలని 20 అంశాల కార్యక్రమాలను అమలు చేయాలని కోరారు

జిల్లా యువజన సమాఖ్య కార్యదర్శి టి వి చౌదరి మాట్లాడుతూ ఎమర్జెన్సీ ప్రమాదాన్ని వివరించారు. యువజనుల కర్తవ్యాన్ని తెలిపారు

పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వై. శ్రీనివాసరావు సందేశం ఇచ్చారు అనంతరం పట్టణంలోని జూనియర్ కాలేజీని డిగ్రీ కాలేజీగా మార్చాలని, అగ్రిమాసకర్ స్టేషన్ నెలకొల్పాలని ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫీసును నెలకొల్పాలని నానికులకు ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ సదస్సు తీర్మానించింది.

తర్వాత నూతన కమిటీని ఎన్నుకొన్నారు శ్రీ కె. బాల అధ్యక్షులుగా శ్రీ ఆర్. సత్యనారాయణ ఉపాధ్యక్షులుగా శ్రీ ఆర్. సాంబశివరావు, ఎడాన కార్యదర్శిగా శ్రీ ఎం. బాలకృష్ణ సహాయ కార్యదర్శిగా మరో 15 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు

మల్లెపల్లిలో త్వరలో పాల శీతల కేంద్రం

దేవరకొండ, డిసెంబరు 13

నల్గొండజిల్లా దేవరకొండ తాలూకామల్లేపల్లిలో పాల శీతల కేంద్రం నిర్మించడానికి రు 5 లక్షలు త్వరలో మంజూరవుతాయని రాష్ట్ర పశు సంవర్ధకశాఖ మంత్రి శ్రీ వెంకట్రామిరెడ్డి తెలిపారు.

మల్లేపల్లిలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీని ప్రారంభిస్తూ అయన పై విధంగా హామీ ఇచ్చారు.

దేవరకొండ తాలూకా పాల వెనుకబడిన ప్రాంతం కాబట్టి దీనిని "కరువు నివారణ పథకం" క్రింద చేర్చమని హర్షధ్వానాల మధ్య మంత్రి ప్రకటించారు.

బ్యాంకు బ్రాంచి ప్రారంభోత్సవ సభకు జిల్లా కలెక్టరు శ్రీ పిలియస్ అధ్యక్షత వహించారు

నందిగామ తాలూకా యువజనోత్సవాలు

నందిగామ, డిసెంబరు 13

భారత కమ్యూనిస్టుపార్టీ 60 వ వార్షికోత్సవం సందర్భంగా నందిగామ తాలూకా స్థాయిలో యువజనోత్సవాలు డిసెంబరు 22 నుండి 24 వరకు జరుగుతాయి

ఈ సందర్భంగా యువజనోత్సవాల అభ్యర్థనసంఘం కార్యాలయాన్ని ఈనెల 15 వ తేదీన అజ్జాడ గ్రామంలో జిల్లా యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ పద్మనాభ కిషోర్ వారు ప్రారంభోత్సవం చేశారు

కంచిల సర్పంచ్ శ్రీ పిన్నా రావు కృష్ణమూర్తి యువజనసంఘం ఎలాకాన్ని ఆవిష్కరించారు

ఈ సందర్భంగా జరిగిన సభకు అభ్యర్థనసమితి కార్యదర్శి శ్రీ బట్టికొండ నాగేశ్వరరావు వక్తలను వేదికపైకి ఆహ్వానించారు.

సభకు అభ్యర్థనసంఘ అధ్యక్షుడు శ్రీ జల్లి ఏసుబాబు అధ్యక్షత వహించారు.

సభలో తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ చూర్యదేవర నాగేశ్వరరావు జిల్లాకు సర్పంచ్ శ్రీ యం. వి. సోమయ్యలు, జిల్లా యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ వడ్డతనేని కిషోర్, తాలూకా యువజన నాయకులు శ్రీ మోతాలాల్, శ్రీ కొటేశ్వరావు సర్పంచ్‌లు గ్రామ ప్రముఖులను తలుపుతూ, యువజనోత్సవాలు జయప్రదం కావటానికి ప్రజలందరూ సహకరించాలన్నారు.

ఉత్సవాలకు అయ్యే ఖర్చుకు కొంత డబ్బు, ధాన్య సహాయాన్ని ప్రజలు కొందరు ప్రకటించారు.

కృష్ణాజిల్లా బాల్ బాడ్మింటన్ అసోసియేషన్

విజయవాడ, డిసెంబరు 13

కృష్ణాజిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఏర్పాటు సమావేశం డిసెంబరు 14 న శ్రీ ఎస్. జి. ఆర్. ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది.

సమావేశంలో ఎన్నికలు జరిగాయి.

గౌరవ పోషకులుగా శ్రీ జి. వి. రావు (మున్సిపల్ వైస్ చైర్మన్), శ్రీ ఎస్ వెంకటనారాయణ (ఆర్. టి. సి. డిస్ట్రిక్టు మేనేజరు) శ్రీ డి. వి. ఎల్ ఎన్. మూర్తి (డిప్యూటీ డివిజనల్ కమిషనర్) శ్రీ కె. పూర్ణానందం (వార్డుకౌన్సిలర్) శ్రీ వి. జి. బెనర్జీ (ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్)

గౌరవాధ్యక్షులుగా డా॥ వి. ఎస్ శాస్త్రి అధ్యక్షులుగా శ్రీ వి. పాండురంగారెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు శ్రీ కె. వి. రాజారావు, కె. రాజారావు ఎస్. రాంప్రసాద్, మరో ఇద్దరిని నూజివీడు, గుడివాడనుండి ఎన్నికే చేశారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ రాబర్టసన్, కార్యదర్శులు శ్రీ సరిదాసామయ్య. శ్రీ వి. సాంబశివరావు కోశాధికారిగా శ్రీ బొప్పా సుబ్రహ్మణ్యం మరో 10 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నిక జేశారు.

బెల్లంపల్లిలో రైల్వే వర్కర్స్ యూనియన్ బ్రాంచి ఏర్పాటు

విజయవాడ డిసెంబరు 13

బెల్లంపల్లిలో సౌత్ సెంట్రల్ రైల్వే వర్కర్స్ యూనియన్ బ్రాంచి డిసెంబరు 14 వ తేదీ ఏర్పాటయింది

బ్రాంచీని ఏర్పాటు చేయడానికి జరిగిన జనరల్‌బాడీ సమావేశానికి శ్రీ యర్ వి రమణారావు అధ్యక్షత వహించారు.

బ్రాంచి అధ్యక్షులుగా శ్రీ మైసయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీ జె కుమారస్వామి, కార్యదర్శిగా శ్రీ యం యం వేణుగోపాల్, సంయుక్త కార్యదర్శులుగా శ్రీయుతులు శ్రీకాంతయ్య శ్రీ దాస్, అగ్గైజి గ్ కార్యదర్శిగా శ్రీ యస్. వి. రమణరావు కోశాధికారిగా శ్రీ రాజ్ మహమ్మద్ మరి సలుగురు సభ్యులతో కమిటీని ఎన్నుకున్నారు.

ప్రధాని 20 అంశాల అర్థిక కార్యక్రమాన్ని జయప్రదిస్తూ, ముజిబుర్ రహ్మాన్. అయన సహచరుల దారుణ హత్యను ఖండిస్తూ సమావేశం తీర్మానాలు చేసింది.

సడికూడిలో

గుంటూరుజిల్లా సడికూడిలో సౌత్ సెంట్రల్ రైల్వే వర్కర్స్ యూనియన్ బ్రాంచి ఈనెల 7 వ తేదీన ఏర్పాటయింది

ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో యూనియన్ డివిజనల్ కమిటి కార్యదర్శి శ్రీ వి వేణుగోపాలరాజు సహాయ కార్యదర్శి శ్రీ ఎ. వి. ఆర్. శర్మ, కమిటీ సభ్యులు శ్రీ కె. ఆంజనేయులు రిలీవింగ్ ఎ ఎస్. యం శ్రీ పెంటయ్య, కార్మిక నాయకులు శ్రీ యం. అప్పిరెడ్డి ప్రసంగించారు

ఈ సమావేశానికి శ్రీ అమరయ్య అధ్యక్షత వహించారు.

అధ్యక్షులుగా శ్రీ పీర్ అహ్మద్, ఉపాధ్యక్షులుగా శ్రీ ఎం అప్పిరెడ్డి కార్యదర్శిగా శ్రీ శ. పెంటయ్య మరికొందరు సభ్యులతో బ్రాంచి కమిటీ ఏర్పాటయింది.

ప్రధాని 20 అంశాల అర్థిక కార్యక్రమాన్ని జయప్రదిస్తూ సమావేశం తీర్మానించింది

కుటుంబ నియంత్రణను నిర్బంధ విధానంగా చేయడాన్ని ఖండిస్తూ, కుటుంబ నియంత్రణ అదనపు కార్యక్రమాలను కార్మికులకు నచ్చచెప్పడం ద్వారా అమలు జరిపాలని సమావేశం తీర్మానించింది.

ఇర్వెన్ గ్రామ పట్వారీ అక్రమం

తాలూకా యువజన సమాఖ్య విజ్ఞప్తి

కల్వకుర్తి, డిసెంబర్ 13

మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తి తాలూకా ఇర్వెన్ గ్రామ పట్వారీ యస్. వెంకట నర్సింహారెడ్డి అవినీతి ఆర్. డి. ఓ వద్ద రక్షితి కలుదారుడైన శ్రీ కటారి సత్యయ్యకు బదులుగా వంగూరు వెంకటయ్య అన వ్యక్తిని తీసుకొచ్చి నాకు యీ భూమి వద్దు అనే తప్పుడు సాక్షాన్ని భూస్వామికి అనుకూలంగా యిప్పించాడు

ఈ విషయం తెలిసిన అవనం కొలదాడు తనకు జరిగిన అన్యాయాన్ని గురించి ఆర్. డి. ఓ కు దరఖాస్తు పెట్టుకొన్నాడు.

ఇలాంటి ఫోర్జరీ పని చేసిన గ్రామ పట్వారీని వెంటనే తొలగించాలని, అనేక దాడులకి న్యాయం కలిగించాలని తాలూకా యువజన సమాఖ్య అధికారులకు విజ్ఞప్తి చేసింది,

(వి వి)

సమిశ్రగూడెంలో పేదల ఇళ్లు పీకించిన భూస్వామి

విజయవాడ, డిసెంబరు 8

సమిశ్రగూడెంలోని పి డబ్ల్యు. డి సర్వంలోగల 40 సంవత్సరాలుగా ఇండ్లు నిర్మించుకొని నివసిస్తున్న ఎజలను అక్కడి నుండి తీసివేయాలనే ఉద్దేశ్యంతో స్థానిక భూస్వామి శ్రీ బొర నూనెన్న వారనెంటు శ్రీ బొల్లా వెంకటరత్నం ఈ భూమిని 50 సంవత్సరాలు లీజుకు తీసుకొన్నామని దౌర్జన్యంగా కొన్ని పాకలు పీకివేయించారు

దీనిపై ఇటీవల ఈ జిల్లా పర్యటనకు వచ్చిన విద్యాశాఖామాత్యులు శ్రీ నుంచిరి వెంకట కృష్ణారావుకు సూపరింటెండెంట్ ఇంజనీర్‌కు ఆపేటలు మెమొరాండం సమర్పించారు.

ఈ స్థలానికి సంబంధించి ధవళేశ్వరం సూపరింటెండెంట్ ఇంజనీరు శ్రీ హనుమంతరెడ్డి విచారణకు వచ్చినప్పుడు నానికక్కమ్యూనిస్టు నాయకులు శ్రీ మారెళ్ల నరసింహారావు, శ్రీ టి వి రత్నం లీజుకు తీసుకొన్నవారు చేసే ఎనుల గురించి వివరించారు ఇంకా వీరు ఈ దోడ్డా ఇటుకలు తయారుచేయుచున్నారని, బూడిద మట్టిగుడ్డలు వేసినవి చూపించారు.

ఈ పాకలలో నివసించు కుటుంబాలవారు వచ్చి శ్రీ బొల్లా వెంకటరత్నం చేయుచున్న దౌర్జన్యాలను గురించి అప్పుడే వీరు లీజుకు తీసుకొన్న ఈ భూమిలో కొంత భాగాన్ని నిర్మాణం కొరకు అమ్మారని వివరించారు.

కాపున ఈ విషయంపై ప్రభుత్వంవారు తక్షణ చర్యలు తీసుకొని వారికిచ్చిన లీజును రద్దు చేసి తమకు ఇండ్లస్థలాలకొరకు పట్టాలు ఇప్పించవలసినదిగా కోరారు.

నిడదవోలులో విద్యార్థుల దినోత్సవం

ఇటీవల క్రిస్టియన్ మిషనరీలు నడుపుతున్న హైస్కూలు, కాన్వెంటు విద్యార్థులకు అటం వాటల పోటీలు జరిగిన పిందట బహిరంగ సభ జరిగింది సభలో విద్యార్థులు వివిధ రకాల వేషధారణ, పాటలు, నృత్యాలతో ప్రదర్శనలు యిచ్చారు చక్కని పిల్లలకు బహుమతులు ప్రదర్శించారు

మిగిలిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అండ్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ వార్షికపు శ్రీ ఎ అమృతరావుగారు బహుమతులందజేశారు.

సభలో లైన్స్ జిల్లా డిప్యూటి గవర్నరు శ్రీ కొత్తపల్లి రామారావు ఉపన్యసించారు సంస్థ తరపున కరస్పాండెంటు శ్రీ తోడి కొయినాటి అభినందనలతో సభా కార్యక్రమం ముగిసింది.

పిల్లల వ్యాధులు, ఆరోగ్యం అను అంశంపై ప్రసంగం

లైన్స్ క్లబ్ సమావేశంలో కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజి ప్రొఫెసర్ డా॥ పి. యస్. కృష్ణమూర్తి "పిల్లల ఆరోగ్యం వ్యాధులు" అను విషయంపై మాట్లాడారు. సభకు లైన్సు అధ్యక్షులు శ్రీ పి. రామచంద్రారావు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ యస్. సుబ్రహ్మణ్యం క్లబ్ కార్యకలాపములు వివరించారు ముఖ్య అతిథి డా॥ శ్రీ పి. రామచంద్రారావుకు పరిచయం చేసారు లైన్సు డిప్యూటీ గవర్నరు శ్రీ కొత్తపల్లి రామారావుకూడా మాట్లాడారు. పిల్లకులు అడిగిన కొన్ని ప్రశ్నలకు డా॥ కృష్ణమూర్తి వివరణలు ఇచ్చారు. క్లబ్ కార్యదర్శి అభినందనలతో సభ ముగిసింది

మున్సిపల్ వర్కర్స్ సమావేశం

కొప్పోలు, డిసెంబరు 13

పశ్చిమ గోదావరిజిల్లా కొప్పోలు మున్సిపల్ వర్కర్సు సమావేశము ఇటీవల జరిగింది సమావేశంలో కార్మిక నాయకులు శ్రీ టి వి. రత్నం, శ్రీ బొప్పా సూర్యారావులు. రాష్ట్ర కార్యవర్గ సమావేశ సిద్ధాంతాలు, ఇటీవల రాష్ట్ర నాయకులు ప్రభుత్వంవద్దకు రాయబారం వెళ్ళిన విషయాల గురించి తెలిపారు

సమావేశంలో జిల్లా వ్యవసాయ కార్మిక నాయకులు శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణ పాల్గొన్నారు.

నిడదవోలులో

నిడదవోలులో మున్సిపలు వర్కర్సు సమావేశము జరిగింది సమావేశంలో శ్రీయుతులు టి వి రత్నం బొప్పా సూర్యారావులు యూనియన్ సమస్యలపైన, రాష్ట్ర కార్యవర్గ నిర్ణయాలు స్థానిక సమస్యలపైన మాట్లాడారు హైదరాబాదు ప్రజా ప్రదర్శనకు అవసరమైన ఎర్పాటు చేయాలని నిర్ణయించారు.

(వి వి)

త్రాగు నీటిలో మలం పెట్టిన భూస్వామి అమానుష దుశ్చర్య

తాలాయిపాడులో

నూజివీడు పేట డిసెంబరు 13

నెలూరు జిల్లా నూజివీడుపేట తాలూకాలోని తాలాయిపాడు గ్రామ భూస్వామి పేడలు వాడుకోలేనప్పుడు, తాగునీటి బోరు ఎ పుల్ ఇటీవల మలం పెట్టించిన దారుణ ఉదంతం ఒకటి బయటపడింది

ఈ గ్రామంలోని 60 మంది దళిత పేదరైతులు, తెండిన బావిలో ఇనుపపెట్టించి సురక్షితంగా నీరు లభ్యమయ్యేలా చేస్తానని అగ్రకుల భూస్వామి వారిని నమ్మించి ఇనుపను పెంచాడు దానివల్ల బావిలోని నీరు తన బోలాలకు మళ్ళించి తన పశువులకు తాగించుకున్నాడు.

కొన్నాళ్ళకు బావిలోని నీరు ఎండిపోగా అందులో బోరును దింపి రక్షిత మంచినీరు పొందగలిగి ఆరైతు కుటుంబాలను నీరు తీసుకు వెళ్ళడానికి అనుమతి ఇచ్చాడు

అయితే వారు తన ఎనుకకు రాలేదని వ్యవసాయం చేసుకుంటున్నారనే కక్షతో అన్నలలో ఎండిన కలిసి గ్రామంలోని 60 కోళ్ళను కిరాతకంగా చంపేశాడు

ఈ విషయంపై వారు నాయుడుపేట పోలీసు స్టేషన్‌లో రిపోర్టు చేసినప్పటికీ కక్షతో మహోగ్రుడైన భూస్వామి మరో పత్రం కొలాయి మందినీటిలో తెచ్చుకుంటున్న అక్కడలో పూర్తిగా మలాన్ని పెట్టించాడు

సర్ మున్సిపల్ రిజిస్ట్రారు తీసివేయమని చెప్పినా ఆయనకు అ భూస్వామి ఎట్టి చర్యా తీసుకోలేదు.

తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం తరపున గూడూరు సబ్-కలెక్టరుకు, నూజివీడు పేట తహసీల్దారుకు అనేక పర్యాయములు చేసుకున్నా నిమ్నకు నిరాక్షిణ్యంగా ఎట్టి చర్యలు తీసుకోకుండా వున్నారు

ఇ కా ఇలానే అన్యాయం జరిగే కక్షంలో ఇకక్కడి పేదవారు మ చిపిళ్ళకు నోచుకోక అనేక యిబ్బందులకు గురియై అవకాశ ముందని అందువల్ల పశువ్వి వెంటనే కదిలి ఆ భూస్వామి దుశ్చర్యపట్ల కఠినంగా వ్యవహరించి తగు చర్య తీసుకోవాలని మందినీటి సౌకర్యం కల్గించి పేదలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. (వి వి)

అరుంధతీయుల స్మశానాన్ని కాజేసిన భూస్వాములు

నూజివీడుపేట డిసెంబరు 13

నెలూరు జిల్లా నూజివీడుపేట తాలూకా నాయుడుపేట పంచాయితీ కానూరు గ్రామంలో అరుంధతీయుల స్మశాన భూమి 3 ఎకరాల 71 సెంట్ల విస్తీర్ణాన్ని ఈఅమాయక అరుంధతీయులకు తెలియకుండా స్థానిక కరణం 1962 లో పోలీసు కానిస్టేబుల్ శ్రీ బాబే సాహెబ్ పేరి పట్టా చేయించాడు

గ్రామంలోని పెద్ద భూస్వాములైన శ్రీ ముప్పాళ్ళ కృష్ణంరాజు శ్రీ కిరాటి నారాయణరాజులు ఆ పేరు 2 ఎకరాలు కొన్నామని చెప్తూ హరిజనులను ఈ స్థలంలోకి రానివ్వడంలేదు

ఈ విషయాన్ని గూడూరు సబ్ కలెక్టర్‌కు వ్యవసాయ కార్మిక సంఘం తరపున దరఖాస్తుచ్చుకోగా అ పట్టాను రద్దు చేస్తున్నట్లు కోర్టు అప్పట్టాను రద్దు చేస్తూ తీర్పునిచ్చింది.

నాయుడుపేట పిర్కా వ్యవసాయ కార్మికుల సదస్సు

నూజివీడుపేట, డిసెంబరు 13

నెలూరు జిల్లా నూజివీడుపేట తాలూకా నాయుడుపేట పిర్కా వ్యవసాయ కార్మికుల సదస్సు ఈ నెల 23 న శ్రీ జయరామయ్య అధ్యక్షతన జరిగింది.

8 గ్రామాల నుండి ముఖ్యకార్యకర్తలు వ్యవసాయకార్మికులు 600 మంది హాజరైనారు. ఈ సమావేశంలో నెల్లూరు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ యం వీరయ్య, గూడూరు డివిజన్ సంఘ కార్యదర్శి శ్రీ సోహెల్ రమణయ్య తె వి. నారాయణ నూజివీడుపేట తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి కె. కోటంరాజు రెడ్డి యువజన సంఘ నాయకులు యం. పార్థసారథులు 20 అంశాల కార్యక్రమం పైన వ్యవసాయ కార్మికుల సంఘ విస్తరణం పైన వివరించడం జరిగింది

పిర్కాలో వెయ్యి సభ్యత్వం చేర్చాలనుకు నిర్ణయించారు కానూరు ఖండం భూములను పేదలకు పంచాలని యిప్పటికి కోరుతూ తీర్మానించారు 10 మందితో కమిటీని ఎన్నుకున్నారు.

అధ్యక్షులుగా యాలమర్రి సుబ్బారామయ్య, ఉపాధ్యక్షులుగా అ జయ్య ప్రధాన కార్యదర్శిగా దారా వెంకటయ్య శాఖ, సహాయ కార్యదర్శిగా వెంకట శిష్టయ్య కోశాధికారిగా కంచి పెద్దమల్లు ఎన్నికయ్యారు

అన్నదాన సత్రానికి ధర్మకర్తల నియామకం

గుడివాడ డిసెంబరు 13

ఇటీవల స్థానిక పుంటపాల నాగభూషణం అయ్యవైశ్య అన్నదాన సత్రమునకు పట్టణ అయ్యవైశ్య యువజనసంఘ సభ్యులయిన నర్వశ్రీ పుంటపాల భాస్కరి శీతారామమూర్తి విస్సంశెట్టి కుటుంబరావు కొత్త కోదండరామయ్య గిజవల్లి వెంకటవుర్గయ్య దర్శి వెంకటనరసింహారావు ధర్మకర్తలుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు నియమించిరి

ఇటీవల నవ తేదీన యీసత్రంలో ఎందో మెట్టు ఇనస్పెక్టరువారి సమక్షమున సభ్యులచే ప్రమాణ స్వీకారం జరిగిన అనంతరం ఏకగ్రీవంగా శ్రీయుతులు పుంటపాల భాస్కరశీతారామమూర్తిని చైర్మన్‌గా ఎన్నుకొనిరి పాలక వర్గమును అభినందిస్తూ అయ్యవైశ్య యువజన సంఘం తరపున సంఘ అధ్యాక్షులయిన శ్రీ ఉంటా సీతయ్యచే సభ్యులను సన్మానించిరి ఈ సంప్రదాయముగా జరిగిన ఉత్సవానికి పట్టణ వైశ్యసంఘ అధ్యక్షులు శ్రీ యం. వి. యస్ బ్రహ్మానందం, శ్రీ పుట్టి మోహనరావు, శ్రీ మామిడి రామకృష్ణ పెద్దలు, అధికారులు అనధికారులు ప్రముఖులు వైశ్యోదయులు హాజరయ్యారు

(వి. వి.)

పాల్వంచ వైశ్యులచే రు. 15 వందల నిధి

పాల్వంచ, డిసెంబరు

ప్రదేశ వైశ్య మహాసభ అధ్యక్షులు శ్రీ రోశయ్య ఇటీవల పాల్వంచ పట్టణ సందర్శనగా సాధిక పాల్వంచ వైశ్యులకు 1500 లు నిధిని సమావేశంలో సమర్పించారు.

వీరివెంట ప్రదేశ వైశ్య మహాసభ కార్యదర్శి శ్రీ ప్రభాకరం ఇమ్మంతల్ల వైశ్య ప్రముఖులు శ్రీ గోల్లా బాలరావు శ్రీ మీనల్లి సదన్ హోరావు శ్రీ కటక గురు తదితరులు ఉన్నారు.

శ్రీ రోశయ్య మాట్లాడుతూ వైశ్య మహాసభ అన్నంత మాత్రాన ఇది పర్వ వైశ్యులకే పరిమితం కాదని, మా సంఘం ఉద్దేశ్యం వైశ్యులు కూడా రాజకీయాలలో పాల్గొని పాలితప్పిన్నిధికి కొడిగడతలెత్తాలని

వైశ్యులలో పేదలుండిన విద్యార్థుల అభివృద్ధి కొరకై సంఘం తరపున పథకాలు రూపొందించి అమలు చేయుటకు దీనికి వైశ్యులు తా సహకరించాలని కోరారు

స్థానిక సభ్యత్వసంఘ అధ్యక్షులు శ్రీ మదీనా ఎత్తి రామలింగం అ నిధిని సమర్పించారు

శ్రీ బాలకోటయ్య వందన సమర్పణతో సమావేశం ముగిసింది. (వి వి)

రావులు యూనియన్ సమస్యలపైన, రాష్ట్ర కార్యవర్గ నిర్ణయాలు స్థానిక సమస్యలపైన మాట్లాడారు హైదరాబాదు ప్రజా ప్రదర్శనకు అవసరమైన ఎర్పాటు చేయాలని నిర్ణయించారు. (వి వి)

చిన్నాయగూడెంలో సభ

20 అంశాల కార్యక్రమాన్ని బలపరుస్తూ

చిన్నాయగూడెం, డిసెంబరు 13

ఇటీవల పశ్చిమ గోదావరిజిల్లా చిన్నాయగూడెం గ్రామంలో గోదావరిజిల్లా సమితి అధ్యక్షులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

సభలో సాధిక కమ్యూనిస్టులు శ్రీ పాలి వెంకట్రావు జిల్లా రైతుసంఘం కార్యదర్శి శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణ 20 అంశాల కార్యక్రమాన్ని బలపరుస్తూ ప్రసంగించారు.

చిన్నాయగూడెం రూరల్ బ్యాంక్ వారు యిచ్చిన 8 లక్షలను సభలో శ్రీ అల్లూరి సత్యరాజుకు పంచిపెట్టారు.

గ్రామ సర్పంచ్ శ్రీ గుడా చిదానంద స్వాగతం పలికారు రూరల్ బ్యాంకు కార్యదర్శి వందన సమర్పణ గావించారు. (వి. వి.)

ఘనపురంలో కామ్రేడ్ నారాయణ సంతాప సభ

ఘనపురం, డిసెంబరు 8

అమరజీవి శ్రీ నారాయణరావు సంతాప సభ ఇటీవల ఇక్కడ జరిగింది

ఈ సభకు చుట్టుప్రక్కల గ్రామాల నుండి వచ్చిన 800 మంది ఎర్రజెండాలతో వారి పోటోను బండిపై ఊరేగింపు జరిగింది

నాయంత్రం జర

1978-79 నాటికి వెయ్యి కోట్ల ఎగుమతి లక్ష్యం : కేంద్ర మంత్రి శ్రీ జార్జి వెల్లడి

లోపాల్, డిసెంబరు 13

దేశంలో ప్రస్తుత పారిశ్రామిక వాతావరణం మెరుగుపడినదృష్ట్యా, 1978-79 నాటికి వెయికోట్లరూపాయల విలువచేసే పారిశ్రామిక ఇంజనీరింగ్ విద్యుత్ పరికరాలను ఎగుమతి చేయడానికి భారత ప్రభుత్వం ఒక పథకాన్ని చేపడుతున్నట్లు కేంద్ర భారీ పరిశ్రమల శాఖ స్టేట్‌మంత్రి శ్రీ ఎ. వి. జార్జి నేడిక్కడ తెలిపారు.

ప్రస్తుతం భారీపరిశ్రమల పరికరాల ఎగుమతి సంవత్సరానికి రు 360 కోట్ల మేరకు వుంది.

నివేశనలోనూ, అభివృద్ధిలోనూ దాదాపు తమతో సమానంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో అత్యంత అభివృద్ధి చెందిన దేశంగాను అభివృద్ధి చెందిన దేశాలు ప్రస్తుతం భారత్‌ను గుర్తించాయని అయన యిక్కడ ఒక పత్రికా సమావేశంలో తెలిపారు.

"ఆ దేశాలమధ్య ఈ గుర్తింపు బాగా వినియోగపడుతుందని అయన చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం ఒక హ్యూహాన్ని రూపొందిస్తున్నదని. దీని క్రింద భారీ పరిశ్రమలు తమ పరికరాలను ఎగుమతి చేయడానికి అవకాశం కల్గుతుందని. అభివృద్ధిహామా వివిధ దేశాలనుండి ఇప్పటికే వస్తున్నాయని అయన అన్నారు.

స్వదేశీ భారీపారిశ్రామిక అభివృద్ధి ప్రగతి వేగాన్ని నిర్ధారించేందుకు ముందు ఎంతైనా అవసరముందని అయన చెప్పారు.

సిల్కు ఉత్పత్తి పెరుగుదల

కలకత్తా, డిసెంబరు 13

దేశంలో గత పాంచ వార్షిక ప్రణాళికలో సిల్కు ఉత్పత్తి 24 శాతం పెరిగింది.

1971-72 లో దాదాపు 124 లక్షల కిలోల గ్రాముల సిల్కు ఉత్పత్తి కాగా, 1974-75 కు అది 30 లక్షల కిలోలకు పెరిగింది.

సిల్కు ఉత్పత్తితో పాటు ఎగుమతి కూడా పెరిగిందని అధికారవర్గాలు పేర్కొంటాయి.

1970-71 లో కేవలం రు 3. లక్షల విలువగల పట్టు ఎగుమతి కాగా గత సంవత్సరం రు 13 కోట్ల విలువగల పట్టు ఎగుమతి అయింది.

775 గ్రామముల బంగారు నగలు పట్టివేత

మద్రాసు, డిసెంబరు 13

నగరంలోని పాత వాషర్‌మన్ పేట ప్రాంతానికి చెందిన ప్రముఖ నగల వర్తకుని యింటిపై కేంద్ర ఎక్సైజు అధికారులు యిటీవల దాడి చేసి రు 34 వేల విలువ చేసే 775 గ్రాముల బంగారు బంగారు ఆభరణాలున్నట్లు కనుగొన్నట్లు తెలిసిన యిక్కడి ఎత్రికలకు పేర్కొనడం చేసిన ఒక అధికారి ఎకటనలో వెల్లడైంది.

ఈ సందర్భంగా ఒక వ్యక్తిని అరెస్టు చేసి, తర్వాత బెయిలిపై విడుదల చేయడం జరిగింది

దర్యాప్తు యింకా కొనసాగుతూనే వుందని అధికారవర్గాలు తెలిపింది.

స్టీలు ఉత్పత్తిదారుని సంస్థలపై సోదాలలో రు. 1.20 లక్షలు స్వాధీనం

మద్రాసు, డిసెంబరు 13

గత వారంలో నగరంలోని ఒక వెయిలేని సీలు ఉత్పత్తిదారుని అవరులు, వ్యాపారి, ఇంటిపై అధికారులు శాఖ అధికారులు దాడి చేసి జరిపినసోదాలో రు 1.20 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు.

దొంగ లెక్కలకు సంబంధించిన పుస్తకాలు ఎత్రాలు కూడా ఈ సోదాలో బయటపడినట్లు ప్రభుత్వం విడుదల చేసిన ఒక ఎత్రిక ప్రకటన తెలుపుతోంది.

దాచి పెట్టబడిన అదాయం దాదాపు రు 8 లక్షలుండుందని అంచనా ఈ కేసును యింకా విచారిస్తున్నారు.

మద్రాసుకు చెందిన ఇన్ స్పెక్షన్ డిప్యూటీ డైరెక్టరు శ్రీ కె. ఎ. రాజన్ ప్రత్యేక్షణలో తమిళనాడు అదాయపు పన్ను కమిషనర్ శ్రీ యం. వి. కె. వారియర్ ఈ సోదాలను జరిపారు.

రాష్ట్ర విద్యుత్ బోర్డులకు రుణాలు

జీవిత భీమా సంస్థచే

బొంబాయి డిసెంబరు 13

గత సవంబరులో జీవిత భీమా సంస్థ రుణాలద్వారా రు. 10.63 కోట్లను, బాండ్ల ద్వారా రు. 2.25 కోట్ల మేరకు ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర విద్యుత్ బోర్డులకు విస్తరించ చేసింది.

ఎంకౌంట్లకు రు 4.28 కోట్లు, మధ్య ప్రదేశ్‌కు రు. 3.65 కోట్లు, మైసూర్ విద్యుత్ సంస్థకు రు. 2.50 కోట్లు చొప్పున రుణాలుగానూ, ఒరిస్సాకు రు. 1.25 కోట్లు, ఉత్తర ప్రదేశ్‌కు రు 1 కోటి బాండ్ల రూపంలోనూ యివ్వనట్లు యల్. ఐ. సి నిన్న ఒక పత్రికా ప్రకటనలో తెలిపింది.

మహిళల ఆరోగ్యంపై సదస్సు

న్యూఢిల్లీ, డిసెంబరు 13

అంతర్జాతీయ మహిళా సంవత్సరం కార్యక్రమంలో భాగంగా మహిళల ఆరోగ్యంపై డిసెంబరు 23 న సదస్సు జరుగుతుంది.

ఈ సదస్సును ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ప్రారంభిస్తారు

పరిశ్రమలలో మహిళా సదస్సులు, కాన్సర్ గుండెజబ్బులు మొదలైన వాటిపై సదస్సు చర్చిస్తుంది.

బీహార్‌లో 35 వేల ఎకరాల మిగులు భూమి సేకరణ

పాట్నా, డిసెంబరు 13

భూసంస్కరణ పరిమితి చట్టం క్రింద ఇప్పటికి 35 వేల ఎకరాలమిగులు భూమిని సేకరించడం జరిగిందని బీహార్ రెవెన్యూ శాఖ స్టేట్ మంత్రి శ్రీ కాంతేశ్వరీ ఆజాద్ నిన్న శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించారు.

అందులో 6 వేల ఎకరాలు సాగులేని పేదలకు అందాయి.

భవిష్యత్తులో పాట్నాను వరదల నుండి గురి కాకుండా రక్షించేందుకు బీహార్ ప్రభుత్వం ప్రత్యేక ఎత్రికను రూపొందించింది. రెవెన్యూమంత్రి రాంజైపాల్ సింగ్ తెలిపారు.

పత్రికన్ని కేంద్రం ఆమోదానికి పంపామని కూడా తెలిపాయి.

సి. ఐ. ఏ.కు సహాయకులుగా మతాధికార్లు

వాషింగ్టన్, డిసెంబరు 13

విదేశాల్లో సమాచారాన్ని రాబట్టేందుకు సి. ఐ. ఏ. అధికారులు మతాధికార్ల సహాయ సహకారాలనుకూడా తీసుకుంటున్నారు.

ఇకముందు కూడా వారి సహాయ సహకారాలు పొందడం కొనసాగించవలసిందిగా పోప్ ప్రభుత్వం సి ఐ ఏ అధికార్లకు సూచన విడుదలని అమెరికా సెనెటర్ హాబర్‌ఫీల్డ్ నేడిక్కడ ప్రకటనలో తెలిపారు

ఇలాటి అప్రతిష్ఠాకరమైన పనులు మతాధికార్లను వాడుకోవడం వినియోగించే పద్ధతికి స్వస్తి చెప్పవలసిందిగా కోరుతూ తాను త్వరలో ఒక లేఖ ప్రధాన పెట్టబోతున్నానని అయన తెలిపారు.

విదేశాలలో తమ మతాధికార్లను ఇలా వినియోగించుకోవడంవల్ల అమెరికా కేథలిక్ చర్చి అప్రతిష్ఠ పాలవుతుందని అయన అన్నారు

ఈ పద్ధతికి వెంటనే స్వస్తి చెప్పవలసిందిగా కోరుతూ తాను ఈ సెప్టెంబరులో సి. ఐ ఏ డైరెక్టర్ కోల్బీకు, అధ్యక్షుడు ఫోర్డ్‌కు లేఖ రాశానన్నారు

తంతి-తపాలా సౌకర్యాల వివరాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 13

ఈ సంవత్సరం అక్టోబరు 1 వ తేదీ నాటికి దేశంలోని తపాలా కార్యాలయాల సంఖ్య 1,17,234 వి టి లో 1,05,324 తపాలా కార్యాలయాలు గ్రామ ప్రాంతాలలోనే వున్నాయి గ్రామప్రాంతాలలోనూ, మెట్టకడిన పట్టణ ప్రాంతాలలోనూ మెరుగైన తపాలా సదుపాయాలు కల్పించడంలోసం తంతి-తపాలా శాఖవారు కొన్ని ప్రయోగాలను నిర్దేశించారు. ఇందువల్ల ఈ ప్రాంతాలలో తపాలా ఆదాయం రాకపోయినప్పటికీ కొత్తగా తపాలా కార్యాలయాలు తెరవడం ప్రారంభమవుతున్నది.

ప్రస్తుతం దేశంలోని గ్రామాలలో 58.5 శాతం గ్రామాలకు ప్రతిరోజూ, 23.4 శాతం గ్రామాలకు వారానికి మూడుసార్లు, 11.1 శాతం గ్రామాలకు వారానికి రెండుసార్లు, 6.1 శాతం గ్రామాలకు వారానికి ఒక్కసారి తపాళా బట్వాడా అవుతున్నాయి. వారం కన్నా ఎక్కువ కాలానికి ఒకసారి తపాళా బట్వాడా అయ్యే గ్రామాల సంఖ్య చాలా తక్కువ. ఒకశాతం కన్నాకూడా తక్కువ. ఇలాంటి గ్రామాలకూడా తపాళా బట్వాడా మెరుగుపరచి వాటి సంఖ్య తగ్గించడానికి ప్రయత్నం జరుగుతున్నది.

ప్రతి తపాలా కార్యాలయం సగటున 4,669 మందికి ఉపయోగ పడుతున్నది

2 లక్షలకుపైగా చౌక దుకాణాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 13

దేశంలో ప్రస్తుతం 2 లక్షల 13 వేలకు పైగా చౌక దుకాణాలు వాటికనుగుణంగా సహకార సంఘాలు ఉన్నాయి. వీటివల్ల 4 కోట్ల 70 లక్షల మందికి ప్రయోజనం కలుగుతుంది.

కిరోసిన్ అమ్మడానికి దేశంలో లక్ష 28 వేల దుకాణాలు తెరిచారు. కంట్రోల్ వస్త్రాలు అమ్మే దుకాణాల సంఖ్య 28 వేలు. వంటకు తాడే బొగ్గు అమ్మే దుకాణాల సంఖ్య 6 వేలు. ఈ దుకాణాలలో 75 శాతం గ్రామీణ ప్రాంతాలలోనే ఏర్పాటు చేశారు.

1974-75 లో దేశం మొత్తంలో జరిగిన కంట్రోల్ వస్త్రాల అమ్మకాలలో గ్రామ ప్రాంతాలలో జరిగిన అమ్మకాలు 80 శాతం ఉన్నాయి.

సంఘటితం కాని పారిశ్రామిక కార్మికులకు ప్రావిడెంటుఫండు

కేంద్ర కార్మిక మంత్రి ప్రకటన

భువనేశ్వర్, డిసెంబరు 13

సంఘటితంకాని రంగాలతో సహా పలు సెక్షన్లకు చెందిన కార్మికులను ప్రావిడెంటు ఫండు చట్టం క్రిందికి తీసుకురావాలని కేంద్రం ఆలోచిస్తున్నట్లు కేంద్ర కార్మిక మంత్రి శ్రీ రఘునాథరెడ్డి నేడు చెప్పారు

ప్రాంతీయ ప్రావిడెంటుఫండు కమిషనరు కార్యాలయ భవన ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహిస్తూ ప్రావిడెంటు ఫండుసంస్థ అన్నివర్గాల కార్మికులను సంతృప్తి పరచలేక పోతోందనీ, అయితే పరిస్థితిని మెరుగు పరచేందుకు ఎల్లప్పుడూ కృషి జరుగుతూనే వుందనీ చెప్పారు. ఎత్తి ఆపీసు వెనుక ప్రతిపైలూ విషయంలోను ఏదో ఒక మానవ సమస్య వుంటూనే వుందనీ, వాటి విషయంలో ఎటిష్టవంతమైన నిర్ణయాలు తీసుకుంటే గాని, భవనాల నిర్మాణం అర్థరహితమనీ అన్నారు.

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీమతి నందినీ శతపథి భవనానికి ప్రారంభోత్సవం చేశారు కార్మికులు ప్రావిడెంటు ఫండులో తమభాగం చెల్లించినా, తాదాదాపు పూర్తి ప్రయోజనం పొందలేక పోతున్నారనీ యజమానులు తాము చెల్లించవలసిన వాటా చెల్లించక పోవడమే అందుకు కారణమని చెప్పారు.

అలీన దేశాల్లో ఖనిజ వనరుల జాతీయకరణ : ఐ. రా. స లో తీర్మానం ఆమోదం

ఐ. రా. స, డిసెంబరు 13

సంపన్న-పేద దేశాల మధ్య సంబంధాల సంస్కరణ దృష్ట్యా. పేద దేశాలు తమ దేశాలలోని స్థానిక ఖనిజ వనరులను జాతీయం చెయ్యడానికి వీలు కల్పించాలి అలీన దేశాల దృక్పథాన్ని ప్రతిఫలించేలా ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నిన్న రాత్రి ఐ. రా. స జనరల్ అసెంబ్లీ ధృవీకరించింది

అలీన దేశాలు చేసిన విజ్ఞప్తులు రెండు పత్రాలలో పొందు పరచబడినట్లు అధికారులు తెలిపారు. ప్రధాన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ స్థానంలో కార్యాచరణ పథకం ఆ తీర్మానంలో పేర్కొన్నారు

అంటే ఆ తీర్మానాన్ని, పాశ్చాత్య సంపన్న దేశాలు అధిక సంఖ్యలో బలపరచలేదు తీర్మానంపై అనుకూలంగా 114 దేశాలు, మూడు దేశాలు మాత్రం వ్యతిరేకంగాను ఓటు చేయగా ప్రధానమైన పాశ్చాత్య దేశాలు 11 ఓటింగులో పాల్గొనకుండా గైరుహాజరయ్యాయి

ఇండొనేషియా సైన్యాల ఉపసంహరణకు డిమాండ్

ఐ. రా. స డిసెంబరు 13

తిమోర్‌లో ఇండొనేషియా పైనికులు జోక్యాన్ని అరికట్టి అక్కడినుంచి ఇండొనేషియా సైన్యాలు వెంటనే ఉపసంహరించుకోవాలని ఐ. రా. స. జనరల్ అసెంబ్లీ తీర్మానంలో కోరింది

మొన్న ఐ. రా. స ప్రత్యేక కమిటీ ఆమోదించిన ఈ తీర్మానాన్ని నిన్న జనరల్ అసెంబ్లీ ఆమోదించింది. తీర్మానానికి అనుకూలంగా 72 దేశాలు ఓటు చేశాయి. పోర్చుగల్ తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. 43 దేశాలు ఓటింగ్‌లో పాల్గొనలేదు

అమెరికా ఆరోపణకు టాంజానియా ఖండన

తమ దేశంలోకి క్యూబా సైనికులు వున్నారని ఆరోపిస్తూ అమెరికా ప్రతినిధి చేసిన ప్రకటనను టాంజానియా ప్రతినిధి పరోక్షంగా ఖండించారు.

సోవియట్ ఆదేశం మేరకు క్యూబా సైనికులు అంగోలా గినీ గినీబిసావ్, కాంగో, సోమాలియా, టాంజానియాలో వున్నారని అమెరికా అధికార ప్రతినిధులు ఒక్కరకటనలో ఆరోపించారు.

11 మందిని చంపిన మదవుటేనుగు

మరో 12 మందికి గాయాలు

ఢాకా, డిసెంబరు 13

గత నాలుగు రోజులలో చిట్టగాంగ్ జిల్లాకు చెందిన అమెరీ మంగల్, దుక్లుహార్ మాక్ గ్రామ గ్రామాలలో ఒక మదవుటేనుగు 11 మందిని చంపేసి, మరో 12 మందిని గాయపరచినట్లు నిన్న యిక్కడికి అకస్మాత్తుగా అందిన వార్తల వల్ల తెలుస్తున్నది.

ఈ మదవు టేనుగు సంగు నదిని దాటి ఇద్దరు వ్యక్తులను చంపిన అనంతరం బస్తాలి కొండల అడవిలో ప్రవేశించినట్లు ఆ వార్తలవల్ల తెలుస్తున్నది.

దీని వల్ల అక్కడి గ్రామాల ప్రజలు అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని జీవిస్తున్నారు.

ప్రజలు సాధారణ జీవితాన్ని, ఆస్తులను నాశనం చేసినందున ఆ ఏనుగును వెంటనే చంపివేయాలని జిల్లా అధికార్లు ఉత్తర్వు చేశారు.

బస్సుతో రైలు ఢీ: 11 మంది మృతి

తూర్పు టొరంటోలో

టొరంటో, డిసెంబరు 13

తూర్పుటొరంటో (కెనడా)లోని ఒకలెవెల్ క్రాసింగ్‌వద్ద ఒక రైలు బస్సును ఢీకొన్న ఫలితంగా 11 మంది నిన్న మృతిచెందారు

ఎంతమందికి గాయాలు తగిలిందీవెంటనే తెలియలేదు.

అయితే కనీసం 11 మంది గాయపడినట్లు తమకు తెలుసునని ఆస్పత్రిఅధికారులు తెలుపుతున్నారు

పశ్చిమ బెంగాల్ యూత్ కాంగ్రెస్ కమిటీ రద్దు

న్యూఢిల్లీ డిసెంబరు 13

యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీమతి అంబికాసోనివన్నిమబెంగాల్ ప్రదేశ్ యూత్ కాంగ్రెస్ కమిటీని రద్దుచేసి నుదీప్‌బందోపాధ్యాయ స్థానంలో రాష్ట్ర కమిటీ మాజీ అధ్యక్షుని గా బిరిజెబరన్ దాస్‌ను నియమించారు.

ప్రధాన కార్యదర్శులుగా బిరిన్ మహంతి దేవప్రసాద్‌రాయ్ పుంటారని ఆ మె చెప్పారు

రాష్ట్రీయ యూత్‌కాంగ్రెస్ సహాధ్యక్షులుగా రాష్ట్రీయ సమాచారశాఖ మంత్రి సుబ్రతో ముఖర్జీ, లోకసభ్యులు లక్ష్మీకాంతపోలీ వుంటారు.

ఐ.ఎన్.టి.యు.సి కేంద్ర మహిళా కార్మిక కమిటీ

న్యూఢిల్లీ డిసెంబరు 13

ఐ.యన్.టి.యు.సి శ్రీమతి సుమిత్రా కులకర్ణి, ఎం. పి (గుజరాత్) అధ్యక్షత క్రింద ఐ. యన్. టి. యు. సి కేంద్ర మహిళా కార్మిక కమిటీని ఏర్పాటు చేసింది

అంతర్జాతీయ మహిళా సంవత్సరం సందర్భంగా శ్రామిక మహిళల ప్రయోజనాల అభివృద్ధికి ఐ. యన్. టి యు సి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలపట్ల నేడిక్కడ జరిగిన కమిటీ సమావేశం సంతృప్తి వ్యక్తం చేసింది.

ఫ్రాన్స్‌తో - ఈజిప్టు మైత్రీ ఒప్పందం

కైరో, డిసెంబర్ 13

ఫ్రాన్స్ అధ్యక్షులు వాలేరిస్కార్డు ప్రస్తుతం జరుగుతున్న తటస్థ పర్యటన సందర్భంగా మైత్రీ, సహకార ఒప్పందంపై సంతకాలు జరుగుతాయని ఈజిప్టు విదేశాంగ మంత్రి ఇస్మాయిల్ ఫాహీ నిన్న ప్రకటించారు.

రేడియో

మంగళవారం డిసెంబరు 16
శక 1897 మార్గశిర్ష 25

హైదరాబాదు (ఎ)

405.4 మీ. (740 కి. హె.)

6.00 వందే మాతరం: 6.10 భక్తి రంజని - రామకృష్ణ పృథ్వీ, అష్టపది, తరంగం: 7.15 జానపద గేయాలు: 7.30 చిత్రసీమ - శాంత నివాసం రామాలయం పాండవ వనవాసం: 8.30 డి. హనుమాన్ శాస్త్రి - వయోలిన్: 11.45 ఉన్నత పాఠశాలలకు: 1.00 చిత్రతరంగిణి: 2.10 ఉన్నత పాఠశాలలకు: 5.30 సంగీత శిక్షణ (దేశభక్తి గీతం) 5.45 హిందీ పాఠం 6.30 యువవాణి: 7.55 చెణుకులు 8.00 'మనోదయం' నాటిక: 8.30 పాట్నా - మొగడా 9.15 స్పాట్ లైట్: 9.45 రాగం, తానం, పల్లవి. 10.30 ప్రసార సమాప్తి

విశాఖపట్టణం

322.6 మీ. (930 కి. హె.)

ప్రసారము

6.00 వందేమాతరం, సుప్రభాతం, మంగళధ్వని. 6.05 భక్తిరంజని - తిరుప్పావై - సప్తపది, తరంగాలు, తత్వాలు, హనుమాన్ చాలీసా: 7.15 జానపద గేయాలు: 7.30 లయవిన్యాసం: 7.45 చిత్రతరంగిణి - పాపకా వట్టాబిషేకం, పాండురంగ మాహాత్మ్యం పాండవ వనవాసం: 8.30 పి. హెచ్. సన్యాసిరావు - వయోలిన్: 11.45 ఉన్నత పాఠశాలలకు: 1.00 చిత్రతరంగిణి: 2.10 ఉన్నత పాఠశాలలకు: 5.30 సంగీత శిక్షణ (దేశభక్తి గీతం) 5.45 హిందీ పాఠం 6.30 యువవాణి: 7.55 చెణుకులు 8.00 'మనోదయం' నాటిక: 8.30 పాట్నా - మొగడా 9.15 స్పాట్ లైట్: 9.45 రాగం, తానం, పల్లవి. 10.30 ప్రసార సమాప్తి

విశాఖపట్టణం

322.6 మీ. (930 కి. హె.)

ప్రసారము

6.00 వందేమాతరం, సుప్రభాతం, మంగళధ్వని. 6.05 భక్తిరంజని - తిరుప్పావై - సప్తపది, ఆంజనేయ స్తోత్రం, మోక్షగుండం రామాయణ కీర్తనలు, పుష్పాంజలి భక్తి గీతాలు. ముద్దుగిడ్డ సంపూర్ణ రామాయణం, భక్త పోతన. 7.30 విశాఖ కళాకారులచే వాద్యగోష్ఠి.

ప్రసారము - II

12.05 మధురమంజరి - అందరూ మంచివారే దేవుడమ్మ, గుండమ్మ కథ, బాబు మంచివాడే, అభిమానవంతులు: 1.20 మధురిమ - శ్రీవారు - మావారు, మా ఇల్లే పేరు, తల్లీ-కొడుకులు.

(1, II ప్రసారాలలో మిగతా కార్యక్రమాలు విజయవాడ వలె)

ప్రసారము - III

6.15 స్థానిక ప్రకటనలు: 6.55 ఉషఃకాంతులు.

(మిగతా కార్యక్రమాలు హైదరాబాద్ వలె)

కడప

(333.3 మీ. 900 కి. హె.)

ప్రసారము

6.00 వందే మాతరం: 6.40 సుప్రభాతం: 7.30 భక్తిరంజని: 7.45 సంగీతాన్వితం - వోలేటి వెంకేశ్వర్లు-గానం: 8.20 కర్ణాటక సంగీతం - వి. ఎస్. అనంతరావు - వీణ.

ప్రసారము - II

12.05 కర్ణాటక సంగీతం - భజనలు - ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి: 1.10 చిత్రజగత్తు.

ప్రసారం

6.30 కర్ణాటక సంగీతం - నామగిరి పేట్టై కృష్ణన్ - నాదస్వరం: 7.45 చిత్ర సీమ: 8.30 అభిరుచి - కోరిన పాటలు

(మిగతా కార్యక్రమాలు హైదరాబాదు వలె)

రేలంగి స్మారక చిహ్నం ఏర్పాటుకు విజ్ఞప్తి

తాడేపల్లిగూడెం డిసెంబరు 13

కీ॥ శే॥ రేలంగి వెంకట్రామయ్య స్మారక చిహ్నం ఏర్పాటుచేసేందుకు సినీకళాకారులు పూనుకోవాలని ఇటీవల ఇక్కడ జరిగిన సద్గుణశ్రీ రేలంగిసంస్మరణసభ విజ్ఞప్తిచేసింది.

మున్సిపల్ ఆడిటోరియంలో జరిగిన సంతాప సభకు శాసనసభ్యులు శ్రీ తాళ్లి అంజనేయులు అధ్యక్షతవహించారు.

పశ్చిమ గోదావరి జిల్లా సర్పిషన్ ఇన్ చార్జి కలెక్టర్ శ్రీ తాడేపల్లి సుబ్బయ్య మాట్లాడుతూ కనీసం రు. 4.5 లక్షలతో శ్రీ రేలంగి స్మారక చిహ్నంగా అర్థవంత కట్టడాన్ని నిర్మించాలని సూచన చేశారు.

శ్రీయుతులు జి. రమణయ్య, ఎస్. వి. రామారావు; సర్పిత గంగరాజు కాకర్ల మూడీ యతిరామానుజదాసు, ఎన్. ముని అయ్య, జి. ఎమ్. ప్రసాద్, పిల్లి అన్నిరాజు, వై ఎస్ ఎస్ మూర్తి శ్రీ రేలంగి జీవిత విశేషాలను తెలుపుతూ ప్రసంగించారు.

శ్రీ ఎ. ఎ నరసింహమూర్తి వందన సమర్పణ చేశారు.

అహ్మదాబాద్‌లో సిండికేట్ ఎ.ఐ.సి.సి. సభ

మద్రాసు, డిసెంబరు 13

సిండికేట్ ఎ. ఐ. సి. సి. మహాసభ 1976 జనవరి చివరి వారంలో బహుశా అహ్మదాబాద్‌లో జరుగుతుందని ప్రధాన కార్యదర్శి శ్రీ మహాబాయ్‌పటేల్ నేడిక్కడ పత్రికలవారికి చెప్పారు

మహాసభ జరపవలసిన గుజరాత్ సిండికేట్ ముందుకువెళ్లగా అందుకు అంగీకరించామని చెప్పారు.

కామరాజ్ స్మృతికి తగిన చిహ్నం ఏర్పరచేందుకు పి. రామచంద్రన్ కన్వీనరుగా ఒక కమిటీని కార్యవర్గం నియమించింది ఎస్. కె. పాటిల్, నిజలింగప్ప, పి సి సేన్, బాబూభాయ్ పటేల్, మొహిందర్ కౌరీ లున్నారు.

పొట్టి శ్రీరాములుకు శ్రద్ధాంజలి

హైదరాబాదు డిసెంబరు 13

ఆంధ్రరాష్ట్ర సాధనకై ప్రాణార్పణం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతికి గౌరవంగా డిసెంబరు 15 వ తేదీ ఉదయం 11 గంటలకు రెండు నిముషాలపాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించాలని ప్రభుత్వం ఆదేశించింది.

సోమవారంనాడు ఉదయం పరిగ్గా 11 గంటలకు పాఠశాలలు, విద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర సంస్థలలో రాష్ట్రమంతటా రెండు నిముషాల పాటు మౌనం పాటించబడుతుంది

మార్గదర్శి సూత్రాలకు లోబడి సంపాదకుల స్వేచ్ఛ

ఢిల్లీ హైకోర్టు తీర్పు

న్యూఢిల్లీ డిసెంబరు 13

వార్తాపత్రికల యజమానులు నిర్ణయించిన ఎడిటోరియల్ పాలసీ, మార్గదర్శి సూత్రాల పరిమితులకు లోబడి వార్తాపత్రికల సంపాదకులు అభిప్రాయాలు, వార్తల విషయంలో స్వేచ్ఛ, పూర్తి అధికారం కలిగివుంటారు.

ఆ పత్రికలు ప్రచురించే వార్తలు, అభిప్రాయాలు, వ్యాఖ్యల విషయమై ఏవిధంగా నయినా దోష్యం చేసుకోవడం లేక ఇతర ప్రయత్నాలు చెయ్యడం వారి స్వేచ్ఛకు భంగకరమే అవుతుంది.

ఢిల్లీహైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీటి పి అరోరా తాతాచారి, జస్టిస్ ఎస్. ఎస్. ధాందా, హిందుస్థాన్ టైమ్స్ డైరెక్టర్ల బోర్డు చైర్మన్ శ్రీ కె. కె. బిర్లా, సెప్టెంబరు 22 వ తేదీన ప్రచురితమైన శ్రీ బి. జి వర్గీస్ కేసును విచారించేందుకు భారత ప్రెస్ కౌన్సిలుకుగల అధికారాన్ని గుర్తిస్తూ సెప్టెంబరు 22 వ తేదీన హైకోర్టుయిచ్చిన తీర్పుపై సుప్రీం కోర్టుకు అప్పీలుచేయడానికి సర్టిఫికేట్లు యివ్వడానికి నిరాకరిస్తూ పై విధంగా తెలియజేశారు.

చిన్న తరహా నీటి పారుదల పథకాలపై దర్యాప్తు : శ్రీ అనం వెంకటరెడ్డి వెల్లడి

హైదరాబాద్, డిసెంబరు 13

ప్రతిజిల్లాలోను చిన్నతరహా నీటిపారుదల పథకాలకు అవకాశాలను గురించి దర్యాప్తును త్వరలో ప్రభుత్వం జరిపి దశలవారీగా వాటి నిర్మాణాన్ని గురించిన పథకాలు రూపొందిస్తుందని చిన్న నీటిపారుదల మంత్రి శ్రీ అనం వెంకటరెడ్డి తెలిపారు

హైదరాబాదు జిల్లా పికెటాబాద్‌కు 25 కిలోమీటర్ల దూరంలో కనుకబాద్ గ్రామం వద్ద నందివాగు ప్రాజెక్టును చిన్న తరహా స్థాపన చేస్తూ అయన పై విషయం చెప్పారు.

షెడ్యూల్ పథకం కింద వచ్చే కేంద్ర నిధులక్రింద ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. రు 28 లక్షలకు పైగా ఖర్చుతో ఈ పథకం వల్ల ఆరు గ్రామాలలో 2650 ఎకరాలకు నీరు లభిస్తుంది.

కొత్తగా చిన్న నీటిపారుదల ప్రాజెక్టులను చేపట్టడంపై నిషేధం నివిందర్నా శ్రీ వెంకటరెడ్డి సమర్థించారు.

ప్రస్తుతం నిర్మాణంలో వున్న వాటినన్నిటిని త్వరలోనే పూర్తిచేస్తామని అన్నారు.

గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ వెంకట్రామిరెడ్డి సభకు అధ్యక్షత వహిస్తూ ఎంత ఖర్చయినప్పటికీ కరువు ప్రాంతాలలో లభ్యమైన మేరకు ప్రతి నీటి చుక్కను వినియోగించుకోవాలన్నారు

చిన్న నీటిపారుదల శాఖ ఇంజనీరు శ్రీ గోపాల కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాజెక్టులవల్ల ఊరులు మునిగిపోయే వారికి తగిన నష్టపరిహారం చెల్లిస్తామని హామీ యిచ్చారు

పికాలాబాద్ సమితి అధ్యక్షులు శ్రీ ప్రభాకరరెడ్డి స్వాగతం చెబుతూ, నందివాగు ప్రాజెక్టుపనుల్ని మరింత త్వరగా చేయించాలని కోరారు.

జిల్లా కలెక్టర్ శ్రీ రామచంద్రన్ మాట్లాడుతూ పైనున్న ప్రాజెక్టులేవీ లేదా నందివాగుమీద ప్రణాళికా కమిటీలో చేపట్టాలని కోరారు.

జిల్లాలో ఇరిగేషన్ పథకాలకు సమర్థ కొరత ప్రధాన అడ్డంకిగా వుందన్నారు.

శాసన సభ్యులు శ్రీకిషన్‌రావు, శ్రీ శివ మల్లయ్య కూడా మాట్లాడారు ఇరిగేషన్ సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ దామోదరం వందన సమర్పణ చేశారు.

బారువా సిక్కిం పర్యటన

న్యూఢిల్లీ, డిసెంబరు 13

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి కె బారువా ఈ నెల 17, 18 తేదీల్లో సిక్కింలో పర్యటిస్తారు.

ఇండియన్ యూనియనులో సిక్కిం రాష్ట్రమయిన తర్వాత అయన పర్యటన ఇదే ప్రథమం.

గ్రామీణ ప్రాంతాలలో మరో 100 వైద్య ఉపకేంద్రాలు

కర్ణాటక ప్రభుత్వ నిర్ణయం

బెంగుళూరు, డిసెంబరు 13

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాలలో అస్తిత్వంలోవున్న 100 వైద్య ఉపకేంద్రాలకుతోడుగా మరో 100 వైద్య ఉపకేంద్రాలను స్థాపించాలని కర్ణాటక ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ ఉపకేంద్రాలను ముందుగా గ్రామ పంచాయితీలు లేక తాలూకా బోర్డులు కల్పించే భవనాలలో ఏర్పాటు చేయడం జరుగుతుంది.

ప్రతి ఉపకేంద్రంలో సంచులు, వరికూలు, నీళ్ళుంచి కడ్యే అమ్మాయిలకు సంబంధించి పంపిణీ కిరు 3,000 వేలు వ్యయమవుతుందని అధికార ప్రకటనవల్ల తెలుస్తున్నది.

ప్రతి కేంద్రంలో ఒక ఆరోగ్య వైద్య అధికారి ఒక ఫార్మాసిస్టు ఒక జూనియర్ హెల్త్ ఇన్‌స్పెక్టరు, నలుగురు నర్సులు, రెండు నాలు పనిచేయగల ఉద్యోగులు వుంటారు

గుజరాత్‌లో డీలర్లకు స్వేచ్ఛ

గాంధీనగర్ డిసెంబరు